అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సోమవారం 22-1-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 21 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 14 పేజీలు | వెల : 6.50

క్రైస్తవ స్వచ్ఛంద సంస్థ డబ్ల్యూవీఐపై కేంద్రం కొరడా
విదేశీ నిధులు అందకుండా ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రద్దు

న్యూఢిల్లీ : చిన్నారుల సమస్యలపై దృష్టి సారించే క్రైస్తవ స్వచ్ఛంద సంస్థ (ఎన్‌జీఓ) వరల్డ్ విజన్ ఇండియా (డబ్ల్యూవీఐ)పై కేంద్రం కొరడా ఝళిపించింది. భారత్‌లో 70 ఏండ్లుగా పనిచేస్తున్న ఈ సంస్థకు విదేశీ నిధులు అందకుండా కేంద్ర హోంమంత్రిత్వ ...13లో



ప్రపంచస్థాయి సిటీ ప్లానర్లు, డిజైనర్లు, మెగా మాస్టర్ ప్లాన్ డెవలపర్లతో రేవంత్‌రెడ్డి

మూసీ పునరుద్ధరణతో హైదరాబాద్‌కు మహర్దశ
ప్రఖ్యాత నగరాలన్నీ నదుల చుట్టే విలసిల్లాయి

- ప్రపంచ దృష్టిని ఆకర్షించే డిజైన్ల ఎంపికకు కసరత్తు
- దుబాయ్ కంపెనీలతో సీఎం రేవంత్ రెడ్డి సంప్రదింపులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మూసీ నది పునరుద్ధరణతో హైదరాబాద్ నగరానికి మహర్దశ పట్టనుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. లండన్ పర్యటన ముగించుకుని దుబాయి చేరుకున్న సీఎం ప్రపంచ స్థాయి సిటీ ప్లానర్లు, డిజైనర్లు, మెగా మాస్టర్ ప్లాన్ డెవలపర్లు, ఆర్కిటెక్ట్‌లతో వరుసగా భేటీ అయ్యారు. మూసీ పొడవునా చేపట్టనున్న గ్రీన్ అర్బన్ పార్కులు, వాణిజ్య సముదాయాలు, నడక దారులు మొదలగు అభివృద్ధి పనులను వారికి వివరించారు. రివర్స్ ఫ్రంట్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లు, నమూనాలు, వాటికి అవసరమైన పెట్టుబడులపై వివిధ సంస్థలతో చర్చలు జరిపారు. "చారిత్రాత్మక నగరాలన్నీ నీటి వనరుల చుట్టే అభివృద్ధి చెందాయి. నదులు, సరస్సులు వాటికి సహజత్వాన్ని తెచ్చిపెట్టాయి. మూసీ పునరుద్ధరణతో హైదరాబాద్ సిటీ ప్రపంచంలోనే అద్భుతమైన నగరంగా మారుతుంది" అని సీం వారితో అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న మూసీ ప్రాజెక్టుకు అద్భుతమైన డిజైన్లు, నమూనాలు రూపొందించాలని కోరారు. దేశంలోని ఇతర పట్టణాలు, రాష్ట్రాలతో తాము పోటీ పడటం లేదనీ, ప్రపంచంలోనే అత్యుత్తమమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం 70 సంస్థలతో సంప్రదింపులు జరిపారు. అన్ని సంస్థలు తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యానికి ఆసక్తి ప్రదర్శించాయి. తదుపరి సంప్రదింపులకు త్వరలోనే రాష్ట్రానికి వచ్చేందుకు అంగీకరించాయి. ఈ చర్చల్లో సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవెలప్‌మెంట్ అథారిటీ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, సీఎం స్పెషల్ సెక్రెటరీ బి.అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ అదనపు కార్యదర్శి అమ్రపాలి తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ఫ్రంట్ ప్రాజెక్టు సందర్శన.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర అధికారుల బృందంతో కలిసి దుబాయ్ వాటర్ ఫ్రంట్ ప్రాజెక్టును ...13లో

లెనిన్ ఓ కాంతి శిఖరం
విప్లవోద్యమాలకు దిక్సూచి

- అధ్యయనం ఆచరణల మేళవింపు
- భౌతికవాదం, ఆచరణవాదం, విమర్శ ఆయన రచనల ప్రత్యేకత
- భౌతిక వాదాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత విప్లవకారులదే
- దేశంలో మతోన్మాద భావాలు పెచ్చరిల్లుతున్నాయి
- లెనిన్ రచనల్లో వీటికి సమాధానాలున్నాయి..: లెనిన్ శత వర్ధంతి సభలో బీవీ రాఘవులు

" లెనిన్ మరణించి నూరేళ్లవుతోంది. కానీ ఆయన జీవించిన కాలంలో నిర్వహించిన పాత్ర చరిత్రను వెలిగిస్తూ, వర్తమానాన్ని నడిపిస్తూ, భవిష్యత్‌కు మార్గం చూపుతూనే ఉంది. దోపిడీ అసమానతలు లేని సమాజం కేవలం ఆదర్శం మాత్రమే కాదు, వాస్తవం అని ప్రపంచానికి అనుభవంలోకి తెచ్చిన అక్టోబర్ విప్లవ సారథి లెనిన్. ఆ మహానాయకుని విప్లవ దార్శనికత ఎప్పటికీ సజీవం" అని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు అన్నారు. చరిత్ర గమనంలో నిన్న, నేడు, రేపు సదా లెనిన్ సజీవుడేనని వ్యాఖ్యానించారు.



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు రాఘవులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లెనిన్ జీవితాంతం ఆచరణవాదిగానే ఉన్నారనీ, ప్రతి కమ్యూనిస్టూ ఆయన అడుగుజాడల్లో నడువాలని బీవీ రాఘవులు సూచించారు. దోపిడీ, అసమానతలు, ఆర్థిక సంక్షోభం లేని కష్టజీవుల రాజ్యం రావాలనీ, ఆ దిశగా సోవియట్ రష్యా అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ శత వర్ధంతి' సభను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ.. సమాజాన్ని పురోగమనం వైపునకు నడిపించాలనే వారికి లెనిన్ ఎప్పటికీ మార్గదర్శకుడేనని చెప్పారు. అధ్యయనం, ఆచరణల మేళవింపు లెనిన్ అన్నారు. ప్రతి అంశాన్నీ భిన్న కోణాల్లో అధ్యయనం చేయడం ఆయన వల్లనే సాధ్యమైందన్నారు. మార్క్స్, ఏంగెల్స్‌ల సైద్ధాంతిక అంశాలను లెనిన్ మరింత అభివృద్ధి చేశారన్నారు. ఆచరణలో రుజువు చేశావారని చెప్పారు. రష్యన్ విప్లవానికీ, ప్రపంచంలోనే మొట్టమొదటి శ్రామిక రాజ్య నిర్మాణానికి అద్భుతమైన నాయకత్వాన్ని అందించారని గుర్తు చేశారు. నాటి పాలక వర్గాలు కష్టజీవులను గందరగోళపర్చటానికి చేసే వాదనలను ఎండగడుతూ విశ్లేషణాత్మకమైన రచనలు చేశారని గుర్తు చేశారు. అప్పటికే సమాజంలో వ్యాపించి ఉన్న సైద్ధాంతిక ప్రచారాలను పరిశీలించి వాటిని విమర్శనాత్మకంగా బట్టబయలు చేశారని వివరించారు. భౌతిక వాదం, ఆచరణవాదం విమర్శ ఆయన ముఖ్యమైన రచనగా ...13లో



వర్గ పోరాటాలతోనే దోపిడీ లేని సమాజం సాధ్యం
మార్క్స్ ఆశయమైతే లెనిన్ ఆచరణ

- సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి
- పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా విఐ లెనిన్ శత వర్ధంతి

వివరాలు 3లో

కారు వెళ్లింది సర్వీసింగ్‌కే...షెడ్డుకు కాదు
ఇంకో ఏడెనిమిది స్థానాలు మనం గెలిచి ఉంటే రాష్ట్రంలో హంగ్ వచ్చేది

- బీఆర్ఎస్‌ను ఫినిష్ చేసేందుకు సహకరిస్తానంటూ మోడీ రేవంత్‌కు చెప్పారు : మల్కాజ్‌గిరి పార్లమెంటు సన్నాహక సమావేశంలో కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమ పార్టీ ఇంకో ఏడెనిమిది స్థానాలు అదనంగా గెలిచి ఉంటే రాష్ట్రంలో హంగ్ ఏర్పడేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. అతి తక్కువ ఓట్ల తేడాతో 14 సీట్లను కోల్పోయామని ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కార్యకర్తలు కష్టపడి పని చేయడం ద్వారా రానున్న లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లను కైవసం చేసుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. పార్లమెంటు సన్నాహక సమావేశాల్లో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మల్కాజ్ గిరి ఎంపీ స్థానంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నేతలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ 200 యూనిట్లలోపు కరెంటు వాడే వారు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదంటూ ...13లో

మోడీ ఫొటో పెట్టలేదని...
బెంగాల్‌కు నిధులు నిలిపేసిన కేంద్రం

న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లోని రేషన్ దుకాణాల్లో ప్రధాని నరేంద్ర మోడీ ఫొటోలు పెట్టలేదన్న కారణంతో జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ఆ రాష్ట్రానికి ఇవ్వాల్సిన ఏడు వేల కోట్ల రూపాయల నిధుల్ని కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. నిధులు బదిలీ చేసేందుకు కేంద్రం రెండు షరతులు విధించిందని బెంగాల్ ఆహార శాఖ సీనియర్ అధికారులు తెలిపారు. అందులో ఒకటి... ప్రతి రేషన్ షాపు ముందు మోడీ చిత్రంతో బ్యానర్ లేదా ఫ్లెక్సీని ఏర్పాటుచేయాలి. రెండోది... పాయింట్-ఆఫ్-సేల్ పరికరం నుంచి జారీ అయ్యే అక్నాలెడ్జ్‌మెంట్ స్లిప్పు మీద జాతీయ ఆహార భద్రతా సంస్థ లోగో ఉండాలి.



అయితే ఈ రెండు షరతులనూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిసింది. 'మొదట కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక చేసింది. ఆ తర్వాత ఈ పథకం కింద రాష్ట్రానికి డబ్బు ఇవ్వకూడదని నిర్ణయించుకుంది' అని ...13లో



ప్రభుత్వ సలహాదారులుగా ముగ్గురు



- ఢిల్లీ ప్రభుత్వ ప్రతినిధిగా మల్లు రవి
- రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్


రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు సలహాదారులను నియమించింది. సీఎం సలహాదారుగా మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులుగా మాజీ మంత్రి షబ్బీర్ అలీ, కాంగ్రెస్ నేత హర్కర వేణుగోపాల్‌ను ...13లో

దళితులకు అవమానం

- రాజస్థాన్‌లో 'అశుద్ధం' పేరిట రామమందిర విరాళాలు వెనక్కి
- దళిత సంఘాల ఆగ్రహం



వివరాలు 13లో



అవిశ్వాసం
గులాబీ దండుకు పదవుల గండం

- కార్పొరేషన్లు, మున్సిపాల్టీల్లో అవిశ్వాస సెగలు
- విహారయాత్రలో జవహర్‌నగర్ కార్పొరేటర్లు
- ప్రభుత్వం మారడంతో మేయర్, చైర్మెన్ పీఠంపై గురి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో వేడెక్కుతున్న రాజకీయం

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేజిక్కించుకున్న నేపథ్యంలో మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో 'అవిశ్వాసం' మరోసారి తెరపైకి వచ్చింది. అధికార మార్పిడికి అసంతృప్తి తోడవ్వడంతో కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్మెన్లపై అవిశ్వాస పిడుగు పడే అవకాశం కన్పిస్తోంది. దాంతో సిట్టింగ్‌లు తమ పదవులను కాపాడుకునే పనిలో పడ్డారు. ఈ నేపథ్యంలో జవహర్‌నగర్ కార్పొరేటర్లు క్యాంపు రాజకీయాలకు తెరలేపుతూ విహారయాత్రకు వెళ్లారు. మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలో 13 మున్సిపాల్టీలు, 4 కార్పొరేషన్లు ఉన్నాయి. మున్సిపల్ పాలకవర్గాలు ఏర్పడి నాలుగేండ్లు కావస్తుండటంతో మేయర్లు, మున్సిపల్ చైర్మెన్ల వ్యతిరేక ...13లో

రాష్ట్రపతి భవన్‌లో 'ఎట్ హోం'కు నెల్లుట్ల సర్పంచ్ దంపతులకు ఆహ్వానం



నవతెలంగాణ-లింగాలఘనపురం

ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా నిర్వహించే 'ఎట్ హోం' కార్యక్రమానికి రాష్ట్రంలోని జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం నెల్లుట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్ల స్వరూపరాణి, భూపాల్ రెడ్డి దంపతులకు ప్రత్యేక ఆహ్వానం అందినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో గ్రామంలో చేసిన అభివృద్ధికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు అందుకున్నామని తెలిపారు. రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించే ఎట్ హోం కార్యక్రమానికి హాజరవుతున్నట్టు చెప్పారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో.. 5.92 కిలోల హెరాయిన్ పట్టివేత



నవతెలంగాణ -శంషాబాద్

విదేశాల నుంచి అక్రమంగా తరలిస్తున్న 5.92కిలోల హెరాయిన్‌ను శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైదరాబాద్ కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. దక్షిణాఫ్రికాకు చెందిన ఒక మహిళా ప్రయాణికురాలు లుసాక జాంబియా నుంచి బయలుదేరి హైదరాబాద్ రాజీవ్ గాంధీ విమానాశ్రయం మీదుగా సింగపూర్ వెళ్లడానికి ఎయిర్‌పోర్టుకు వచ్చింది. ఆమె ప్రవర్తన అనుమానంగా ఉండటంతో అధికారులు ఆమెను అదుపులోకి తీసుకొని ఆమె హ్యాండ్ బ్యాగ్‌ను తనిఖీ చేశారు. డాక్యుమెంట్ హోల్డర్‌లో 5.92 కిలోల హెరాయిన్ ఉన్నట్టు గుర్తించారు. వెంటనే స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ రూ.41.4 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. స్మగ్లింగ్‌కు పాల్పడిన మహిళను అదుపులోకి తీసుకొని ఆమెపై ఎన్‌డీపీఎస్ చట్టం 1985 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జీవో 142ను రద్దు చేయాలి

- కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మానవ వనరుల హేతబద్ధీకరణ కోసమంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన జీవో 142 లోపభూయిష్టంగా ఉందని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ విమర్శించింది. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ నెహ్రూ చంద్ నాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. క్షేత్రస్థాయి నుంచి సమాచారం తీసుకోకుండా ఏకపక్షంగా విడుదల చేసిన ఈ జీవో ప్రజారోగ్యరంగానికి గొడ్డలిపెట్టు లాంటిందని తెలిపారు. టీబీ శానిటోరియం, రాష్ట్ర స్థాయి శిక్షణా కేంద్రాల ఎత్తివేత, కొన్ని పోస్టుల రద్దు నిర్ణయాలు సహేతుకంగా లేవని పేర్కొన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమా ఇన్ హెల్త్ ఎడ్యుకేషన్ చేసిన హెల్త్ ఎడ్యుకేటర్లను పరిగణలోకి తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 123 ఇన్‌స్టిట్యూట్‌లను రద్దు చేస్తే 4,318 ఉద్యోగాలను కోల్పోతామని ఆందోళన వ్యక్తం చేశారు. జీవో రద్దు కాకుండా అమలు చేసేందుకు కొంత మంది ఉన్నతాధికారులు అత్యుత్సాహంతో దొడ్డిదారిన ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జోక్యం చేసుకుని ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.

అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటు చేయండి

- స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఎమ్మెల్సీ కవిత వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఉదయం హైదర్ గూడలోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఆయనను కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ గతంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోరాటం చేసి అసెంబ్లీ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించుకున్నామనీ, ఇప్పుడు అదే స్ఫూర్తితో పూలే విగ్రహం కోసం ఉద్యమిస్తామని చెప్పారు. ఏప్రిల్ 11న పూలే జయంతిలోపు స్పీకర్, ప్రభుత్వం స్పందించి సానుకూల నిర్ణయాన్ని తీసుకుంటారని భావిస్తున్నామని తెలిపారు. విగ్రహ ఏర్పాటుపై ఈ నెల 26న హైదరాబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దేశంలో అత్యధిక జనాభా కలిగిన బలహీన వర్గాల సమూహానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం ఉండాలన్న చర్చ దేశమంతా సాగుతోందని చెప్పారు. ఏప్రిల్ 11 వరకు రాష్ట్రవ్యాప్తంగా భారత్ జాగృతి ఆధ్వర్యంలో ఇతర బీసీ సంఘాల మద్దతుతో వివిధ కార్యక్రమాలు చేపడుతామని ప్రకటించారు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం ప్రాతినిధ్యం కల్పిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందనీ, బీసీ జన గణన చేపడుతామని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు హామీలు ఇచ్చాయని అన్నారు. ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన హామీలను రెండు పార్టీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఆర్టీసీ బస్సుల్లో పురుషులకూ ఉచిత ప్రయాణం ఎందుకు ఇవ్వకూడదు?

దానివల్ల ఆర్థిక సామాజిక జీవన ప్రమాణాలు పెరుగుతాయి

- ప్రజారవాణా ప్రభుత్వాల బాధ్యతే...
- టీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర సదస్సులో ప్రొఫెసర్ కే నాగేశ్వర్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

'మహాలక్ష్మి' స్కీం ద్వారా టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారనీ, ఈ అవకాశాన్ని పురుషులకూ ఎందుకు వర్తింపచేయకూడదని మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కే నాగేశ్వర్ అన్నారు. ఈ స్కీం కచ్చితంగా మహిళల స్వావలంబనకు ఉపయోగపడుతుందనీ, పురుషులకూ వర్తింపచేస్తే ఆయా కుటుంబాల ఆర్థిక సామాజిక జీవన ప్రమాణాలు పెరుగుతాయని విశ్లేషించారు. టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) ఆధ్వర్యాన ఆదివారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీలో 'ఆర్టీసీ అభివృద్ధి- ప్రజల ప్రయోజనాలు-కార్మికుల సంక్షేమం' అంశంపై జరిగిన రాష్ట్ర సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజారవాణా ప్రభుత్వాల బాధ్యతే అనీ, దాన్ని లాభనష్టాలతో బేరీజు వేయరాదని చెప్పారు. 'మహాలక్ష్మి' అమల్లోకి వచ్చాక బస్సుల్లో మహిళల ప్రయాణాలు 60 శాతం పెరిగాయని గణాంకాలు చెప్తున్నాయనీ, ఈ పథకం ప్రయోజనాలను రాజకీయపార్టీలే అనుభవిస్తాయి కాబట్టి, వాటిని సక్రమంగా అమలు చేసే బాధ్యత కూడా వారే స్వీకరించాలని అన్నారు. అయితే గతంలో ఆర్టీసీకి రావల్సిన రీయింబర్స్‌మెంట్ సొమ్ముల్ని సక్రమంగా చెల్లించకపోగా, నష్టాల్లో ఉందని ప్రచారం చేశారని చెప్పారు. ప్రస్తుతం ఆర్టీసీలో రిటైర్ అయిన వారికి కూడా సకాలంలో సక్రమంగా బెనిఫిట్స్ చెల్లించట్లేదనీ, ఈ పరిస్థితుల్లో మార్పులు తెచ్చేలా ప్రభుత్వ కార్యాచరణ ఉండాలని ఆకాంక్షించారు. ఉచిత ప్రయాణం, జీరో టిక్కెట్లు, ఇతర రాయితీల సొమ్మును ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి చెల్లిస్తే, ఆర్థిక పరిస్థితుల్లో మెరుగైన మార్పులు వస్తాయని సూచించారు. దానికి అవసరమైన సొమ్మును రాష్ట్ర బడ్జెట్‌లో ప్రతిపాదించి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త బస్సులు కొనుగోలు చేయాలనీ, కొత్త గ్రామాలకూ ఆర్టీసీ బస్సుల్ని అనుసంధానం చేయాలని కోరారు. లాభనష్టాలతో ఆర్టీసీని ముడిపెట్టడం సరికాదనీ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్) ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రపంచంలో ప్రజారవాణా బాధ్యత ప్రభుత్వాలదే తప్ప, ఆర్టీసీ వంటి సంస్థలది కాదని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా పలు దేశాల్లోని ప్రజారవాణా వ్యవస్థల్ని విశ్లేషించి చెప్పారు. ప్రజరవాణాకు సాంకేతికతను జోడిస్తే అద్భుత ఫలితాలు వస్తాయన్నారు. ప్రజలందరికీ ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ పరిరక్షణ బాధ్యత ప్రజలదే అనీ, కార్మిక హక్కుల సాధనకు ప్రజాసహకారం అత్యవసరమని వివరించారు. ఈ మేరకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ 'మహాలక్ష్మి' సొమ్మును ప్రభుత్వం ఎప్పటికప్పుడు రీయింబర్స్‌మెంట్ చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు అలా చేయకపోవడం వల్లే ఆర్టీసీ నష్టాల్లోకి వెళ్లిందని విశ్లేషించారు. కేంద్ర ప్రభుత్వం రవాణారంగంలో అనేక మార్పులు చేసిందనీ, అవి ఆర్టీసీలకు ఇబ్బందిగా మారాయని తెలిపారు. 8 గంటల పనిదినాలను రద్దు చేసి, ఆ స్థానంలో 12 గంటల పనిదినాలు ఏర్పాటు చేస్తున్నారనీ, హిట్ అండ్ రన్ వంటి చట్టాల ద్వారా రవాణారంగాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిందనీ, ఒకప్పుడు టాప్ టెన్ దేశాల్లో ఒకటిగా ఉండే భారతదేశం ఇప్పుడు కిందికి దిగజారిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. టీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు 'ఆర్టీసీ అభివృద్ధి- ప్రజల ప్రయోజనాలు- కార్మికుల సంక్షేమం' అనే మూడు అంశాలపై సదస్సులో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రజా భాగస్వామ్యం, ఆర్టీసీ పరిరక్షణ, ప్రభుత్వాల బాధ్యత, కార్మికుల కష్టనష్టాలనూ వాటిలో ప్రస్తావించారు. సభకు ఫెడరేషన్ అధ్యక్షులు వీరాంజనేయులు అధ్యక్షత వహించారు. అంతకుముందు ఫెడరేషన్ ఉపాధ్యక్షురాలు పద్మావతి వక్తల్ని వేదికపైకి ఆహ్వానించారు. ప్రచార కార్యదర్శి పీ రవీందర్‌రెడ్డి వందన సమర్పణ చేశారు. అంతకు ముందు సదస్సులో వీఎస్ రావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. కార్యక్రమంలో ఫెడరేషన్ ఉప ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కోశాధికారి గంగాధర్, నాయకులు ఏవీ రావు, బిక్షపతి, కేఎస్ రెడ్డి, ఎమ్‌బీ రావు, ఎల్లయ్య, కృష్ణ, సుధాకర్, జీఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్

కేటీఆర్ వ్యాఖ్యలు అవివేకం

- లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తాం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ - హన్మకొండ

రాష్ట్రంలో ప్రజాస్ఫూర్తికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని, ప్రజలు కరెంట్ బిల్లులు కట్టకుండా సోనియా గాంధీకి పంపాలన్న మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు అవివేకమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లా హరిత హోటల్ కన్వెన్షన్ హాల్‌లో సీపీఐ జిల్లా అధ్యక్షులు కర్రే బిక్షపతి అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ వరంగల్ పార్లమెంటరీ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమితో కేటీఆర్‌కు మతిభ్రమించిందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్ని రంగాల్లో జరిగిన అవినీతి ఇప్పుడిప్పుడే బయటకు వస్తుంటే సమాధానం చెప్పలేక నూతన ప్రభుత్వాన్ని కూలుస్తామంటూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని తామే పరిపాలించాలనే ధోరణిలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారని, వారి పాలనలో ప్రతి రంగంలో చేసిన అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాలు విడుదల చేస్తున్నదని తెలిపారు. వాటికి కేటీఆర్ సమాధానం చెప్పాలని కోరారు. ఎన్నికల్లో ప్రజా తీర్పు ప్రతిబింబించే విధానం రావాలని అన్నారు. గత ఎన్నికల అనంతరం ఎర్రజెండా పార్టీలు తిరిగి చట్టసభల్లో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని, అసెంబ్లీలో తాను మాట్లాడిన వీడియోలకు సోషల్ మీడియాలో లక్షల మంది మద్దతు ఇస్తున్నారని చెప్పారు. సింగరేణి ఎన్నికలతో పాటు ప్రతి ఎన్నికల్లో వామపక్ష పార్టీలు బలోపేతం అవుతున్నాయన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తాము కోరుకునే ఐదు స్థానాల్లో ఏదైనా ఒక స్థానాన్ని సీపీఐకి కేటాయించి కాంగ్రెస్ స్నేహ ధర్మం పాటించాలని కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో ఒకటి లేదా రెండు స్థానాల కన్నా ఎక్కువ బీఆర్ఎస్ గెలువదని జోస్యం చెప్పారు. రామ జన్మభూమి పేరుతో బీజేపీ చేసేది రామజపం కాదని మోడీ జపమన్నారు. దేశంలోని అన్ని మతాలకు సమాన గౌరవం ఇస్తానని రాజ్యాంగబద్ధంగా ప్రధానమంత్రిగా ప్రమాణం చేసిన మోడీ ఒక్క మతానికే కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. మతం పేరుతో మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, నాయకులు మేకల రవి, బి. విజయ సారధి, కర్ర బిక్షపతి, కే రాజ్ కుమార్, పంజాల రమేష్.. నేదునూరి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నాగోబా జాతర ఏర్పాట్లు

- గంగాజలం కోసం పయనం
- మురాడి వద్ద మెస్రం వంశీయుల పూజలు



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

కేస్లాపూర్‌లోని నాగోబా జాతర వచ్చేనెల 9న ప్రారంభం కానుంది. నాగోబా పూజకు ఉపయోగించే పవిత్ర గంగాజలం కోసం మెస్రం వంశీయులు ఆదివారం సాయంత్రం బయల్దేరారు. ముందుగా మురాడి (పురాతన ఆలయం) వద్ద వివిధ గ్రామాల నుంచి వచ్చిన మెస్రం వంశీయులు పీఠాధిపతి వెంకట్‌రావ్ ఆధ్వర్యంలో చర్చించారు. వారి ఆచార సంప్రదాయాల ప్రకారం పూజలు చేశారు. అనంతరం ఖటోడ(పూజారి) హన్మంతు వీపుకు ఝారీ (కలశం)ను భద్రపరిచారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన 22 తెగల మెస్రం వంశీయులు, ఖటోడలు మెస్రం కొసు, ప్రధాన్‌జీలు దాదారావ్, తిరుపతి దర్శుల ఆధ్వర్యంలో గంగాజలం కోసం కాలినడకగా వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఊరి పొలిమేర వరకు వారిని సాగ పంపారు. ఆదివారం కేస్లాపూర్ నుంచి బయలు దేరి కేస్లాగూడలో బస చేస్తారు. 22న గుంజాలకు నార్నూర్, 23న నాగల్కొండ, 24న గౌరీ జైనూర్, 25న గుమ్నూర్, లింగాపూర్, 26న ఇస్లాంపూర్ జన్నాం, 27 న మల్లాపూర్, దస్తురాబాద్, 28న హస్తిన మడుగులోని పవిత్ర గోదావరికు చేరుకుంటారు. 28న గోదావరి నది వద్ద సాంప్రదాయ పూజలు చేసి కలశంలో పవిత్ర గంగాజలంతో తిరుగు ప్రయాణం చేసి ఉట్నూర్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి 30న ఇంద్రవెల్లి మండలం దొడందకు చేరుకుని బస చేస్తారు. వచ్చే నెల 5న ఇంద్రాదేవి ఆలయానికి చేరుకుంటారు. 6న కేస్లాపూర్‌లోని మర్రిచెట్టు వద్దకు చేరుకుని మోదుగు చెట్టుకు గంగాజలం కలశాన్ని భద్ర పరుస్తారు. నాగోబా పూజ అయ్యే వరకు మర్రి చెట్టు వద్దనే సెదతీరుతారు. ఫిబ్రవరి 9న తెచ్చిన పవిత్ర గంగాజలంతో జలాభిషేకం చేసి నాగోబా జాతరను ప్రారంభించడం ఆనవాయితీగా వస్తోంది.

నేషనల్ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

- బైక్‌ను వెనక నుంచి ఢీకొన్న కంటైనర్
- తల్లి, కొడుకు మృతి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ నేషనల్ హైవేపై ఓ బైక్‌ను వెనుక నుంచి వచ్చిన కంటైనర్ ఢీ కొట్టడంతో బైక్‌పై వెళ్తున్న తల్లి, కొడుకు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాగజ్‌నగర్ మండలం బట్టుపల్లికి చెందిన సర్వర్ తన భార్య షహారాభాను(35), కొడుకు షేక్ ఆసిఫ్(16)తో కలిసి ఆసిఫాబాద్ మండలంలోని చిర్రకుంట గ్రామంలోని తన బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్నారు. ఆసిఫాబాద్ దాటిన తర్వాత జంక్షన్ వద్ద నేషనల్ హైవేపై రెబ్బెన వైపు నుంచి వస్తున్న కంటైనర్ బైకును వెనకాల నుంచి ఢీ కొట్టడంతో బైక్‌పై వెనకాల ఉన్న తల్లి, కొడుకులు పడిపోగా వారి మీది నుంచి కంటైనర్ వెళ్లింది. దాంతో వారు అక్కడికక్కడే మరణించారు. తరువాత కంటైనర్ అదుపుతప్పి రోడ్డుకు అవతలి వైపుకు వెళ్లి ఆగింది. ఇదే సమయంలో వాంకిడి వైపు నుంచి వస్తున్న లారీ కంటైనర్‌ను ఢీ కొట్టింది. ఏం జరిగిందని సర్వర్ చూసేలోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. కండ్ల ముందు భార్య, కొడుకు మృతదేహాలను చూసి రోదించిన తీరు కలిచివేసింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. కంటైనర్ అతి వేగం వల్లనే ప్రమాదం జరిగినట్టు పోలీసులు ప్రాథమిక విచారణలో గుర్తించారు. నేషనల్ హైవే పై మృతదేహాలతో నిరసన వ్యక్తం చేశారు. కాగా, రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరగడం బాధగా ఉందని, మూలమలుపు కొంత ఇబ్బందికరంగా మారిందన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

జీవో 317తో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులు

- సమస్యను పరిష్కరించాలి
- సీఎం రేవంత్‌కు పీఆర్టీయూ తెలంగాణ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జీవో 317తో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని పీఆర్టీయూ తెలంగాణ కోరింది. ఈ మేరకు ఆదివారం పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.చెన్నయ్య, ఎస్. భిక్షంగౌడ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల సమయంలో సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని వారు గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఉపాధ్యాయులు ఆనందంగా ఉన్నారని తెలిపారు. ఉపాధ్యాయులను తమ సొంత జిల్లాలకు తీసుకురావడానికి పోస్టులను జిల్లాల వారీగా సర్దుబాటు చేయాలని కోరారు. జీవో 317తో మ్యూచువల్ బదిలీ అయిన ఉపాధ్యాయులకు సర్వీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలనీ, భార్యాభర్తలైన ఉపాధ్యాయులను ఒకే జిల్లాలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అర్హులైనవారందరినీ ఓటరు జాబితాలో నమోదు చేయాలి

రాష్ట్ర ఎలక్టోరల్ పరిశీలకులు దేవసేన

సిరిసిల్లలో 112, 113పోలింగ్ బూత్‌ల తనిఖీ



నవతెలంగాణ - సిరిసిల్ల

జనవరి 1, 2024 నాటికి 18ఏండ్లు నిండిన యువతీ యువకులను తప్పనిసరిగా ఓటరు జాబితాలో చేర్చాలని రాష్ట్ర ఎలక్టోరల్ పరిశీలకులు దేవసేన ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2024లో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణం గీతానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని 112, 113 పోలింగ్ బూత్‌ల్లో బీఎల్ఓల ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక సంక్షిప్త, పునరీక్షణ కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి ఆమె తనిఖీ చేశారు. పోలింగ్ బూత్ పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు..? స్పెషల్ క్యాంపెయిన్ డేలో భాగంగా ఎంతమంది నుంచి కొత్త ఓటరు నమోదు, సవరణల దరఖాస్తులు స్వీకరించారు..? చనిపోయిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించారా..? అనే వివరాలను ఆమె సంబంధిత బూత్ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటరు నమోదు, సవరణలు, తొలగింపుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన 6, 7, 8 దరఖాస్తు ఫారాలను బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉన్నాయా? అనే వివరాలను ఆరా తీశారు.

ఆరోగ్యకరమైన ఓటరు జాబితా రూపొందించేందుకు భారత ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని, ఎలాంటి తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారు చేసేందుకు క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన యువతీ యువకులతో ఆమె మాట్లాడారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో విలువైన ఆయుధమని, ఓటు విలువను తెలుసుకుని, ఎన్నికల్లో తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. మీ స్నేహితుల్లో ఎవరైనా ఓటరు నమోదుకు అర్హులైన వారు ఉంటే వెంటనే వారితో దరఖాస్తు చేయించాలని కోరారు. ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త, పునరీక్షణ కార్యక్రమం జిల్లాలోని 547పోలింగ్ బూత్‌లో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరు జాబితాలో నమోదు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించామని, ఎలాంటి తప్పులు లేకుండా ఓటరు జాబితా సిద్ధం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.. దేవసేనకు వివరించారు. తనిఖీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ఆర్డీఓ ఆనంద్ కుమార్, తహసీల్దార్ షరీఫ్ మోహినుద్దీన్, ఉప తహసీల్దార్ విజయ్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



ఎంత తేడా?!

1951లో సోమనాథ్ దేవాలయంలో జరిగిన ప్రాణ ప్రతిష్టకు, ఇప్పుడు అయోధ్యలో జరుగుతున్న అదే తరహా కార్యక్రమానికి మధ్య ఎంత తేడా ?!. నాటి కార్యక్రమానికి అప్పటి ప్రధాని నెహ్రూ ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వలేదు. పైగా దానికి హాజరు కావద్దని రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్‌కు సలహా ఇచ్చారు. భారత రిపబ్లిక్ అధిపతిగా మీరు ఈ దేశ లౌకిక స్వభావానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారని గుర్తుచేశారు. సోమనాథ్ వెళితే విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన భావించారు. మరి నేడో...అయోధ్య వెళ్లడమే గొప్పగా నాయకులు భావిస్తున్నారు. దానిని ఓ రాజకీయ ఈవెంట్‌గా మార్చేశారు. మీడియా సంస్థలు సైతం విపరీతమైన హైప్ సృష్టించి తమ వంతు సాయం చేస్తున్నాయి. వెరసి...అయోధ్యలో అంతా మోడీమయంగా కన్పిస్తోంది.

నాడు సోమనాథ్‌లో ప్రాణ ప్రతిష్టకు ప్రాధాన్యత ఇవ్వని నెహ్రూ

- అక్కడికి వెళ్లవద్దని అప్పటి రాష్ట్రపతికి సూచన
- గైర్హాజరు అయిన పలువురు ప్రముఖులు
- నేడు రాజకీయ కార్యక్రమంగా అయోధ్య ఈవెంట్
- ఊదరకొడుతున్న కార్పొరేట్ మీడియా

న్యూఢిల్లీ : ప్రజల నుండి సేకరించిన విరాళాల ద్వారా మాత్రమే సోమనాథ్ దేవాలయాన్ని పునరుద్ధరించాలని సర్దార్ వల్లభాయ్ పటేల్ భావించారు. 1951లో ఆ ఆలయానికి ప్రాణ ప్రతిష్ట చేశారు. ఇప్పుడు అయోధ్యలో జరుగుతున్నది ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. అయోధ్య ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి సోమనాథ్ దేవాలయం ఎన్నో పాఠాలు నేర్పుతోంది.

ఏదో ఒక మత విశ్వాసానికి ప్రాతినిధ్యం వహించే ప్రార్థనా మందిరం కోసం ప్రభుత్వ నిధులను వెచ్చించకూడదని మహాత్మా గాంధీ ఇచ్చిన సలహాను పటేల్ పాటించారు. మతం విషయంలో తటస్థ వైఖరి ప్రదర్శించాలన్నది గాంధీ అభిప్రాయం. 1947 నవంబర్ 28న ఢిల్లీలో జరిగిన ప్రార్థనా సమావేశంలో సోమనాథ్ దేవాలయ పునరుద్ధరణను ప్రస్తావిస్తూ ఆయన ఇదే మాట చెప్పారు. స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన ప్రభుత్వం వివిధ మత విశ్వాసాలను అనుసరిస్తున్న భారతీయులందరిదీ అని ఆయన అన్నారు. 'ఇది లౌకిక ప్రభుత్వం. ఇది ఏ మతానికీ సంబంధించింది కాదు' అని స్పష్టం చేశారు.

సోమనాథ్ దేవాలయంలో కార్యక్రమం జరగడానికి 19 రోజుల ముందు...అంటే 1951 ఏప్రిల్ 22న...రాజేంద్ర ప్రసాద్‌కు నెహ్రూ ఓ లేఖ రాశారు. సోమనాథ్ వ్యవహారాలపై తన ఆందోళనను అందులో వ్యక్తం చేశారు. 'నేను భయపడుతున్నట్లుగానే ఈ కార్యక్రమం కొంత రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంటోంది' అని తెలిపారు. ప్రపంచ దేశాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని గురించి చెప్పుకుంటున్నారని వివరించారు. 'మన లాంటి లౌకిక ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాల విషయంలో ఎలా వ్యవహరించాలన్న దానిపై మనల్ని ప్రశ్నిస్తున్నారు' అని తెలిపారు. పార్లమెంటులో కూడా ఈ అంశంపై తనను అనేక ప్రశ్నలు వేశారని, ఈ కార్యక్రమంతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని చెప్పానని, ఎవరైనా వెళ్లినా అది వారి వ్యక్తిగతమని తెలియజేశానని వివరించారు.

నెహ్రూ ఏమన్నారు?

సోమనాథ్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొనడాన్ని ప్రధాని నెహ్రూ ఇష్టపడలేదు. 1951 మే 11న సోమనాథ్ దేవాలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనాలని, దానిని ప్రారంభించాలని అప్పటి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌కు ఆహ్వానం అందింది. దీనిపై ఆయన ప్రధాని నెహ్రూ అభిప్రాయాన్ని కోరారు. ఆ కార్యక్రమానికి హాజరు కావద్దని రాజేంద్ర ప్రసాద్‌కు నెహ్రూ సలహా ఇచ్చారు. భారత రిపబ్లిక్ అధిపతిగా దేశ లౌకిక స్వభావానికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారని గుర్తు చేశారు. ఒకవేళ ఆ కార్యక్రమానికి రాష్ట్రపతి హాజరైతే పరిపాలనకు సంబంధించిన లౌకి స్వభావానికి వ్యతిరేకంగా వ్యవహరించినట్లు అవుతుందని భావించారు.

భిన్న వైఖరులు

అయోధ్య ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నేపథ్యంలో 73 సంవత్సరాల క్రితం నెహ్రూ చేసిన వ్యాఖ్యల్ని గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకప్పటి బాబ్రీ మసీదును కూలదోసి అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించారు. మందిర నిర్మాణాన్ని అనుమతిస్తూనే బాబ్రీ మసీదు కూల్చివేత చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయోధ్య కార్యక్రమంలో ప్రధాని మోడీ సహా పలువురు కేంద్ర ప్రభుత్వ పెద్దలు, వివిధ రాష్ట్రాల రాజకీయ ప్రముఖులు భాగస్వాములవుతున్న విషయం తెలిసిందే. దీంతో ఇది ఓ రాజకీయ కార్యక్రమంగా మారిపోయింది.

సోమనాథ్ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా నెహ్రూను నాటి సౌరాష్ట్ర ప్రభుత్వాధినేత (రాజ్‌ప్రముఖ్) దిగ్విజయ్ సింగ్ ఆహ్వానించారు. అందుకు ఆయన నిరాకరించారు. ఇందుకు భిన్నంగా ఇప్పుడు తమకు ఆహ్వానం అందడాన్నే ప్రధాని మహద్భాగ్యంగా, గ ర్వ కా ర ణ ం గా భావిస్తున్నారు. సోమనాథ్ కార్యక్రమానికి హాజరైతే విదేశాల్లోనే కాక స్వదేశంలోనూ విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని నెహ్రూ భావించారు. సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణానికి మట్టి, నదుల నుండి నీరు పంపాలంటూ వివిధ దేశాల్లోని భారత రాయబారులకు రాజ్‌ప్రముఖ్ నేరుగా లేఖలు రాయడంపై నెహ్రూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అభ్యర్థనలు దేశానికి అవమానకరమని అన్నారు. దేశంలోని ఓ దేవాలయాన్ని విదేశీ మట్టి, నీటితో ఎలా పునర్నిర్మిస్తారంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నెహ్రూ మాత్రమే కాదు... సర్వేపల్లి రాధాకృష్ణన్, సి.రాజగోపాలాచారి, మృదులా సారాభాయ్ వంటి పలువురు ప్రముఖులు సైతం సోమనాథ్ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరు కారాదని నిర్ణయించుకున్నారు.

మరి ఇప్పుడు అయోధ్యలో జరుగుతోంది ఏమిటి? పైగా కార్పొరేట్ సంస్థల నియంత్రణలో ఉన్న టీవీ ఛానల్స్, పత్రికలు అయోధ్య కార్యక్రమానికి విశేష ప్రాచుర్యాన్ని కల్పిస్తున్నాయి. అదే సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల్ని గాలికి వదిలేశాయి. సోమనాథ్ కార్యక్రమం కవరేజిపై అప్పటి ప్రధాని నెహ్రూ మీడియా సంస్థలకు పలు ఆదేశాలు జారీ చేశారు. దానిని ఓ ప్రభుత్వ కార్యక్రమంగా చూపవద్దని సూచించారు. ఇప్పుడు మోడీ వ్యవహరిస్తున్న తీరు దీనికి పూర్తి విరుద్ధంగా ఉంది. ఆకాశమే హద్దుగా మీడియా సంస్థలు అయోధ్యపై కుప్పలు తెప్పలుగా కథనాలు వండి వారుస్తున్నాయి.

వర్గ పోరాటాలతోనే దోపిడీ లేని సమాజం సాధ్యం

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

- పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా విఐ లెనిన్ శత వర్ధంతి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దోపిడీ రహిత సమాజాన్ని నిర్మించడం కోసం వర్గ పోరాటాలను బలోపేతం చేయాలని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పిలుపునిచ్చారు. ఆదివారం నాడిక్కడ సీపీఐ(ఎం) ప్రధాన కార్యాలయం (ఏకేజీ భవన్)లో కామ్రేడ్ విఐ లెనిన్ శత వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత సీపీఐ(ఎం) నేతలు లెనిన్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడుతూ లెనిన్ తన 54 సంవత్సరాల స్వల్ప జీవితంలో ప్రపంచంలోనే మొదటి దోపిడీ రహిత సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించి, మానవ చరిత్రను తిరుగులేని విధంగా మార్చగలిగారని అన్నారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయడంతో పాటు దోపిడీలేని సమాజాన్ని నిర్మించిన వ్యక్తి లెనిన్ అన్నారు. ప్రపంచాన్ని అర్థం చేసుకోవడం మాత్రమే కాదు, ప్రపంచాన్ని మార్చడం కూడా సాధ్యమేనని నిరూపించిన గొప్ప నాయకుడు లెనిన్ అని కొనియాడారు. అందుకే దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విప్లవకారులందరికీ లెనిన్ స్ఫూర్తి అని తెలిపారు. దోపిడీ లేని సమాజాన్ని నిర్మించడానికి భారతదేశంలో వర్గ పోరాటాలను బలోపేతం చేసే ప్రయత్నాలను తీవ్రతరం చేస్తామని తాము ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. అయోధ్య ప్రతిష్ట రోజున సెలవు ఇవ్వటాన్ని ఖండిస్తున్నామనీ, మతపరమైన కార్యక్రమంలో ప్రభుత్వం పాల్గొనడం సరికాదని చెప్పారు.

అయోధ్యలో రామ ప్రతిష్ట రోజున కేంద్ర ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలను మూసివేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఏచూరి తప్పుపట్టారు. ఒక మతానికి సంబంధించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వం సెలవు ప్రకటించడం దారుణమన్నారు. ప్రభుత్వ సంస్థలు మూసివేయడం మంచిది కాదని, అందులోనూ ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఎయిమ్స్‌కూ సెలవు ప్రకటించడం దారుణమన్నారు. మతపరమైన విధితో పాలనను కలపడం ఆమోదయోగ్యం కాదని చెప్పారు. ఈ మూసివేత చర్య పూర్తిగా అమానవీయమని పేర్కొన్నారు.

పన్నుల్లో రాష్ట్రాల వాటా తగ్గించాలని ప్రధాని మోడీ ఒత్తిడి తేవడం దారుణం. రాష్ట్రాలకు పన్నుల వాటా కేటాయింపును తగ్గించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ జోక్యం చేసుకున్నట్టు వచ్చిన వార్తలపై ఏచూరి విస్మయం వ్యక్తంచేశారు. ఈ విషయాన్ని ఇండియా ఫోరం దృష్టికి తీసుకువెళుతామని చెప్పారు. రాష్ట్రాలకు ఇచ్చే కేంద్ర పన్నుల వాటాను తగ్గించేందుకు రహస్య వ్యూహాన్ని అమలు చేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంపై కేరళ ఏండ్ల తరబడి లేవనెత్తుతున్న ఆర్థిక సమస్యలు సరైనవేనని బివిఆర్ సుబ్రహ్మణ్య ప్రకటన రుజువు చేస్తున్నదన్నారు. కేరళను కేంద్రం ఆర్థికంగా కుంగదీస్తున్నదని ఏచూరి విమర్శించారు.

కేంద్ర పన్నుల వాటాను రాష్ట్రాలకు 42శాతం కాకుండా 32 శాతానికి తగ్గించాలని ప్రధాని పట్టుబట్టినట్టు వెల్లడికావడం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. ఇది రాజ్యాంగ సంస్థ అయిన ఫైనాన్స్ కమిషన్ పని, సిఫారసుల్లో జోక్యం చేసుకోవడమే కాకుండా, రోజువారీ ఆర్థిక వ్యవహారాలను ప్రభావితం చేసే నిర్ణయాలను కూడా అమలు చేస్తుందన్నారు.

పన్ను వాటాను తగ్గించే ప్రయత్నాలు విఫలమైనప్పుడు వివిధ కేంద్ర పథకాలకు కేటాయింపుల్లో కోత పెట్టేందుకు ప్రయత్నించిందని విమర్శించారు. ఆ తరువాత సెస్, సర్‌చార్జ్‌లను పెద్దఎత్తున పెంచడం ప్రారంభించారని, కేంద్ర పన్నుల ఆదాయంలో సెస్, సర్‌చార్జ్‌లను 28 శాతానికి పెంచారని తెలిపారు.

దీని ద్వారా రాష్ట్రాలకు ఇచ్చే కేంద్ర పన్ను వాటాను తగ్గించే రహస్య వ్యూహం అమల్లోకి వచ్చిందన్నారు. రాష్ట్రానికి రావాల్సినవి ఇవ్వకుండా ఉక్కిరిబిక్కిరి చేస్తున్నదన్న కేరళ ప్రభుత్వం మాట వాస్తవమేనని ఇలాంటివి స్పష్టం చేస్తున్నాయన్నారు.

రాష్ట్రాలకు కేంద్ర ఆదాయ కేటాయింపులు, రుణాల మంజూరులో భారీ కోత విధిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలు, పన్నుల విధానంలో మార్పులు రాష్ట్ర వనరులను హరిస్తున్నాయని అన్నారు. ఇవన్నీ కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టులో లేవనెత్తుతున్న అంశాలనీ తెలిపారు. లెనిన్ శత వర్ధంతి కార్యక్రమంలో సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు నిలోత్పల్ బసు, కేంద్ర కమిటీ సభ్యులు జోగేంద్ర శర్మ, హన్నన్ మొల్లా, సీపీఐ(ఎం) ఢిల్లీ కార్యదర్శి కెఎం తివారీ, ఏఐకేఎస్ నేత కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేను బాగానే ఉన్నా..

డాక్టర్ల సూచనల రీత్యా కలవలేకపోతున్నా...

- ఏఐజీ ఆస్పత్రి నుంచి తమ్మినేని
- త్వరలోనే సాధారణ కార్యక్రమాల్లో పాల్గొంటానని వెల్లడి
- రాఘవులు, చెరుపల్లి, జూలకంటి, ఎమ్మెల్సీ కవిత సహా పలువురి పరామర్శ



తమ్మినేనిని పరామర్శిస్తున్న బివి రాఘవులు,జూలకంటి,చెరుపల్లి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తన ఆరోగ్యం రోజురోజుకూ మరింత మెరుగవుతోందనీ, మానసికంగా, శారీరకంగా తాను బాగానే ఉన్నానని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. అయితే వైద్యుల సూచనల మేరకు తనను చూసేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,ఇతరులను కలవలేకపోతున్నానని ఆయన పేర్కొన్నారు. ఇది కొంత ఇబ్బందికరమేనని అన్నారు. అయితే త్వరలోనే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయి...పార్టీకి సంబంధించిన సాధారణ కార్యక్రమాలన్నింటి లోనూ పాల్గొంటానని ధీమా వ్యక్తం చేశారు. నవతెలంగాణ ఫీచర్స్ ఎడిటర్ ఆనందాచారి, న్యూస్ ఎడిటర్ రాంపల్లి రమేశ్, బోర్డు సభ్యులు కేఎన్ హరి, వేణుమాధవ్, బసవపున్నయ్య, బివిఎస్ పద్మరాజు, అనంతోజు మోహనకృష్ణ, అజయ్ ఆదివారం ఉదయం తమ్మినేనిని పరామర్శించేందుకు హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. ఆ సమయంలో వైద్యుల సూచనల మేరకు వారు ఆయన్ను కలవలేకపోయారు. నవతెలంగాణ బృందం వచ్చిన విషయాన్ని వెంకట్... తమ్మినేనికి తెలిపారు. దీంతో ఆయన పై విధంగా స్పందించారు. మరోవైపు ఆదివారం సాయంత్రం సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, బి.వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పి.ప్రభాకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తదితరులు తమ్మినేనిని పరామర్శించి, ఆయన ఆరోగ్యం గురించి వాకబు చేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కవిత తదితరులు

ప్రపంచంపై లెనిన్ ప్రభావం : కూనంనేని



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లెనిన్ మరణించి వందేండ్లు నిండినా ఇప్పటికీ ప్రపంచంపై ఆయన ప్రభావం, ప్రాసంగికత ఉన్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు అన్నారు. లెనిన్ శత వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్‌లోని మగ్దూం భవన్‌లో వర్ధంతి సభ నిర్వహించారు. ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్య పద్మ, వి.ఎస్.బోస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాంబశివ రావు మాట్లాడుతూ చరిత్రలో కారల్ మార్క్స్ పేరు ఉంటే ఆయన పక్కన లెనిన్ పేరు ఉండాల్సిందే అన్నారు. మార్క్సిజం లెనినిజం పేరుతో లెనిన్ ప్రపంచ మానవాళికి, కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి, కార్మిక వర్గానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికి మరపురానివన్నారు. మార్క్స్, ఎంగెల్స్ ' దాస్ క్యాపిటల్ రాయటంలో చేసిన కృషి మరిచిపోలేనిదన్నారు. ఆ సిద్ధాంతానికి ఇద్దరు కవలలుగా పనిచేశారని తెలిపారు. మార్క్సిజం సిద్ధాంతానికి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ స్వరూపాన్ని లెనిన్ అందించారన్నారు. చాడ మాట్లాడుతూ లెనిన్ బాటను అనుసరించటమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా లెనిన్ ఆచరించిన, అమలు పరిచిన ఆయన ఆలోచన విధానాన్ని సర్వత్ర ఆత్మలోకనం చేసుకొని, లెనిన్ చూపిన బాటలో నడిచేందుకు ప్రతిజ్ఞ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రజా నాట్యమండలి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాస్, పల్లె నర్సింహ్మ, తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

- ఫిబ్రవరి 16న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమ్మె : ఎస్వీ.రమ
- మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా వై.స్వప్న

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పికొట్టడంలో భాగంగా లక్షలాది కుటుంబాల దగ్గరకు వెళ్లి వివరించాలనీ, ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మి కుల యూనియన్(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ.రమ పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆ యూనియన్ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..దళితులు, గిరిజనులు, బలహీనవర్గాల ప్రజల కోసం 40 ఏండ్ల నుంచి కొనసాగుతున్న పథకాలకు కేంద్ర ప్రభుత్వం కోతపెడుతున్నదని విమర్శించారు. దీనివల్ల కోటిమంది కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, ప్రజలకు పథకాలు దూరం అవుతున్నాయని తెలిపారు. ఐఎల్ఓ తీర్మానం ప్రకారం స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీసవేతనాలివ్వాలనీ, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం, ఆకలి మొదలైన కీలక అంశాలనుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు మతం పేరుతో భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. అనంతరం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా వై.స్వప్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో ఆ యూనియన్ ఆఫీస్ బేరర్లు బాలలక్ష్మి, మాయ, కృష్ణమాచారీ, రాధాబాయి, యాకలక్ష్మి, యూనియన్ రాష్ట్ర నాయకులు విజేందర్, చిన్నన్న, గీత, రజిత, భాగ్య, సిద్ధమ్మ శారద తదితరులు పాల్గొన్నారు

స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన గత ప్రభుత్వం



- నిరంకుశ, నియంతృత్వ పాలన పోయింది
- 25 గ్రామపంచాయతీ భవనాలు నిర్మించా:భారీ నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-మఠంపల్లి

గత ప్రభుత్వం దశాబ్ద కాలంలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని, అప్పుడు ప్రభుత్వం సహకరించకున్నా హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో 25 గ్రామపంచాయతీ భవనాలు నిర్మింపచేశానని భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రిఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో నిరంకుశ, నియంతృత్వ పాలన పోయి ప్రజాపాలన వచ్చిందని తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని కాల్వపల్లి, పాతదోనం బండ తండాల్లో సీఎస్ఆర్ నిధులతో ఒక్కో గ్రామపంచాయతీకి రూ.25 లక్షలతో గ్రామపంచాయతీ భవనాలు, రూ.13 లక్షలతో ఒక్కో అంగన్వాడీ భవనాలను, లాల్ తండాలో ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.20లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆయా గ్రామాల్లో మౌలిక వసతుల కోసం రూ.11.50లక్షలతో కావాల్సిన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత అధికారంలోకొచ్చిన కేసీఆర్ ప్రభుత్వం స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, జిల్లాపరిషత్‌లను నిర్వీర్యం చేసిందన్నారు. ఇటీవల మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ సర్పంచుల కష్టాలు తీర్చాలని అంటున్నారని, వారిని కష్టాలపాలు చేసిందని గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. సర్పంచులు ఆర్థిక బాధలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారని, ఉన్న ఆస్తులు అమ్ముకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరవరం లిఫ్టు పనిచేసేలా చూడాలని రైతులు కోరగా 15 రోజుల్లో పనిచేసేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సినీ నిర్మాత బండ్ల గణేష్, పంచాయతీరాజ్ ఎస్సీ రామకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వెంకటరెడ్డి, ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ మంగ, ఎంపీడీవో జానకిరాములు, డీఎల్‌పీఓ శ్రీ రాములు, డీఎస్పీ ప్రకాష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏజెన్సీ ఏరియాలో కల్లుగీత సొసైటీలను పునరుద్ధరించాలి

బెల్టు షాపులను తక్షణమే తొలగించాలి : మంత్రి జూపల్లికి కల్లుగీత కార్మిక సంఘం వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఏజెన్సీ ఏరియాలో కల్లుగీత వృత్తి చేస్తున్న గీత కార్మికుల సొసైటీలను పునరుద్ధరించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలనీ, విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్టు షాపులను తక్షణమే తొలగించాలని కల్లుగీత కార్మిక సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవీ రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆదివారం హైదరాబాద్‌లో ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావుకు 16 అంశాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. మంత్రి స్పందిస్తూ త్వరలో సంఘం నాయకత్వంతో భేటీ అయిన తర్వాత సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు వి వెంకట నరసయ్య, హైదరాబాద్ అధ్యక్షులు ఎం కృష్ణస్వామిగౌడ్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బోయపల్లి సుధాకర్‌గౌడ్ ఉన్నారు.





కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు

డైరీ ఆవిష్కరణలో పోతినేని, సాగర్ పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఐక్య సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి.సాగర్ పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జంగారెడ్డి, రాష్ట్ర నాయకులు టి.కిషోర్, టీపీఎస్‌కే రాష్ట్ర నాయకులు జి.రాములు తదితరులు చైతన్య సేద్యం 2024 డైరీని ఆవిష్కరించారు. చైతన్య సేద్యం పత్రిక ఎడిటర్ ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు పూనుకుంటున్నదని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేయడంతోపాటు కేరళ తరహా రుణ విమోచన చట్టం చేయాలని కోరారు. సహకార రంగాన్ని పూర్తిగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తన విధానాలను మార్చుకోకపోతే రాబోయే కాలంలో మరిన్ని ఉద్యమాలు నిర్వహిస్తామని కేంద్రాన్ని హెచ్చరించారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయన్నారు. వాటిని నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. 'మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి.కార్పొరేట్లను తరిమికొట్టాలి.

దేశాన్ని రక్షించాలి' అనే నినాదంతో ఈనెల 26న దేశవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో ట్రాక్టర్, వాహనాల ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగు గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.

సాహితీకారులకు
రాజకీయ తాత్వికదృష్టి అవసరం



అఫ్సర్ ప్రసిద్ధ కవి, అంతర్జాతీయ రచయితగా, అధ్యాపకుడుగా, విమర్శకుడుగా, ఇప్పుడు చరిత్ర పరిశోధకుడుగా పేరు తెచ్చుకున్నారు. నేడు అమెరికాలోని పెన్సిల్వేనియా యూనివర్సిటీలో సౌత్ ఏషియన్ స్కాలర్‌గా బోధన చేస్తున్నాడు. ప్రపంచ సాహిత్య వేదికలపై తానున్నా ఖమ్మం జిల్లాలో ఉన్న తన ఇంటివైపు అనుబంధాన్ని మరచిపోని సాహితీపథికుడు. అరుణపతాక రెపరెపల ఆవరణంలోంచి ఎదిగివచ్చి, 'రక్త స్పర్శ' గల కవిగా మొదలై, ఇవాళ 'వలస' జీవుల వ్యథలను కవిత్వీకరించి, ముస్లిం జీవన కథలను వినిపించి, పీర్ల పండగపై హైద్రాబాద్‌లో పోలీస్ యాక్షన్ చరిత్రను తవ్వితీసిన పరిశోధకుడు. అఫ్సర్ ఇటీవల హైద్రాబాద్ వచ్చిన సందర్భంగా 'దర్వాజ' జరిపిన సంభాషణ...

నాలుగు దశాబ్దాలుగా సాహిత్య రంగంలో వున్నారు. 'రక్త స్పర్శ' నుండి 'ఇంటివైపు' వరకు మీ కవితా ప్రయాణం సాగింది. ఇప్పుడు ప్రపంచ స్థాయిలో పని చేస్తున్నారు. అయితే కవిత్వంపై, సాహిత్యంపై మీకు ఆసక్తిని, అనురక్తిని కలిగించిన ప్రేరకులు, లేదా ప్రేరణాంశాలు ఏమిటి?

నేను పల్లెటూరి పిల్లగాన్ని. చిన్నప్పుడు చింతకాని అనే ఊరిలో లేకపోతే నా జీవితం వేరే రకంగా వుండేది. చింతకాని, పరిసర గ్రామాల్లో కమ్యూనిస్టు ఉద్యమం, ఎర్రజెండా రెపరెపలు కనిపించేవి. అదో చైతన్య పూరిత వాతావరణం. అక్కడ కిలారు గోవిందరావు గారి ఇంట్లో మేం అద్దెకుండే వాళ్లం. ఆయన భూస్వామే. కానీ సాహిత్యమన్నా, ఉపాధ్యాయులన్నా ప్రేమతో చూసేవారు. పీర్ల చావిడి పక్కనే ఇల్లు. వాళ్ల కల్లంలో చింతకాని పొలాల్లో నా బాల్యం గడిచింది. ఆనాడు ప్రసిద్ధ కవులు, రచయితలు చింతకానికి వచ్చేవారు. పెద్దిబొట్ల సుబ్బరామయ్య, దాశరథి కృష్ణమాచారి మొదలైన వాళ్లు వచ్చేవారు. దాశరాథిగారొకసారి నన్ను చూసి 'ఒరేయ్ కౌముదిగారింట్లో ఉంటున్నందుకు నువ్వు రెండు వాక్యాలయినా రాయాలిరా' అన్నారు.

ఊరిలో నాటకాలు బాగా ఆడేవారు. నాకు నాటకాల

> **అస్తిత్వ చైతన్యం ఎంత అవసరమో, సామాజిక చైతన్యం కూడా అంతే అవసరం. మనం వర్గ దృష్టిని వదిలేశాం. ఆ వర్గ దృష్టిని తిరిగి సమకూర్చుకోవాలి. చారిత్రక దృష్టి అవసరం. దళిత, స్త్రీవాద చైతన్యంలో కూడా వర్గ దృష్టి అవసరం.**

పిచ్చి వుండేది. చూసేవాన్ని. అప్పుడే చిన్న చిన్న ఏకాంకికలు రాసి ఆడేవాళ్లం. నా వయసప్పుడు ఐదారేళ్లు మాత్రమే. పీర్లచావిడి మా ప్రదర్శనకు వేదిక. మసి, బూడిద పూసుకుని నటించేవాళ్లం. హీరాలాల్, మోరియా, కవిరాజమూర్తి, కొలిపాక మధుసూధనరావు మొదలైన ఉద్ధండులు నాన్న కోసం మా ఇంటికి తరచూ వస్తుండేవాళ్లు. నాన్న ఉపాధ్యాయుడు. పాఠశాలలో 'మధురవాణి' అనే గోడ పత్రిక నడిపేవారు. అందులో కథలు, కవితలు ఉండేవి. నావి మాత్రం వేసేవారు కాదు. నా మొదటి ప్రేరణ చింతకానే.

తర్వాత ఖమ్మం కు వచ్చాం. కాన్వెంట్‌లో వేశారు. నాకు పెద్దగా ఇంగ్లీషు రాదు. ఇంగ్లీషు రాదని, పల్లెటూరోడని తక్కువగా చూసేవారు. గేలి చేశారు. ఆ బాధ నన్ను కవిత్వంలోకి తోసింది. అప్పుడు కవిత్వం రాశాను. ఆ కసితో ఇంగ్లీషు చదవడం మొదలేశాను. షెల్లి, కీట్స్, బైరన్, డికెన్స్, వర్జీనియా ఉల్ఫ్ మొదలైన వారి సాహిత్యాన్ని ఖమ్మం లైబ్రరీలో చదివాను. ఒకరకంగా బట్టీ పట్టాను. నా మొదటి కవిత ఇంగ్లీషులోనే రాశా. అది ఆనాటి ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియాలో అచ్చయింది. 75 రూపాయలు కూడా ఇచ్చారు. ఇక నాన్న ప్రభావం నాపై ఎక్కువగా ఉంది. ఆయన రాతలాగే నాదీ ఉంటుంది. ఆయన (కౌముది)కు హిందీ, ఉర్దూ, అరబ్బీ, సంస్కృతం, ఆంగ్ల సాహిత్యాలతో చాలా పరిచయం, పాండిత్యం ఉంది. అది నాకూ పరిచయం అయింది. అరసంలో ఉండేవారు. ఏదో ఒక సాహిత్య కార్యక్రమం ఇంట్లో జరుగుతుండేది. కాళ్ల సత్యనారాయణ బొమ్మవేసి, నన్ను కవిత్వం రాయమనేవారు. ఆంధ్రప్రభకు తెలుగు కవిత పంపితే తిప్పి పంపారు. 1985 లో రక్త స్పర్శ వచ్చింది. నా డైరీలో రాసుకున్నవి చదివి సీతారాం ఎంపిక చేశాడు. అలా సాహితీ ప్రయాణం ఆరంభమైంది. ఖమ్మం రాజకీయ, సాహిత్య చైతన్యానికి కేంద్రంగా ఉండేది.

రెండు దశాబ్దాలకు పైగా మీరు అమెరికాలో పనిచేస్తున్నారు. అమెరికన్ లిటరేచర్ ప్రభావం మీపై ఎలా వుంది? అక్కడికీ, ఇక్కడికీ ఉన్న తేడా ఏమిటి?

దేశానికి, భాషకు కొంత దూరంగా ఉన్నాననే బాధ ఉంది కానీ, అక్కడ ఒక విస్తృత స్థాయిలో సాహిత్య సృజన, అధ్యయనం నాకెంతో ఉపయోగపడింది. గల్ఫ్ యుద్ధం సందర్భంగా రాజకీయ చర్చలు జరిగేవి. ఆఫ్రికన్, లాటిన్ అమెరికా కవిత్వం చదివాను. నేను తెలుగు కవిత్వం చదివితే వాళ్లు ఆంగ్లంలోకి అనువదించి పుస్తకం వేశారు. అమెరికన్ సాహిత్య వేదికల మీద ఆంగ్లంలోనే కవిత్వం చదివాను. అయితే తెలుగు కవిత్వం ప్రపంచ స్థాయిలో ఉందని నేననుకోను. మనకు ప్రపంచ సాహిత్యం ఇంకా తెలియదు. పాలస్తీనా, ఇరాన్, ఆఫ్రికన్, లాటిన్ అమెరికన్ కవిత్వం



అద్భుతంగా వస్తోంది. అంతర్జాతీయ బంధం మనకింకా ముడిపడలేదు. తపనా లేదు. మనం మన భారతీయ, ఇతర భాషల సాహిత్యాన్నే చదవటం లేదు. ప్రపంచ సాహిత్యం తెలుగులోకి రావలసినంత రాలేదు. శ్రీశ్రీ, ఆరుద్ర మొదలైన వారు ఆ రోజుల్లోనే బయటి సాహిత్యాన్ని కష్టపడి సంపాదించుకుని చదివి ప్రేరణ పొందారు. ఇప్పుడు దొరకడం తేలికయినా ఆ ప్రయత్నం జరగడం లేదు.

తెలుగు సాహిత్యం, ముఖ్యంగా కవిత్వం ఇప్పుడు ఏ రకమైన సవాళ్లను ఎదుర్కొంటున్నది? విమర్శ అయితే చాలా సన్నగిల్లి పోయిందంటున్నారు. మీరేమంటారు?

విమర్శ అనేది కొత్త తరం నుండి రావాలి. మనముందు తరం వాళ్లు ఆ కృషి చేశారు. ఆ అధ్యయనం నేడు లేదు. ఈజీ మనీ లా ఈజీ లిటరేచర్ వచ్చింది. ఇది మంచిది కాదు. అన్నీ తేలికగా సమకూరాలి అనుకుంటున్నాం. కవులు విపరీతంగా పుట్టుకొస్తున్నారు. ఈ సంఖ్య తగ్గి విమర్శకులు పెరగాలి. పొగడ్త అనే మాయలో పడిపోతున్నారు. ఇది పెట్టుబడిదారీ మనస్తత్వ కవులను కించపరచడం కాదు. అధ్యయనం, వర్క్ షాపులు పెరగాలి. దృక్పథంపై చర్చ జరగాలి. ఇవి మీలాంటివారు చేస్తున్నారు. ఇంకా జరగాలి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కవిత్వంలో పదును తగ్గిందా? దిశ లేకుండా పోయిందనుకుంటున్నారా?

ఏ ఉద్యమంలోనైనా ఈ పరిస్థితి వుంటుంది. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో గొప్ప సాహిత్యం వచ్చింది. ప్రపంచంలోనూ అంతే. 2004 తర్వాత తెలంగాణలో ఒక వెతుకులాట మొదలయింది. తెలంగాణ యాసలో రాయాలనేది వచ్చింది. మంచి కవిత్వం కూడా వెలువడింది. కథలు, నవలలు వచ్చాయి. సాహిత్య విమర్శ కూడా కొంత వచ్చింది. అనుకున్నంత రాలేదు. మొత్తంగా చూస్తే సాహిత్యంలో సామూహిక స్వరం ఉంది. వ్యక్తుల ప్రాధాన్యత తక్కువే. ఎందుకంటే అభ్యుదయ ఉద్యమం, విప్లవ సాహిత్యోద్యమం కానీ, దళిత స్త్రీవాద ధోరణులలో కానీ సామూహికత ఉంది. ఈ కాలంలో రాసిన రచయితలకు సామాజిక అవగాహన విస్తృతంగా వుంది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తర్వాత ఈ సామూహికత చెదిరిపోయింది. దానికి కారణం అధికార రాజకీయాలు. కొందరిని చేరదీయడం వల్ల కొత్త తరానికి కొన్ని ఆశలు పెరిగాయి. ఇక అవార్డులు, రివార్డులు, పైరవీలు, ఇవన్నీ వ్యక్తిగత ధోరణులు. అధికార రాజకీయానికి బానిసలుగా మారారు. సాహిత్యకారులకు ఒక స్వతంత్ర వ్యక్తిత్వం ఉండాలి. కానీ ప్రభుత్వాలు కొంతమందిని వాళ్ల అవసరాల కోసం ప్రోత్సహించింది. అందుకే కొత్తతరం చరిత్రను చదవాలి. మనకేమి కావాలో తెలియకుండా పోయింది. అధికార బానిసత్వం ఒక సమస్య. ఇది ప్రపంచ వ్యాపితంగా ఉంది. ఎంత వరకు ప్రభుత్వాలను బలపరచాలి అనేది అవసరం. వారసత్వంగా అందిన తెలంగాణ చైతన్యం నేర్పినది మనవాళ్లు మరచిపోయారు. అందుకే చరిత్ర మీద దృష్టి పెట్టాలి. అప్పుడు మాత్రమే తెలంగాణకు ఏం కావాలి, ఆ తర్వాతి దశ ఏమిటో తెలుస్తుంది.

తెలుగులో సాహిత్య రంగంలో చాలామంది కొత్తగా కవిత్వం, కథలు రాసేవాళ్లు వస్తున్నారు. కానీ చాలామందికి దృక్పథలేమి కనపడుతుంది. మీరేమంటారు?

అందరిలో లేదనుకోను. తెలంగాణ వచ్చిన తర్వాత, తెలంగాణ మాత్రమే ఓ దృక్పథంగా భావించారు. కానీ అది వాస్తవం కాదు. తెలంగాణలో కూడా భిన్న దృక్పథాలుంటాయి. రచయితలకు వాటిల్లోంచి ఏమి తీసుకోవాలి అనే అవగాహన అవసరం. దీనికి రాజకీయ, తాత్వికత అవసరం. చాలామందికి ఇది లోపించింది. ఉద్యమాల్లో కూడా నేర్చుకునేవి, వొదిలేసేవి ఉంటాయి. ఒకే ఉద్యమం ఒక దశలో తీవ్రతలోకొచ్చాక దాని లక్ష్యం వొదిలేయొచ్చు. అప్పుడు స్వతంత్ర దృక్పథం అవసరమౌతుంది.

సాహిత్యంలో వైయుక్తిక బృందాలు ఎక్కువవుతున్నాయి అనిపిస్తుంది. ఎట్లా అర్థం చేసుకోవాలి?

వ్యక్తులెప్పుడూ ఉన్నారు సాహిత్య చరిత్రలో. మన రాజకీయ దృక్పథం బలంగా లేనప్పుడు, వ్యక్తిగత బృందాలు ఏర్పడతాయి. ఒక తాత్వికత లేకపోతే, వ్యక్తులే శక్తులుగా కనబడతారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో అభ్యుదయ సాహిత్య ఉద్యమం ఆ తాత్వికతను

> **తెలుగు కవిత్వం ప్రపంచ స్థాయిలో ఉందని నేననుకోను. మనకు ప్రపంచ సాహిత్యం ఇంకా తెలియదు. పాలస్తీనా, ఇరాన్, ఆఫ్రికన్, లాటిన్ అమెరికన్ కవిత్వం అద్భుతంగా వస్తోంది. అంతర్జాతీయ బంధం మనకింకా ముడిపడలేదు. తపనా లేదు. మనం మన భారతీయ, ఇతర భాషల సాహిత్యాన్నే చదవటం లేదు. ప్రపంచ సాహిత్యం తెలుగులోకి రావలసినంత రాలేదు.**

అందించింది. శ్రీకాకుళం విప్లవోద్యమం ఆ తాత్వికతను ఇచ్చింది. దళిత, స్త్రీవాద ధోరణుల్లో కానీ సామూహికత స్వరం ఉంది.

ఇప్పుడు తెలంగాణ సాహిత్య సాంస్కృతిక రంగం ఏ దిశలో ముందుకు పోవాలంటారు?

నేను హైదరాబాద్ చరిత్ర గురించి రాస్తున్నప్పుడు నా ఆలోచనలో చాలా మార్పు వచ్చింది. 1990 తర్వాత అస్తిత్వ చైతన్యాలొచ్చాయి. వాటన్నిటినీ నేను సమర్థించాను. అయితే వాటన్నిటిపట్ల ఒక విమర్శనాత్మక దృష్టి వుండాలి. అస్తిత్వ చైతన్యం ఎంత అవసరమో, సామాజిక చైతన్యం కూడా అంతే అవసరం. మనం వర్గ దృష్టిని వదిలేశాం. ఆ వర్గ దృష్టిని తిరిగి సమకూర్చుకోవాలి. చారిత్రక దృష్టి అవసరం. దళిత, స్త్రీవాద చైతన్యంలో కూడా వర్గ దృష్టి అవసరం. ఇంకో ఐదేండ్లకు మార్పు రావొచ్చు. బిల్కిస్ బానో తీర్పు విషయంలో కూడా కేవలం తీర్పును గొప్పదిగా భావిస్తే సరిపోదు. దాని చరిత్రను తెలుసుకోవాలి. చరిత్రను వర్గ దృష్టితో పరిశీలించాలి. ప్రతి విషయం వర్గ దృష్టితో చూస్తేనే సరిగా అవగతమవుతుంది.

సాహిత్య జీవిగా వున్న మీరు ఈ మధ్య చరిత్ర, సంస్కృతి పరిశోధనలో బాగా కృషి చేస్తున్నారు. ఎందుకని?

ఈ విషయాలు ఆలోచిస్తుంటే చారిత్రక దృక్పథం లేకపోతే ముందుకు వెళ్లలేమని అనిపిస్తుంది. స్త్రీవాదం, దళిత, ముస్లిం వాదాల్లో ఆ సమూహాలకు వాళ్ల వాళ్ల చరిత్రను గురించి, రాజకీయ పరిణామాల గురించి తెలియాలి. కార్యకారణ సంబంధాలు తెలియాలి. ప్రతి సంఘటనకు, ప్రతి స్థితికి, ఉనికికి, చైతన్యానికి కార్యకారణ సంబంధం వుంటుంది. ముస్లి చైతన్యం గురించి మాట్లాడుతున్నాం. కానీ ఇంకో ఐదేండ్ల తర్వాత ఇది ఎలా వుంటుంది అనేది చారిత్రక దృక్పథం వుంటేనే తెలుస్తుంది. భవిష్యద్దర్శనం చేయగలుగుతాం. దీనికి చారిత్రక దృష్టి అవసరం.



ఇప్పటి సాహిత్య కారులు ఫోకస్ పెట్టాల్సిన ప్రధాన విషయాలేమిటని మీరు భావిస్తున్నారు?

రాజకీయంగా నేను చాలా నిరాశలో వున్నాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో చాలామంది ఇలా వున్నారని అనుకుంటున్నాను. నేను రచయితగా, చరిత్ర పరిశోధిస్తున్నవాడిగా, పరిశోధకునిగా పనిచేయాల్సిన రంగాలు చాలా వున్నాయి అనుకుంటున్నాను. సాహిత్యం అవసరమే కానీ సామాజిక కోణంతో పనిచేయడం నేటి అవసరం. వ్యక్తిగత స్థాయి నుండి సంఘాల స్థాయి వరకు దీని గురించి ఆలోచించాలి. పాపులర్ రాజకీయాలను పక్కకుపెట్టి, మనం రచయితలుగా, కవులుగా స్వంత వ్యక్తిత్వంతో పనిచేయాల్సి ఉంది. సామాజికత చాలా ముఖ్యం. తక్షణం చేయాల్సిందేమిటి అనేది ఆలోచించాలి.

అభ్యుదయ, విప్లవ సాహిత్యోద్యమాల ప్రభావం ఆనాటిలా లేదు కదా!?

తెలంగాణ సాయుధ పోరాటం, కమ్యూనిస్టు ఉద్యమాలు, విప్లవోద్యమాల తీవ్రత పెద్ద శక్తిగా ఉండింది. ఎవరు కూడా ఆనాటి పరిస్థితుల్లో తటస్థంగా వుండే స్థితి లేదు. ఇప్పుడు తటస్థంగా ఉండే పరిస్థితి పెరిగింది. ఇప్పుడు పాలస్తీనా సమస్య పట్ల అలాగే వుంటున్నారు. అమెరికాలో అది ఎక్కువ. రైట్‌వింగ్ ధోరణి ఇప్పుడు పెరిగింది. యూనివర్సిటీ స్థాయిలో ఇది పెరిగింది. ఒక బలమైన తాత్విక పునాది లేకుండా పోతోంది. ఒక అవార్డు వస్తుందంటే, ఒక పురస్కారం వస్తుందంటే, రాజకీయాలకు తలొగ్గుతున్నాం. అప్పుడు సంఘం బలహీనపడుతుంది. వ్యక్తి ప్రాధాన్యం పెరుగుతుంది. ఇది తప్పుడు కేంద్రక సిద్ధాంతం. సంఘాలు పనిచేయాలి. ప్రతి రచయిత నిగ్రహంతో ఆలోచించాల్సిన అవసరం వుంది.

కొత్తగా రాస్తున్నవారికి మీరిచ్చే సందేశం?

సాహిత్యమంటే కేవలం సాహిత్య పరిధిలోనే చూడకూడదు. గట్టిగా నమ్ముతున్న విషయం ఇది. సాహిత్యమంటే అనేక రంగాల కలయిక. అందులో రాజకీయ తాత్వికత ఒకటి. రాజకీయ, అర్థశాస్త్రాల్ని చదవాలి. కవిత్వం తక్కువ రాసినా పర్వాలేదు. ఆర్థిక, రాజకీయ అధ్యయనం అవసరం.

ఇంటర్వ్యూ : కె. ఆనందాచారి,
9948787660

'జ్ఞాపకాల సంతకం' ఆవిష్కరణ

ధూళిపాళ అరుణ కవితా సంపుటి 'జ్ఞాపకాల సంతకం' ఈ నెల 24వ తేదీ సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్లో జరుగుతుంది. మూసీ సాహిత్యధార, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ సభకు ఆచార్య అనుమాండ్ల భూమయ్య, టేకులపల్లి గోపాల్ రెడ్డి, ఆచార్య సాగి కమలాకర శర్మ, డా॥ఎస్.రఘు, డా॥కొండపల్లి నీహారిణి, ఆచార్య మసన చెన్నప్ప హాజరవుతారు.

'చిత్ర కళా ప్రపంచం' ఆవిష్కరణ

ఎల్.ఆర్. వెంకటరమణ రచించిన 'చిత్ర కళా ప్రపంచం' ఆవిష్కరణ సభ ఈ నెల 27వ తేదీ సాయంత్రం 6.00 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం షోయబ్ హాల్‌లో జరుగుతుంది. సభలో రావూరి సురేష్‌బాబు, డా. ఏనుగు నరసింహారెడ్డి, డా. రూప్ కుమార్ డబ్బీకార్, డా. ఎస్. రఘు, కె. ఆనందాచారి, కూరెళ్ళ శ్రీనివాస్ ప్రసంగిస్తారు. **- పాలపిట్ట బుక్స్**

'జలతంత్రి' పుస్తకావిష్కరణ సభ.

డా॥ తైదల అంజయ్య కవిత్వం 'జలతంత్రి' పుస్తకావిష్కరణ ఈ నెల 28వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రెస్ క్లబ్ మంజీరా రచయితల సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేటలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి కె. శివారెడ్డి, కోయి కోటేశ్వరరావు, నందిని సిద్ధారెడ్డి, దేశపతి శ్రీనివాస్, దేవి ప్రసాద్ కె విరాహత్ అలీ, సిద్దెంకి యాదగిరి మొదలగు వారు పాల్గొననున్నారు. **- మంజీరా రచయితల సంఘం, 944124473**

26న లౌకికకవనం

మతతత్వ నిరంకుశ ధోరణులను నిరసిస్తూ సాహితీస్రవంతి అధ్వర్యంలో ఈనెల 26 రిపబ్లిక్ డే సందర్భంగా విజయవాడలోని యంబిభవన్‌లో ఉ.10.30 నుండి సా.5.00 వరకు లౌకికకవనం నిర్వహిస్తున్నది. రాజ్యాంగ స్ఫూర్తిని, లౌకిక విలువలను ప్రతిఫలించే, ప్రబోధించే కవితలను పాటలను వినిపించేందుకు కవి, గాయకులకు ఆహ్వానం పలుకుతున్నది. ఈ కార్యక్రమానికి సీనియర్ ఐఏయస్ అధికారి ఏ.ఎం.డి.ఇంతియాజ్, ఖాదర్ మోహిద్దీన్, గుంటూరు లక్ష్మీనరసయ్య, చల్లపల్లి స్వరూపరాణి, మందరపు హైమావతిలు హాజరవుతారు. ఈ లౌకికకవనంలో పాల్గొనేవారు తమపేర్లు నమోదు చేసుకోగలరు. వివరాలకు 9493375447.

అక్షరాలతోవ - 2024 కథల పోటీ ఫలితాలు

మూడు ఉత్తమ కథలకు వరుసగా శ్రీమతి బి. కళాగోపాల్, నిజామాబాద్ (మనుష్యఋణం), బి.వి. శివప్రసాద్, విజయవాడ (క్షణ క్షణం), పొత్తూరి సీతారామరాజు, కాకినాడ (కృతి నవ్వింది) ఎంపికయ్యాయి. ప్రోత్సాహక బహుమతులకుగాను నల్లబాటి రాఘవేంద్రరావు, హైదరాబాద్ (పెద్ద పులులు ఉంటాయి జాగ్రత్త), కంచర్ల శ్రీనివాస్, ఖమ్మం (రోడ్డు) ఎంపికైనాయి. త్వరలో జరిగే అక్షరాల తోవ వార్షికోత్సవంలో విజేతలకు బహుమతి ప్రదానం చేస్తారు.

- అక్షరాల తోవ, ఖమ్మం

ఆయనొక రైతు నేస్తం



- తాటిపాముల రమేశ్,
7981566031

అతడో సామాజిక బాటసారి. అతడో నవ చైతన్య శీలుడతడు. కష్టాలను, కన్నీళ్లను కౌగిలించుకొని అక్షర కిరణమై వెలుగుతున్న సూర్యుడతడు. బోసి నవ్వులపై బతుకు శిల్పాన్ని చెక్కే స్తపతి అతడు. అంతకుమించి అతడో క్రమశిక్షణ గల ప్రభుత్వ ఉపాధ్యాయుడు. అతడే పులి రాజు. ఒక దీపం ఇతర దీపాలను వెలిగించినట్లు అతడు సమాజానికి దారిదీపమై తన ఆలోచనలను, భావాలను, అభిప్రాయాలను, అక్షరీకరించి 'రైతు ఆత్మహత్యల గోస' పుస్తకంతో సాహితీవనంలోకి ప్రవేశించి తనదైన ముద్రను వేస్తూ, మట్టి మనుషులపై కొన్ని వ్యాసాల పుష్పాలను పూయించాడు.



బురద నుండి బువ్వను తీసి ప్రపంచానికి పట్టెడన్నం పెడుతున్న కర్షకుడు అప్పుల వలయంలో చిక్కుకొని, ఊపిరి దీపాలు ఆరిపోతూ, రాలిపోతూ, జీవితాలు కూలిపోతూ, చెట్టుకు వేలాడుతూ అందరిని వదిలేసి అనంత లోకాలకు వెళుతుంటే చలించిపోయాడు రచయిత. అందుకే వారి కుటుంబాలకు బాసటగా నిలిచి హార్దిక, ఆర్థిక సహాయాన్ని అందిస్తూ మానవత్వ పరిళమై వికసిస్తున్నాడు పులి రాజు. దాదాపు మూడు లక్షల కిలోమీటర్లు సుదీర్ఘ ప్రయాణం చేసి, ఆత్మహత్యలు చేసుకున్న 3000 వేల కుటుంబాలను క్షేత్ర స్థాయిలలో కలిసి వారి బాధలను, వ్యథలను యధావిధిగా పూస గుచ్చినట్లు రాసిన పుస్తకమే ఈ రైతు ఆత్మహత్యల గోస.

ఈ పుస్తకంలో యదార్థ గాథలు, చిన్న రైతుల గోసలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, రైతుల ఆత్మహత్యల కారణాలు, ప్రభుత్వాలు చేపట్టిన చర్యల గురించి, తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి జిల్లాలలో పర్యటించినపుడు బాధిత కుటుంబాలు వెలుబుచ్చిన అభిప్రాయాలు, సమగ్ర మైన డాటాతో రచయిత విపులంగా వివరించారు.

ప్రముఖ ఆర్థికవేత్త ఏషియన్ డ్రామా రచయిత 'గున్నార్ మిర్ధాల్' అన్నట్లు "రైతు అప్పుల్లో పుట్టి, అప్పుల్లో పెరిగి, అప్పుల్లోనే మరణిస్తున్నాడు" అనే వాఖ్యాలు తెలంగాణ, భారతదేశ రైతుల విషయంలో చక్కగా సరిపోతున్నాయని రచయిత అభిప్రాయ పడ్డారు.

సబ్బు బిల్లోడు, అగ్గిపుల్లోడు, సుక్క నీళ్లోడు దర్జాగా ధరలు నిర్ణయించుకుంటాంటే, మట్టిని నమ్ముకున్న మట్టి మనుషులు మాత్రం పరాన్నజీవులై బతుకుతున్నారని రచయిత ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.


ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక సంఘటన గురించి రాసిన విధానం కన్నీళ్లు తెప్పిస్తుంది. శెట్టి అశోక్ అనే రైతు మరణాంతరం రచయిత సందర్శించినపుడు అతని భార్య చెప్పిన మాటలు హృదయాలను కలిచివేసింది. "నా భర్త ఫొటోఫ్రేమ్ కట్టియ్యలేదు. నా దగ్గర పైసలు లేకుండే. ఆ ఫొటో కు పెట్టే పైసలతో నా కొడుకుకు పాలడబ్బా వస్తదని కట్టియలేదు" అనే వాక్యాలు రైతుల యొక్క దీనస్థితిని రచయిత కండ్లకు కట్టినట్లు చెప్పాడు.

అదే విధంగా మరొక సన్నివేశాన్ని వివరిస్తూ రంగారెడ్డి జిల్లాలో ఆంగోతు రాములు అనే రైతు ఆత్మహత్య అత్యంత బాధాకరమైనది. అప్పులు ఎక్కువై మనోవేదనతో, అప్పులు ఇచ్చిన వాళ్లు అనే మాటలకు తాళలేక ఇజ్జత్‌కు ఉరిపెట్టుకున్న తీరు గుండెలను పిండి చేసింది.పురుగు మందులోడు పుట్టి ముంచిన, నకిలీ విత్తనపోడు నట్టేట ముంచినా రైతు మాత్రం మట్టిపొరల్లో నుండి తన్నుకొని మొక్కల మొలకెత్తుతూ, సూర్యుడిలా ఉదయిస్తూ, ఏ స్వార్థం లేకుండ ప్రపంచానికి పట్టెడన్నం పెడుతూనే ఉన్నాడు. ప్రభుత్వాలు మారినా కర్షకుల గీత మాత్రం మారడం లేదని రచయిత ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. రైతులు చల్లగా ఉంటేనే కదా! మన నాలుగు వేళ్ళు నోట్లోకి వెళ్లేది.

అన్నం పెట్టే రైతుకు ప్రభుత్వాలు సున్నం పెడుతున్నాయని, నల్ల చట్టాలతోని రైతుల కాళ్ళలోకి కట్టెలు విసురుతున్నాయని రచయిత ఆవేదన. స్వామినాధన్, కోనేరు రంగారావు సిఫార్సులను వెంటనే అమలు చేసి ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులకు అండగా నిలవాలంటున్నాడు.

ప్రొఫెసర్ కోదండరామ్ సార్ ముందు మాట పుస్తకానికి అలంకరణ, అర్థాన్నిచ్చింది. సారంపెల్లి మల్లారెడ్డి, పాకాల శ్రీహరిరావు, కె.సజయ, రాజేందర్ సుంకర, ఉమాసుధీర్ గార్ల ముందు మాటలు పుస్తకాన్ని పూర్తిగా చదివేలా చేశాయి.పులి రాజు ఒక సామాజిక కార్యకర్తనే కాకుండ మంచి రచయితగా కూడా స్థిరపడాలనీ, తన ప్రయాణం చివరి శ్వాస వరకు రైతు నేస్తంగా ఉండాలని అందరం ఆకాంక్షిద్దాం.

ఆర్తి..!




ఒక భద్రతా వలయంలో చుట్టుకొని వున్న ఈ శ్వాసకు
కమ్ముకున్న నిర్బంధ వలయాలు దాటుకొని ఒక్కసారి
ఈ ప్రపంచాన్ని చూసే సమయమెక్కడిది?
నడిచే దారిలో పలకరించే చెట్టు కొమ్మ నీడన నిలిచి
పచ్చనాకు చెక్కిలి నిమిరే సమయమెక్కడిది?
మలిసంజె వేళ ధూళి మేఘాలను కప్పుకొని అమాయకంగా గూటికి మరలిన
ఆవుల మందను మందలించే ఆర్తిని ఏ పొలం గట్టున పోగొట్టుకున్నదో!
మేకల మందను మేపుకుంటూ అడవిని కావిలించుకున్నప్పుడు
కాళ్ళ దగ్గరికి వచ్చిన ఉడుతలకు నాలుగు గింజలు చల్లినదెప్పుడో యాదికున్నదా?
పగలు పారే నదిని, దాటే ఏటిని వాటి నవ్వులను ఒడిసి పట్టుకునే సోయి ఏనాడో తప్పి పోయింది!
మిద్దె లేని ఇంట్లో ఆకాశం దిగుతదా?
కొత్త తరానికి రాత్రి చుక్కల్ని చూపుతూ, కథలు చెపుతూ తాత, అవ్వలయ్యే అదృష్టం కూడా కొండెక్కె కదా!
పగటి వెలుతురులో ఎండ తాపాన్ని తాకనీయక పోతివి? రాత్రి వెన్నెలను బుగ్గల తాకనీయక పోతివి?
ఇంత పేదరికాన్ని వెంటేసుకొని ఏ సంపదలు కూడబెట్ట పరుగులు తీస్తున్నవు బిడ్డా!
నీ తల్లి ప్రకృతిని
అన్నీ ఒడిలో బెట్టుకొని నీకై ఎదురు చూస్తున్నా నువ్వు రాకుండా ఉంటివి
పిల్లలున్నా గొడ్రాలినై రక్తం ఓడుతున్న గాయాలతో ఒంటరిగా రోజులు వెళ్లదీస్తున్న!
ఎప్పుడైనా నీవొస్తావని, నీ ఒడిలో పాపనై ఆటలాడాలని, నది నిండా నీరై పారాలని,
అడవి నిండా పచ్చదనమై పరుచుకోవాలని, పంటపొలాల్లో, కంకినై 'కాకతీయం' నాట్యమాడాలని
నువ్వు నిండుగా నవ్వితే చూడాలని, నూరు కాలాలు నీతో పాటు నేను పచ్చగా వుండాలని,
నా శ్వాస ఆగక ముందే నీ శ్వాసనై పోవాలని ఆరాటమెందుకో ?

- డా॥ రూప్ కుమార్ డబ్బీకార్, 91778 57389

నడక ముఖ్యం

ఆశలసంచిని భుజానేసుకొని
నా స్వప్నపు మజిలీ మిగిల్చే
తీయని జ్ఞాపకాలను ప్రోది చేసుకోవడానికి
గుప్పెడంత ఆత్మవిశ్వాసంతో
గుండె నిండా ధైర్యంతో
నేను అలాగే నడుస్తాను
దారిలో నాకు
విమర్శల రాళ్ళు ఎదురుకావచ్చు
కష్టాల ముళ్ళూ గుచ్చుకోవచ్చు
అయితేనేం! చిరునవ్వుతో
వాటిని ఓ పక్కకునెట్టేసి
అలాగే ముందుకెళతాను
ప్రయాణంలో నన్ను
కొన్ని శిశిరాలు పలకరిస్తాయి



కొన్ని వసంతాలు పలకరిస్తాయి
అయినా అవి సహజమని
అలాగే ముందుకెళతాను
నువ్వన్నది నిజమే కావచ్చు
నిత్యప్రయాణం అలసటకు
సోపానమని
ఐనా నా ప్రయాణపు
ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నవాణ్ణి
నాకు అలసటెక్కడిది
లిప్తపాటు ఎదురుదెబ్బలకో
చేదు గుళికలు మిగిల్చే ఓటమికో
భయపడి ఆగిపోవడం తప్పు
వెనక్కి వెళ్లడం ఇంకా తప్పు
నడవడం ముఖ్యం
ముందుకు వెళ్ళడం ముఖ్యం

- ఎన్.నరేశ్ చారి, 9791334516

భారత్‌లోనే పెండ్లిండ్లు చేసుకోవాలి..

- పీఎం మోడీ పిలుపు..
- విదేశాల్లో పెళ్లి చేసుకోవడం సరైందని కాదని వెల్లడి



న్యూఢిల్లీ: విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్స్‌పై మరోసారి ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడారు. విదేశాల్లో పెళిండ్లిండ్లు చేసుకోవడంపై ఆదివారం అసంతృప్తి వ్యక్తం చేశారు. దేశ సంపద దేశంలోనే ఉండేలా 'వెడ్ ఇన్ ఇండియా'ని ప్రోత్సహించాని ప్రజల్ని ఆయన కోరారు. గుజరాత్‌లోని అమ్రేలి నగరంలో ఖోడల్‌ధామ్ ట్రస్ట్ క్యాన్సర్ హాస్పిటల్ శంకుస్థాపన కార్యక్రమంలో వాస్తవంగా ప్రసంగించిన ప్రధాని, దేశీయ పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో సహాయం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. క్యాన్సర్ చికిత్సలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని.. సరసమైన ధరలకు మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఇదిలా ఉంటే గతంలో మన్ కీ బాత్ కార్యక్రమంలో డెస్టినేషన్ వెడ్డింగ్స్ బదులుగా భారత్ లోనే పెళ్లిళ్లు చేసుకోవాలని సంపన్నులను ప్రధాని మోడీ కోరారు. తాజాగా శ్రీ ఖోడల్‌ధామ్ ట్రస్ట్-కాగావాడ్ నిర్వహిస్తున్న లెయువా పాటిదార్ కమ్యూనిటీ సభ్యులను ఉద్దేశిస్తూ మాట్లాడిన ప్రధాని మోడీ.. " విదేశాల్లో వివాహాలు చేసుకోవడం సరైనదేనా..? వివాహం మన దేశంలో ఎందుకు జరగవు..? భారత సంపద ఎంత బయటకు వెళ్తుంది..? విదేశాల్లో పెండ్లిండ్లు చేసుకోవాలనే వ్యాధి మీ సంఘంలోకి రాకుండా మీరు మంచి వాతావరణాన్ని సృష్టించాలి. మా ఖోడల్ (ఆ వర్గం పూజించే దేవత) పాదాల వద్ద వివాహం ఎందుకు జరగకూడదు.? నేను 'వెడ్ ఇన్ ఇండియా' అంటాను, మేడ్ ఇన్ ఇండియా, మ్యారీ ఇన్ ఇండియా లాగా" అని అన్నారు. సాధ్యమైనంత వరకు ముందుగా మీ దేశంలో పర్యటించండి. మీరు ప్రయాణించాలనుకుంటే దేశంలో తిరగాలని, మీ దేశంలో పర్యాటకాన్ని ప్రోత్సహించాలని ప్రధాని పిలుపునిచ్చారు.

రామ మందిర వేడుక వేళ..

- 100కి పైగా సోషల్ మీడియా అకౌంట్లను బ్లాక్ చేసిన కేంద్రం..



అయోధ్య: రామ మందిర వేడుకకు యావత్ దేశం సిద్ధమైంది. సోమవారం జరిగే కార్యక్రమం కోసం ప్రజలంతా ఆతతతో ఎదురుచూస్తున్నారు. ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా, 7000 మందికి పైగా అతిథులు హాజరవుతున్న ఈ కార్యక్రమానికి యూపీ సర్కార్‌తో పాటు కేంద్ర భద్రత ఏజెన్సీలు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశాయి. ఇదిలా ఉంటే కొన్ని ఉగ్రవాద సంస్థల నుంచి వస్తున్న బెదిరింపుల నేపథ్యంలో భద్రతా ఎజెన్సీలు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఏఐ కెమెరాలతో భద్రతను పటిష్టం చేశారు. ఇదిలా ఉంటే రామ మందిర వేడుక వేళ విష ప్రచారం చేసేందుకు పాకిస్తాన్‌కి చెందిన సోషల్ మీడియా అకౌంట్లు ప్లాన్ చేస్తున్నాయని కేంద్రహోం శాఖ ఇటీవల పేర్కొంది. మత సామరస్యం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలను లేదా అనుమానాస్పద కార్యకలాపాలను పర్యవేక్షించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పోలీసులను కేంద్రం కోరింది. ఈ నేపథ్యంలోనే 100 సోషల్ మీడియా ఖాతాలను కేంద్రం బ్లాక్ చేసింది. హోం మంత్రిత్వ శాఖ, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ, ఇంటెలిజెన్స్ బ్యూరో యొక్క ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ అధికారులతో కూడిన సైబర్ నిపుణుల బందాన్ని ఇప్పటికే అయోధ్యకు పంపింది. శ్రీరామ మందిరంపై ఏవైనా నకిలీ/డీప్‌ఫేక్ వీడియోలు ఉంటే వెంటనే తీసివేయాలి మరియు అలాంటి కేసులును కేంద్ర హోంమంత్రి శాఖ, నార్త్ బ్లాక్ కంట్రోల్ రూమ్‌కి నివేదించనున్నారు. తప్పుడు కంటెంట్ వ్యాప్తి చేస్తున్న ఇన్‌స్టాగ్రామ్, ఫేస్ బుక్, యూట్యూబ్, ఎక్స్(ట్విట్టర్) లకు సంబంధించిన 100 సోషల్ మీడియా ఖాతాలను బ్లాక్ చేసింది.

జేఈఈ మెయిన్ పేపర్ 2 అడ్మిట్ కార్డులు విడుదల.. డౌన్‌లోడ్ ఇలా..

న్యూఢిల్లీ : జేఈఈ మెయిన్ సెషన్ -1 పరీక్షలకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(NTA) సర్వం సిద్ధం చేసింది. ఇప్పటికే అడ్వాన్స్ సిటీ ఇంటిమేషన్ స్లిప్పులను విడుదల చేసిన అధికారులు.. తాజాగా పేపర్-2 పరీక్షకు అడ్మిట్ కార్డుల్ని (JEE Main Admit Cards) విడుదల చేశారు. బీఆర్క్, బీ ప్లానింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ అడ్మిట్ కార్డుల్ని ఎన్‌టీఏ అధికారిక వెబ్‌సైట్ https://jeemain.nta.ac.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ, సెక్యూరిటీ పిన్ ఎంటర్ చేసి సబ్‌మిట్ చేయడం ద్వారా అడ్మిట్‌కార్డుల్ని పొందొచ్చు. పేపర్ -1కు సంబంధించిన అడ్మిట్ కార్డులు ఇంకా విడుదల కావాల్సి ఉంది. దేశవ్యాప్తంగా జనవరి 24, 27, 29, 30, 31, ఫిబ్రవరి 1 తేదీల్లో జేఈఈ మెయిన్(JEE Main) తొలి విడత పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. గతేడాది కన్నా ఈసారి రికార్డు స్థాయిలో దరఖాస్తులు వచ్చాయి. దేశంలో దాదాపు 12.30లక్షల మందికి పైగా విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. వీరిలో తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపు 2.5లక్షల మందికి పైగా ఉన్నారు. దేశంలోని ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు జేఈఈ మెయిన్ ర్యాంకులనే ప్రామాణికంగా తీసుకుంటారు

ఐఐఎంబీ ఫ్యాకల్టీ నియామకాల్లో ఎస్‌టీలకు మొండి చేయి

బెంగళూరు : ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ బెంగళూరు (ఐఐఎంబీ) ఫ్యాకల్టీ సభ్యుల నియామకాల్లో ఎస్‌టీ అభ్యర్థులకు మొండి చేయి ఎదురవుతుంది. 2021 జనవరి నుంచి 2023 జూన్ వరకూ ఎస్‌టి కేటగిరిల కోసం ప్రత్యేక డ్రైవ్‌లను నిర్వహించినా ఈ విభాగం నుంచి ఒక్క అభ్యర్థిని కూడా ఫ్యాకల్టీగా నియమించలేదు. ఈ వివరాలను ఒక ఆర్‌టిఐ దరఖాస్తుకు ఇచ్చిన సమాధానంలో ఐఐఎంబీ వెల్లడించింది. పైన పేర్కొన్న కాల వ్యవధిలో జనరల్ కేటగిరి నుంచి 585 మంది అభ్యర్థులు, ఎస్‌సి కేటగిరి నుంచి 125, ఎస్‌టీ నుంచి 39 మంది అభ్యర్థులు ఉద్యోగాల కోసం ధరఖాస్తు చేసుకున్నారు. వీరిలో జనరల్ కేటగిరిలో 23 మందికి ఐఐఎంబి అవకాశం ఇవ్వగా 17 మంది ఉద్యోగాల్లో చేరారు. ఎస్‌సీ కేటగిరిలో ఇద్దరికి అవకాశం ఇవ్వగా ఇద్దరూ ఉద్యోగాల్లో చేరారు. ఎస్‌టి నుంచి ఒక్కరి కూడా ఐఐఎంబీ అవకాశం ఇవ్వలేదు. అలాగే, ఓబీసీ నుంచి 223 మంది దరఖాస్తు చేసుకోగా వీరిలో ఎనిమిది మందికి ఐఐఎంబి ఫ్యాకల్టీగా ఉద్యోగాలు కల్పించింది. అదేవిధంగా వికలాంగుల కేటగిరిలో 22 మంది, ఆర్థికంగా బలహీన విభాగాలు (ఈడబ్ల్యూఎస్) నుంచి 23 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నా ఎవ్వరికీ అవకాశం ఇవ్వలేదు. ప్రస్తుతం ఐఐఎంబిలో ఓబీసీ కేటగిరి నుంచి 10 మంది, ఎస్‌సీ నుంచి ఐదుగురు, ఎస్‌టీ నుంచి ఒక్కరు ఫ్యాకల్టీగా పని చేస్తున్నారు.

ఎయిమ్స్‌లో సోమవారం వైద్య సేవలు యథాతథం..

- హాఫ్ డే సెలవుపై వెనక్కు తగ్గిన యాజమాన్యం..!

న్యూఢిల్లీ: అయోధ్యలో రామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం ప్రకటించిన హాఫ్ డే సెలవు నిర్ణయం నుంచి ఢిల్లీలోని ఎయిమ్స్ వెనక్కు తగ్గింది. వైద్యుల అపాయింట్‌మెంట్లు తీసుకున్న రోగుల కోసం ఔట్ పేషంట్ విభాగం సోమవారం అంతా యథాతథంగా పని చేస్తుందని ఆదివారం జారీ చేసిన ఓ సర్క్యులర్‌లో తెలిపింది. రోగులకు అసౌకర్యాన్ని నివారించేందుకు ఔట్ పేషంట్ విభాగం సేవలు అందించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. దీంతోపాటు ఆల్ క్రిటికల్ క్లినికల్ కేర్ సర్వీసులు యథాతథంగా కొనసాగుతాయని వివరించింది. ఇంతకుముందు రామ మందిర ప్రాణ ప్రతిష్ట కోసం దవాఖానను సోమవారం మధ్యాహ్నం 2.30 గంటల వరకూ మూసి ఉంచుతామని ఎయిమ్స్ శనివారం ప్రకటించింది. దీనిపై శివసేన ఉద్ధవ్ బాల్ ఠాక్రే వర్గం నేత ప్రియాంక చతుర్వేది సహా పలువురు విపక్ష నేతలు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. ఎయిమ్స్ నిర్ణయాన్ని తప్పు బట్టారు. దీంతో ఎయిమ్స్ యాజమాన్యం తన నిర్ణయం మార్చుకున్నట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉంటే భువనేశ్వర్ ఎయిమ్స్ మాత్రం సోమవారం హాఫ్ డే సెలవు ప్రకటించింది.



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కమ్యూనిస్టు మహోపాధ్యాయుల్లో ఒకరైన విఐ లెనిన్ శత వర్ధంతి దేశవ్యాప్తంగా ఘనంగా జరిగింది. ఆదివారం ఢిల్లీలో సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరితో పాటు పార్టీ నేతలు, కార్యకర్తలు విఐ లెనిన్‌కు ఘన నివాళులర్పించారు.

పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో లెనిన్ విగ్రహానికి సీపీఐ(ఎం) నేత, లెఫ్ట్ ఫ్రంట్ ఛైర్మెన్ బిమన్ బసు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎండీ సలీం, పొలిట్ బ్యూరో సభ్యులు సూర్యకాంత్ మి

లెనిన్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా బిమన్ బసు మాట్లాడుతూ లెనిన్ జీవిత చరిత్రను వివరించారు.

త్రిపుర అగర్తలలోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జితిన్ చౌదరి సహా పార్టీ నేతలు లెనిన్ చిత్ర పటానికి పూలతో నివాళులర్పించారు.

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో లెనిన్ వర్ధంతి నిర్వహించారు. తమిళనాడులోని చెన్నైలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.బాలకృష్ణన్‌తో సహా పార్టీ నేతలు నివాళులు అర్పించారు.

కేరళ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానాతో సహా వివిధ రాష్ట్రాల్లో విఐ లెనిన్ శత వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

రష్యా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన మాస్కోలో ర్యాలీ



మాస్కో: ఇరవయ్యో శతాబ్ధిలో ప్రపంచ గతినే మార్చివేసిన అక్టోబర్ మహా విప్లవ సారధి విఐ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా రాజధాని మాస్కోలో రష్యన్ కమ్యూనిస్టు పార్టీ ఆయనకు ఘనంగా నివాళులర్పించింది. రష్యా విప్లవ వారసత్వానికి భిన్నంగా నడుస్తున్న పుతిన్ ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి కార్యక్రమం చేపట్టకున్నా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన రష్యా అంతటా సభలు, సమావేశాలు నిర్వహించారు. రెడ్ స్క్వేర్‌లో వందలాది మందితో ర్యాలీ నిర్వహించారు. లెనినిజం అజేయం అని నినదించారు. పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థ ఉన్నంతవరకు లెనినిం ప్రాధాన్యత కలిగివుంటుందని ర్యాలీలో పాల్గొన్న రష్యన్ సెనేటర్ ఒకరు పేర్కొన్నారు. లెనిన్ గురించి మరచిపోయేలా చేయాలని పాలకులు ఎంతగా యత్నిస్తున్నప్పటికీ, ఆ మహనీయుని ప్రభావం మరో వందేళ్లయినా చెక్కు చెదరదని పలువురు రష్యన్లు పేర్కొన్నారు.

స్కూల్‌లో బాలికలపై హెడ్‌మాస్టార్ అఘాయిత్యం



భువనేశ్వర్: స్కూల్‌లో చదువుతున్న ఇద్దరు బాలికలపై హెడ్‌మాస్టార్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటన తర్వాత బాలికలు స్కూలుకు వెళ్లేందుకు నిరాకరించారు. తల్లిదండ్రులు నిలదీయగా జరిగిన దారుణం గురించి చెప్పారు. పేరెంట్స్ ఫిర్యాదుతో ఆ హెడ్‌మాస్టార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఒడిశాలోని కేంద్రపారా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఈ నెల 16న ప్రయివేట్ స్కూల్‌కు చెందిన ప్రధానోపాధ్యాయుడు ఆరు, ఏడు తరగతులు చదువుతున్న ఇద్దరు బాలికలపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీంతో ఆ మరునాడు స్కూల్‌కు వెళ్లేందుకు బాధిత బాలికలు నిరాకరించారు. ఏం జరిగిందని తల్లిదండ్రులు ఒత్తిడి చేయగా ఈ విషయం చెప్పారు. దీంతో బాలికల పేరెంట్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, పోలీసులు ఈ సంఘటనపై స్పందించారు. నిందితుడైన 45 ఏళ్ల హెడ్‌మాస్టార్‌ను అరెస్ట్ చేశారు.

పోక్సో చట్టంతో సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆ ప్రైవేట్ స్కూల్ ఉదయం 6.30 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు పని చేస్తుందని పోలీసులు తెలిపారు. అనంతరం కొందరు విద్యార్థులు ట్యూషన్ కోసం స్కూల్‌లో ఉంటారని చెప్పారు. ఈ నేపథ్యంలో స్కూల్ తర్వాత ఇద్దరు బాలికలపై ప్రధానోపాధ్యాయుడు లైంగిక దాడికి పాల్పడినట్టు పోలీసులు వెల్లడించారు.

'నేను ఎవరో వదిలిన బాణాన్ని కాదు.. స్వేచ్ఛగా పనిచేస్తా'

23 నుంచి జిల్లాల్లో పర్యటిస్తా : వైఎస్ షర్మిల



అమరావతి : ఈ నెల 23 నుంచి జిల్లాల్లో పర్యటించనున్నట్టు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల తెలిపారు. విజయవాడలోని రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. రోజుకు మూడు జిల్లాల్లో పర్యటించి నేతలు, కార్యకర్తలతో సమావేశం కానున్నట్టు చెప్పారు. ఈ నెల 24న రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణికం ఠాగూర్ విజయవాడ వస్తారని.. ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేసే ఆశావహ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు తీసుకుంటారని చెప్పారు. కాంగ్రెస్ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని తెలిపారు. 'రాజశేఖర్‌రెడ్డి చివరి కోరిక రాహుల్ గాంధీ ప్రధాని కావడం... ఆ మాట కోసం పనిచేస్తున్నా. తెలంగాణలో ఓ నియంతను గద్దె దించాం. నా పాదయాత్ర ద్వారా తెలంగాణలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు బయటపడింది. నేను ఎవరో వదిలిన బాణాన్ని కాదు.. నా లక్ష్యం నాకుంది. ప్రజల శ్రేయస్సు కోసమే పార్టీని విలీనం చేశా. ఏపీ నాకు పుట్టినిల్లు.. స్వేచ్ఛగా పనిచేస్తా. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 175 అసెంబ్లీ, అన్ని పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తుంది' అని తెలిపారు.


వింటారో లేదో సీఎం తేల్చుకోవాలి

- అంగన్‌వాడీల సమ్మె న్యాయ సమ్మతమైంది : సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు



అమరావతి : అంగన్‌వాడీల సమస్యలు వింటారో లేదో సీఎం జగన్ తేల్చుకోవాలని, వారి పోరాటం న్యాయ సమ్మతమైందని, ఇప్పటికైనా పరిష్కరించకపోతే ప్రభుత్వాన్ని ఉంచాలో లేదో అంగన్‌వాడీలే తేలుస్తారని సీపీఐ(ఎం) ఏపీ కార్యదర్శి వి శ్రీనివాసరావు హెచ్చరించారు. అంగన్‌వాడీల నిరవధిక నిరాహార దీక్షలు ఐదోరోజుకు చేరిన నేపథ్యంలో వామపక్షాల ఆధ్వర్యాన ఆదివారం ఉదయం విజయవాడలో దీక్షా శిబిరం వరకూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మహిళా శక్తికి మించింది మరొకటి లేదని తెలిపారు. సమస్యలు పరిష్కరించకుండా వారిని నిరాహార దీక్ష చేసే వరకూ తీసుకెళ్లిన సీఎం.. అంగన్‌వాడీల సమస్యలు విని పరిష్కరిస్తారో లేదో తేల్చుకోవాలన్నారు. వారితో పెట్టుకున్న ప్రభుత్వాలేవీ ఇంతవరకు నిలబడిన దాఖలాలు లేవని ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలని అన్నారు. అంగన్‌వాడీలు సోమవారం తలపెట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

అసోంలో కాంగ్రెస్ కార్యకర్తలపై బీజేపీ కార్యకర్తలు మరోసారి దాడి..



డిస్పూర్: కాంగ్రెస్ అగ్రనేత చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర అసోంలో కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఈ యాత్రలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాగా.. ఈ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలపై బీజేపీ కార్యకర్తలు మరోసారి దాడి చేశారంటూ ఆరోపిస్తున్నారు. కాగా.. శనివారం కూడా బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారు. ఆ దాడిని కాంగ్రెస్ ఖండించింది. అధికార పార్టీ బీజేపీ.. దేశ ప్రజలకు ఇచ్చిన ప్రతి హక్కును 'అణచివేస్తోందని' ఆరోపించింది.

రాజ్యాంగాన్ని కూల్చివేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తలను, నాయకులను బెదిరించే ఇలాంటి వ్యూహాలకు కాంగ్రెస్ భయపడబోదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె. సి.వేణుగోపాల్ ఈ దాడికి సంబంధించిన వీడియోను షేర్ చేస్తూ, "అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రి హిమంత 'భారత్ జోడో న్యాయ యాత్ర'కి ఎంత భయపడుతున్నారో ఇంతకంటే రుజువు ఏమి కావాలి? చూడండి, వారి గూండాలు మన కాంగ్రెస్ పోస్టర్లను చించి వాహనాలను ధ్వంసం చేస్తున్నారు. అని సోషల్ మీడియాలో తెలిపారు.

యాత్ర విస్తత ప్రభావం కారణంగా హిమంత బిశ్వశర్మ చాలా కలత చెందాడు.

అతను ఏ స్థాయికి దిగజారాడు చూడండని ఆరోపించారు. భారత్ జోడో న్యాయ్ యాత్రకు వస్తున్న భారీ ఆదరణతో బీజేపీ ఉలిక్కిపడుతుందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అసోంలోని లఖింపూర్‌లో కాంగ్రెస్ పార్టీ వాహనాలను ధ్వంసం చేయడం, యాత్ర పోస్టర్లు చింపివేయడం.. ఇది బీజేపీ ఆగ్రహాన్ని తెలియజేస్తోందని తెలిపారు. ఈ క్రమంలో.. లఖింపూర్ హింసాత్మక ఘటనపై కాంగ్రెస్ పార్టీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

కాగా.. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర అసోంలో నాల్గవ రోజు కొనసాగుతోంది. ఈ రోజు అరుణాచల్ ప్రదేశ్‌లోకి ఈ యాత్ర ప్రవేశించనుంది.



సమాజంలో విద్వేష వ్యాప్తికి ఆరెస్సెస్, బీజేపీ కుట్ర : రాహుల్ గాంధీ

డిస్పూర్(అస్సాం): మతం, కులం, భాష ఆధారంగా ప్రజలు ఒకరితో ఒకరు విభేదించేలా ఆరెస్సెస్, బీజేపీ సమాజంలో విద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రజల మధ్య విభేదాలు సష్టించి వారి సంపదను తమ గుప్పిట్లోకి తీసుకోవడమే కాషాయ నేతల ఉద్దేశమని అన్నారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా రాహుల్ ఆదివారం అసోం-అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దు ప్రాంతం రాజ్‌ఘడ్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. భారత్ జోడో యాత్రలో యువత నిరుద్యోగం గురించి కలత చెందుతూ ఫిర్యాదు చేశారని, ఇక రైతులు తమ పంటలకు సరైన ధర రావడం లేదని ఆవేదన చెందారని అన్నారు. ఇప్పుడు మీ గళం మరోసారి వినేందుకు భారత్ జోడో న్యాయ్ యాత్రతో మళ్లీ ప్రజల ముందుకు వచ్చానని చెప్పారు. యువత స్కూల్, కాలేజ్ విద్య కోసం రూ లక్షలు వెచ్చించినా ఉద్యోగం రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నోట్ల రద్దు, జీఎస్టీ కారణంగా చిరు వ్యాపారులు దెబ్బతిన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం కొద్దిమంది పారిశ్రామికవేత్తల బాగు కోసం పనిచేస్తోందని మండిపడ్డారు. దేశంలో అత్యంత అవినీతిపరుడైన సీఎం హిమంత బిశ్వ శర్మేనని అసోం సీఎంపై విరుచుకుపడ్డారు. తమ యాత్ర రాహుల్ గాంధీ ప్రయాణం కాదని, ఇది అసోం ప్రజల ప్రయాణమని అన్నారు.

మా విజయంలో కేటీఆర్ ముద్ర

- వ్యక్తిగత ఆరోపణలు మాని హామీలపై దృష్టి పెట్టండి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సీట్లకు గాను ఏడింటిని గెలిచామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద చెప్పారు. మంత్రిగా కేటీఆర్ హైదరాబాద్ అభివృద్ధికి చేసిన కృషి కారణంగానే ఇది సాధ్యమైందన్నారు. తమ విజయంలో కేటీఆర్ పాత్ర ఎంతగానో ఉందని చెప్పారు. ఆదివారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో వివేకానంద విలేకర్లతో మాట్లాడుతూ మల్కాజిగిరి ఎంపీగా ఇప్పటి సీఎం రేవంత్ చేసిందేమి లేదని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల గురించి అడిగితే సమాధానం చెప్పటం మాని రేవంత్ బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. వ్యక్తిగత ఆరోపణలు మాని ప్రజలకిచ్చిన హామీలపై దష్టి సారించాలని ఆయన సీఎంకు సూచించారు. విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల తర్వాత

కాంగ్రెస్ పరిస్థితి ఏంటో?

మాజీ మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలోని అనేక రాష్ట్ర ప్రభుత్వాలను ప్రధాని మోడీ కూలగొట్టారని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో పార్లమెంటు ఎన్నికల తర్వాత ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వ పరిస్థితి ఏమవుతుందో అంటూ ఆయన ఎద్దేవా చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మల్లారెడ్డి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పెద్ద దరిద్రపు పార్టీ అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఆ పార్టీ నేతలు అసెంబ్లీ ఎన్నికల్లో గెలవగానే ఎగిరెగిరి పడుతున్నారని విమర్శించారు. వాళ్లకు ముందుంది మసళ్ల పండుగంటూ హెచ్చరించారు.

ఏప్రిల్ మొదటివారంలో

లోక్‌సభ ఎన్నికలు జరిగే అవకాశం

- బీఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్టే
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల్లో ఏప్రిల్ మొదటి వారంలో లోక్‌సభ ఎన్నికలు జరిగే అవకాశముందనీ, శ్రేణులంతా ఆ ఎన్నికలకు సన్నద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్టేనన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు నాయకులు కొండావిశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. వారికి కిషన్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ ఉందన్నారు. మూడోసారీ మోడీనే ప్రధాని అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. తొమ్మిదేండ్ల మోడీ పాలనలో రూపాయి అవినీతికి కూడా ఆస్కారమివ్వలేదనీ, ప్రపంచంలోనే భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారంటీలపై స్పష్టత లేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులతో నేడు రాష్ట్రంలో ఉద్యోగులకు అప్పులివ్వలేని పరిస్థితి తలెత్తిందన్నారు.

ఆఫ్ఘన్‌లో కుప్పకూలిన రష్యా ప్రైవేట్ జెట్

- ఆరుగురి మృతి

కాబూల్ : ఆరుగురుతో ప్రయాణిస్తున్న రష్యాకు చెందిన ఒక ప్రైవేట్ జెట్ ఆఫ్ఘనిస్థాన్‌లో కుప్పకూలిపోయింది. విమానంలో ఉన్న ఆరుగురు కూడా మరణించి ఉంటారని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రమాదం శనివారం బదఖ్‌స్థాన్ రాష్ట్రంలోని జెబాక్ జిల్లాలో మారుమూల పర్వత ప్రాంతంలో జరిగిందని అధికారులు ఆదివారం తెలిపారు. విమాన ప్రమాదం వార్తను బదఖ్‌స్థాన్ రాష్ట్ర పోలీస్ చీఫ్ కూడా ధృవీకరించారు. మాస్కోలోని రష్యా పౌరవిమానయాన అధికారుల వివరాలు ప్రకారం ఈ విమానం భారత్‌లోని గయ నుంచి ఉజ్బెకిస్థాన్‌లోని తాష్కెంట్‌కు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ విమానంలో నలుగురు సిబ్బంది, ఇద్దరు ప్రయాణీకులు ఉన్నారు. కాబూల్‌లోని రష్యా రాయబార కార్యాలయం ఈ ప్రమాదంపై వివరాలు సేకరిస్తుందని అధికారులు తెలిపారు.

ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతిపై కార్యాచరణ రూపొందించండి

- సీఎం రేవంత్‌రెడ్డికి జూలకంటి లేఖ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన జాబ్ క్యాలెండర్ హామీ ప్రకారం ఆరు మాసాలలోపు రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతికి (నెలకు నాలుగువేలు) అవసరమైన కార్యాచరణ రూపొందించాలని సీపీఐ(ఎం) మాజీ శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఈమేరకు ఆదివారం సీఎం రేవంత్‌కు ఆయన లేఖ రాశారు. రాష్ట్రంలో లక్షలాది నిరుద్యోగ యువకులు ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకుని ఇంత కాలం వేచి చూస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సకాలంలో ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడం వల్ల వయోపరిమితి దాటి ఒక తరం యువత ఉద్యోగాలు పొందే అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. వారు శాశ్వత నిరుద్యోగులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వైద్య రంగాల్లో కలిపి దాదాపుగా 40వేల పోస్టులు ఖాళీలున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు, యూనివర్సిటీల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ఆస్పత్రుల్లో పోస్టులు ఖాళీ ఉండటం వల్ల ఈ రంగాలు తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడ్డాయని తెలిపారు.పేద, మధ్య తరగతి, ప్రజలకు కనీస సౌకర్యాలు అందక చాలా ఇబ్బందులకు గురౌతున్నారని పేర్కొన్నారు.టీఎస్పీఎస్సీలో గతంలో జరిగిన అవకతవకల మూలంగా గ్రూపు-2కు గతంలో నిర్వహించిన పరీక్షలు రద్దు చేశారని తెలిపారు. తిరిగి వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలని కోరారు.గ్రూపు-3కి నిర్వహించిన పరీక్షా ఫలితాలను, గ్రూపు-4 పోస్టులకు కూడా నోటిఫికేషన్ విడుదల చేయాలని పేర్కొన్నారు. హామీమేరకు జాబ్ క్యాలెండర్ రూపొందించి కాలపరిమితిలో భర్తీ చేయాలని కోరారు.

మోడల్ స్కూల్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రమోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్ఎంఎస్‌టీఎఫ్) ప్రచురించిన 2024 క్యాలెండర్‌ను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆదివారంహైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్ష కార్యదర్శులు బి.కొండయ్య, డా.యస్.మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావారవి,కోశాధికారి లక్ష్మారెడ్డి, పి.క్రాంతి కుమార్,డా.రంజిత్, విజయేందర్,వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్స్ ఎడిటర్ మాణిక్ రెడ్డి, తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర కన్వీనర్ రాధే శ్యామ్ లు పాల్గొన్నారు.

ఎస్ఎల్టీఏ రాష్ట్ర అధ్యక్షులుగా చక్రవర్తుల శ్రీనివాస్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ) రాష్ట్ర అధ్యక్షులుగా చక్రవర్తుల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయం సమావేశ మందిరంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర నాయకులతో పాటు 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రెం గౌరీ శంకర్ రావు ప్రధాన కార్యదర్శి నివేదిక చదివి వినిపించారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ పదవీ కాలం ముగిసినందున 2023-25 రెండేండ్లకుగానూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా చక్రవర్తుల శ్రీనివాస్‌తో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కర్రెం గౌరీ శంకర్ రావు, రాష్ట్ర సహ అధ్యక్షులుగాషేక్ హాజీ నూరానీ, సత్యనారాయణ కాంబ్లీ, కోశాధికారిగా జగదీశ్వర్‌జీ, సంయుక్త కార్యదర్శిగా మరిపల్లి రమేశ్‌లతో పాటు గౌరవాధ్యక్షులుగా చౌడవరం చంద్రమోహన్, పెండ్యాల బ్రహ్మయ్య, గౌరవ సలహాదారులుగా సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా జీవీవీ ప్రసాద్, ఎన్.వీ.శ్రీదేవి, రాఘవేంద్ర ధోత్రీ, మహ్మద్ హామీద్, బొల్లం కుమారస్వామి, ముడుంబ ప్రవీణ్ లను ఎన్నుకున్నారు.

16న దేశవ్యాప్త సమ్మెలో సీపీఎస్‌యూ కార్మికులు పాల్గొనాలి : పాలడుగు భాస్కర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేయడాన్ని ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలనీ, ఫిబ్రవరి 16న కార్మిక-రైతు-వ్యవసాయ కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను సీపీఎస్‌యూ కార్మికులు, ఉద్యోగులు జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లో సీపీఎస్‌యూ రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ రంగ సంస్థల వాటాల విక్రయంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థ భూములను మోడీ సర్కారు అమ్మకాలకు పెట్టడం అన్యాయమన్నారు. తొమ్మిదేండ్ల పాలనలో ప్రభుత్వ రంగ సంస్థల విధ్వంసానికి పూనుకున్నదని విమర్శించారు. ఈ సదస్సులో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, సీపీఎస్‌యూ నాయకులు జె.రాఘవరావు, ఎ.భాస్కర్‌రావు, యాదగిరి, టి.సత్తయ్య, శ్రీధర్, సుందర్‌రాజన్, నర్సింగ్‌రావు, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రావతరణకు శుభాకాంక్షలు.. మణిపూర్ పర్యటనకు మాత్రం నో

- ప్రధాని మోడీపై కాంగ్రెస్ ఆగ్రహం

ఇంఫాల్ : ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో చెలరేగిన జాతిహింస అల్లర్ల విషయంలో ప్రధాని మోడీ తీరుపై కాంగ్రెస్ మరోసారి ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఆదివారం (జనవరి 21) రోజు మణిపూర్ రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్ర ప్రజలకు మోడీ శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపే ప్రధానికి రాష్ట్రంలో పర్యటించటానికి మాత్రం సమయం లేదనీ, పర్యటించటం తప్పనిసరి అని కూడా ఆలోచించలేదని ఆరోపించింది. మణిపూర్‌లో హింస కొనసాగుతున్నదనీ, సామాజిక సామరస్యం దెబ్బతిన్నదని కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జైరాం రమేశ్ అన్నారు. ఈ విషయంలో ప్రధాని మౌనంగా ఉన్నారనీ, రాష్ట్రంలోని రాజకీయ నాయకులు, పార్టీలతో సమావేశం కావటాన్ని నిరాకరిస్తున్నారని ఆరోపించారు. మణిపూర్ రాష్ట్రావతరణ దినోత్సవంనాడు ప్రధాని ట్వీట్ చేశారు కానీ రాష్ట్రంలో పర్యటించాలన్న సమయం, ఆలోచన ఆయనకు లేదని ఆయన ట్వీట్ చేశారు. గతేడాది మే 3 నుంచి మణిపూర్ తీవ్ర బాధను అనుభవిస్తున్నదని స్పష్టం చేశారు.

ఢిల్లీ లిక్కర్ కేసులో సంజయ్ సింగ్, మనీశ్ సిసోడియాలకు

- జ్యుడిషియల్ కస్టడీ పొడగింపు

న్యూఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఆప్ నాయకులు సంజయ్ సింగ్, మనీశ్ సిసోడియాల జ్యుడీషియల్ కస్టడీ వచ్చే నెల 3 వరకు పొడగిస్తూ ఢిల్లీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అలాగే, సంజయ్ సింగ్‌కు సన్నిహితుడు, ఈ కేసులో నిందితుడిగా ఉన్న సర్వేశ్ మిశ్రా బెయిల్ పిటిషన్‌పై తన ఆదేశాలను న్యాయస్థానం రిజర్వ్‌లో పెట్టింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో సంజయ్ సింగ్‌ను ఈడీ గతేడాది అక్టోబర్ 4న అరెస్టు చేసి ఆయన ఇంటిలో సోదాలు నిర్వహించింది. అలాగే, మనీశ్ సిసోడియాను ఈడీ గతేడాది ఫిబ్రవరి 26న అరెస్టు చేసిన విషయం విదితమే.

విగ్రహాల రాజకీయం...!

251 మీటర్ల భారీ రామ విగ్రహం ఏమైంది?

- సాధువులు, సంతుల విగ్రహాలకూ దిక్కు లేదు
- దుమ్మూ ధూళిలో పడివున్న వాజ్‌పేయి విగ్రహం



లక్నో : బీజేపీ మందిర రాజకీయాలు అందరికీ తెలిసినవే. అయితే కొందరికి మాత్రమే తెలిసిన విషయం ఒకటుంది. 2017 మార్చిలో ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో విగ్రహావిష్కరణ కార్యక్రమాలు ఊపందుకున్నాయి. అయితే అయోధ్యలో రామ మందిర నిర్మాణం నేపథ్యంలో అవన్నీ మరుగున పడ్డాయి.

పర్యాటక అభివృద్ధి కోసం 'నవ్య అయోధ్య' పథకంలో భాగంగా సరయూ నది ఒడ్డున రాముని భారీ విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని ఆదిత్యనాథ్ ప్రకటించారు. దీనిపై మీడియాలో కథనాలు వెల్లువెత్తాయి కూడా. 2018 నవంబర్ 24న విగ్రహ నమూనా ఖరారైంది. దానిని ప్రదర్శించడం కూడా జరిగింది. ప్రపంచంలోనే అతి పొడవైన 251 మీటర్ల ఎత్తయిన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారని, ఒక గొడుగును కూడా అమరుస్తారని వార్తలు వచ్చాయి. గుజరాత్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్, చైనాలోని గౌతమ బుద్ధుడి విగ్రహాల కంటే కూడా ఇది పొడవైనదని ప్రచారం జరిగింది. విగ్రహం అడుగున ఓ పెద్ద మ్యూజియంను ఏర్పాటు చేస్తారని, అనేక పర్యాటక కేంద్రాలతో దీనిని అనుసంధానం చేసి ప్రజలు సులభంగా చేరుకునేలా చర్యలు చేపడతారని కూడా చెప్పారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వ ఖజానా నుండి రూ.250 కోట్లు ఖర్చు చేస్తారని వార్తలు వచ్చాయి. ఇదంతా న్యాయస్థానంలో అయోధ్య వివాదం నడుస్తున్న సమయంలో జరిగిన పరిణామం. రామ మందిర నిర్మాణాన్ని కోరుకుంటున్న బీజేపీ కార్యకర్తల దృష్టిని మరలించడానికే ఈ ప్రాజెక్టును తెర పైకి తెచ్చారని వార్తలు వచ్చాయి.

సాధువులను సంతృప్తి పరచేందుకే...

మందిర నిర్మాణం మినహా తమకేదీ సమ్మతం కాదని, కేవలం విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే సరిపోదని సాధువులు, మహంతులు తెగేసి చెప్పినప్పటికీ ఆదిత్యనాథ్ ప్రభుత్వం మాత్రం తాను విగ్రహ ఏర్పాటు విషయంలో ఎంతో చిత్తశుద్ధితో ఉన్నానని చెప్పుకుంది. అయోధ్య వివాదాన్ని 2019 నవంబర్ 9న సుప్రీంకోర్టు పరిష్కరించిన తర్వాత కూడా ప్రభుత్వం ఇదే మాట చెబుతూ వచ్చింది. మీడియా కూడా దీనికి వంత పాడింది. విగ్రహం పూర్తి స్వదేశీదని, దీనిని పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డుల గ్రహీత శిల్పి రామ్ సుతార్ నిర్మిస్తారని మీడియా కథనాలు ప్రచురించింది. విగ్రహ ఏర్పాటుకు తొలుత ఎంపిక చేసుకున్న ప్రదేశంపై స్థానికుల నుండి వ్యతిరేకత వ్యక్తమైంది. మరో గ్రామాన్ని ఎంపిక చేసినా అక్కడా నిరసనలు, అభ్యంతరాలు, ఆరోపణలు తప్పలేదు.

అటకెక్కిన ప్రయత్నాలు

అయోధ్యలో రామమందిర నిర్మానానికి వేగంగా అడుగులు పడిన నేపథ్యంలో విగ్రహ ఏర్పాటు యత్నాలు అటకెక్కాయి. అసలు విగ్రహ ఏర్పాటు గురించి ఇప్పుడు చర్చే జరగడం లేదు. విగ్రహం కోసం చేపట్టిన భూసేకరణపై న్యాయస్థానంలో దాఖలైన పిటిషన్ పరిస్థితి ఏమిటో కూడా తెలియడం లేదు. అయోధ్యలో పర్యటించిన ఏ సందర్భంలోనూ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఈ విగ్రహం గురించి పెదవి విప్పలేదు. ఒకప్పుడు దీనిపై నిరంతరం సమీక్షలు జరిగేవి. పురోగతిపై ఎప్పటికప్పుడు చర్చించే వారు. రామ మందిరమే నిర్మితమైన తర్వాత విగ్రహం అవసరమేముందని కొందరు వాదిస్తున్నారు. 2019 జూన్‌లో అయోధ్య పరిశోధనా కేంద్రంలో ఆదిత్యనాథ్ శ్రీరాముని చిన్న విగ్రహాన్ని ఆవిష్కరించి మమ అనిపించారు. మందిర నిర్మాణం జరిగినా విగ్రహ ఏర్పాటు యధావిధిగా జరుగుతుందని మీడియా ఊదరకొట్టినప్పటికీ దానిపై ఇప్పుడు సమాచారమిచ్చే నాథుడే లేడు.

వాటి మాటేమిటి?

విగ్రహాల రాజకీయం గత సంవత్సరం మరోసారి ఊపందుకుంది. 2022 సెప్టెంబర్ 28న జరిగిన కార్యక్రమంలో ఆదిత్యనాథ్ ఓ ప్రకటన చేశారు. రామ మందిర ఉద్యమంతో సంబంధం ఉన్న సాధువులు, ప్రముఖులు, హీరోల విగ్రహాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అయితే ఈ ప్రకటన రామానంది తెగకు చెందిన సాధువులను ప్రసన్నం చేసుకునేందుకు చేసిందేనని నిపుణులు తేల్చేశారు. ప్రముఖ గాయని లతా మంగేష్కర్ చౌక్ పేరును రామానంది తెగకు చెందిన జగద్గురు రామానందాచార్య పేరిట మార్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే అక్కడ ఆమె పేరిట సైన్‌బోర్డును కూడా ఏర్పాటు చేయనివ్వబోమని హెచ్చరించారు. వీరిని సంతృప్తి పరిచేందుకు ఆదిత్యనాథ్ ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదు.

వాజ్‌పేయికే దిక్కు లేదు

అసలు సాధువులు, సంతులు, హీరోలకు ఆదిత్యనాథ్ ఇచ్చిన నిర్వచనమే సంకుచితంగా ఉన్నదని ఫిర్యాదులు వచ్చాయి. అయోధ్యలో ప్రభుత్వ సవతి తల్లి వైఖరికి సాక్షాత్తూ మాజీ ప్రధాని, భారతరత్న వాజ్‌పేయి విగ్రహమే బలి అయిందంటే ఇక ఇతరుల సంగతి చెప్పేదేముంది? అయోధ్య జిల్లా పంచాయతీ కాంప్లెక్స్‌లో వాజ్‌పేయి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అనుకున్నారు. విగ్రహాన్ని కూడా సిద్ధం చేశారు. అయితే అది ఇప్పుడు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ పడి ఉంది. అయోధ్యలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.32 వేల కోట్ల వ్యయంతో ప్రాజెక్టులు అమలు చేస్తున్నాయి. అయినప్పటికీ బీజేపీ పాలనలో ఉన్న జిల్లా పంచాయతీలో మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించే నాథుడే కరువయ్యాడు. ఆయన విగ్రహం గత రెండు సంవత్సరాలుగా అతీగతీ లేక పడి ఉంది.

రామమందిరం ప్రారంభోత్సం అయోధ్యలో బహుళ అంచెల భద్రత

అయోధ్య : సోమవారం రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా అయోధ్యలో బహుళ అంచెల భద్రతను ఏర్పాటు చేశారు. అయోధ్య జిల్లా వ్యాప్తంగా పది వేల సిసిటివిలు ఏర్పాటు చేశారు. ప్రతీ ముఖ్యమైన కూడలి వద్ద ముళ్ల కంచెలను ఏర్పాటు చేశారు.నగరంతో పాటు రామమందిరం వేదికవద్ద కూడా పోలీసులు సాధారణదస్తుల్లో మోహరించనున్నారు.అయోధ్యలోనిధర్మపథ్,రామ్‌పథ్ మార్గాలతో పాటు హనుమాన్‌గర్హి ప్రాంతం, అషర్ఫి భవన్ రోడ్‌ల్లోనూ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఉత్తరప్రదేశ్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఎటిఎస్) కూడా అయోధ్యలో పెట్రోలింగ్‌ల్లో పాల్గొంటున్నారు. నగరంలోని ప్రతీ ముఖ్య క్రాసింగ్ వద్దా ముళ్ల తీగలతో కంచెలను ఏర్పాటు చేశారు.

ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పెద్ద ఎత్తున భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు భద్రతా ఏర్పాట్లుల్లో భారీగా సాంకేతికతను వినియోగిస్తున్నట్లు అయోధ్య జిల్లా డైరెక్టర్ జనరల్ (డిజి, శాంతి భద్రతలు) ప్రశాంత్ కుమార్ తెలిపారు.'సోమవారం ప్రాణ ప్రతిష్టసందర్భంగా ఉత్తరప్రదేశ్ పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రతి రహదారిపై రక్షణ కల్పించడంతో పాటు మొత్తం అయోధ్య జిల్లాను రెడ్ జోన్, ఎల్లో జోన్‌గా విభజించారు' అని ప్రశాంత్ కుమార్ తెలిపారు.

భద్రతా ఏర్పాట్లల్లో పెద్ద ఎత్తున సాంకేతికతను వినియోగిస్తున్నట్లు తెలిపారు. అయోధ్య జిల్లాలో పది వేల సిసిటివిలు ఏర్పాటు చేశామని, వీటిల్లో కొన్ని సిసిటివిల్లో ఎఐ ఆధారిత టెక్నాలజీని ఉపయోగిస్తున్నామని, దీని ద్వారా యాత్రీకులపై గట్టి నిఘా ఉంచవచ్చునని వెల్ల డించారు. ప్రారంభోత్సవ కార్య క్రమ వేదిక వద్ద బహుభాషా నైపుణ్యం కలిగిన పోలీసు సిబ్బంది సాధారణ దుస్తుల్లో మోహరిస్తారని చెప్పారు. 'ఇతర సంస్థలతో కలిసి సమన్వయంతో పనిచేస్తున్నాం. అంతర్జాతీయ, అంతర్‌రాష్ట్ర సరిహద్దుల్లో తనిఖీలు కొనసాగు తున్నాయి. యాత్రీకుల రద్దీని నియంత్రించ డానికి, అదనపు రద్దీని మళ్లించడానికి డ్రోన్లను పోలీసు సిబ్బంది వినియోగిస్తారు' అని ప్రశాంత్ కుమార్ తెలిపారు.

ప్రారంభోత్సవానికి 'అయోధ్య' తీర్పు ఇచ్చిన నలుగురు జడ్జీలు దూరం

సోమవారం జరిగే రామమందిరం ప్రారంభోత్సవానికి అయోధ్య కేసు తీర్పు ఇచ్చిన ధర్మాసనంలోని ఐదుగురు జడ్జీల్లో నలుగురు జడ్జీలు హాజరు కావడం లేదు. మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్, మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎస్ఎ బోబ్డే, ప్రస్తుత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, మాజీ న్యాయమూర్తి, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నసీర్ సోమవారం కార్యక్రమంలో పాల్గొనడం లేదు. అయితే మాజీ న్యాయమూర్తి అశోక్ భూషణ్ హాజరుకానున్నారు.

స్టార్టప్ ఇండియా నిర్వీర్యం

- సంస్థలకు పెట్టుబడులు తగ్గుముఖం
- ఏడేండ్ల కనిష్టానికి పడిపోయిన ఫండింగ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశీయ స్టార్టప్‌లలో పెట్టుబడులు 80 శాతం తగ్గాయి. 26 ఒప్పందాల్లో మొత్తం 143.9 మిలియన్ డాలర్లు వచ్చాయి. ఈ మేరకు ఫైనాన్షియల్ రిసెర్చ్ వేదిక ట్రాక్సన్ ఇచ్చిన డేటా ప్రకారం గతేడాది జనవరి 13 నుంచి 19 వరకు 30 రౌండ్లలో సుమారు 722 మిలియన్ డాలర్ల సేకరించారు.

ప్రధాని మోడీ ప్రభుత్వం ఆర్భాటంగా తీసుకొచ్చిన 'స్టార్టప్ ఇండియా' నిర్వీర్యమవుతున్నది. దేశీయ అంకుర సంస్థలకు వస్తున్న పెట్టుబడులు తగ్గుముఖం పడుతుండటమే దీనికి రుజువు. 2022లో దేశంలోని స్టార్టప్ కంపెనీలకు ఫండింగ్ ద్వారా 25 బిలియన్ డాలర్ల (రూ. 2.07 లక్షల కోట్లు) నిధులు సమకూరగా, 2023లో ఇది 7 బిలియన్ డాలర్లకు (రూ. 58 వేల కోట్లు) (73 శాతం తగ్గుదల) పడిపోయింది.

స్టార్టప్‌లకు నిధుల కొరత ఈ స్థాయిలో ఏర్పడటం గడిచిన ఏడేండ్లలో ఇదే తొలిసారని 'ట్రాక్సన్' నివేదికలో వెల్లడించింది. స్టార్టప్ ఫండింగ్ ఎక్కువగా ఉన్న దేశాల జాబితాలోనూ భారత్ స్థానం పడిపోయింది. 2021, 2022లో ఈ విషయంలో నాలుగో ర్యాంకులో ఉన్న భారత్.. 2023 నాటికి ఐదో స్థానానికి పరిమితమైంది.

ప్రశ్నించేతత్వాన్ని అణచడానికే విద్యావ్యవస్థ ధ్వంసం

కార్మికోద్యమాల్లో ప్రభుత్వ విద్య, వైద్యం డిమాండ్లు ఉండాలి

- ఎడ్యుకేషన్ కమిషన్ కోసం పట్టుబట్టాలి
- నైపుణ్యాలు మాత్రమే కాదు ప్రాపంచిక జ్ఞానమూ అవసరం : ప్రొఫెసర్ హరగోపాల్
- ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యను ఒకటిగా మార్చాలి
- ప్రభుత్వ విద్య అనే అంశం ప్రజా ఉద్యమంగా మారాలి : ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి
- అందరికీ నాణ్యమైన విద్య అందించాలి : చావా రవి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమను ప్రశ్నించే సమాజం ఉండొద్దనీ, ప్రశ్నించే మనుషులు ఉండకూడదనే లక్ష్యంతోనే పాలకులు విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని ప్రొఫెసర్ హరగోపాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయివేటు విద్యారంగం ఒక మాఫియాగా మారిందని ఆరోపించారు. విద్య, వైద్యం ప్రజా సంక్షేమం అనే భావన నుంచి పాలకులు వైదొలిగారని విమర్శించారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ విద్య, వైద్యం అందించడం హక్కు అనే డిమాండ్‌ను కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు ఉద్యమాల్లో భాగం చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. కేసీఆర్ పాలనలో మన విద్యావ్యవస్థ 30 ఏండ్లు వెనక్కి పోయిందనీ, కాంగ్రెస్ ప్రభుత్వమూ విద్యపట్ల అదే ధోరణితో ముందుకెళ్తే తెలంగాణలోని ఒక జనరేషన్ మొత్తం నష్టపోతుందని హెచ్చరించారు. విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు కర్నాటక, తమిళనాడు తరహాలో ఎడ్యుకేషన్ కమిషన్ వేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'రాష్ట్రంలో విద్యారంగ స్థితి-ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు' అనే అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు. ఎస్వీకే మేనేజింగ్ ట్రస్టు కార్యదర్శి ఎస్.వినయకుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ..నూతన జాతీయ విద్యావిధానాన్ని రాష్ట్రాల మీద బలవంతంగా రుద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వాలు విద్యారంగం మీద నిధులు వెచ్చించడాన్ని ఖర్చుగా చూడొద్దనీ, పెట్టుబడిగా చూడాలని సూచించారు. ఎనిమిదో తరగతి నుంచే డ్రాపౌట్స్‌ను ప్రోత్సహించి ఒకేషనల్ కోర్సుల ద్వారా వృత్తినైపుణ్యాలను అందించడమంటే మనుధర్మాన్ని ప్రోత్సహించడమేనన్నారు. ఐఐటీ, ఇంజినీరింగ్ కోర్సులు తప్ప తమకేం అవసరం లేదనే భావన సరిగాదనీ, ఒక సమాజం ముందుకెళ్లాంటే నైపుణ్యాలు మాత్రమే కాకుండా ప్రాపంచిక జ్ఞానమూ అవసరమని నొక్కి చెప్పారు. తెలంగాణలోని యూనివర్సిటీల్లో ప్రమాణాలు దెబ్బతిన్నాయనీ, జాతీయ స్థాయి పరీక్షల్లో విద్యార్థులు రాణించలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్న యూనివర్సిటీలకు నిధులిచ్చి, ఫ్యాకల్టీని నియమిస్తే మంచి ఫలితాలు సాధించొచ్చన్నారు. చిన్న రాష్ట్రమైన తెలంగాణలో ఏడు ప్రయివేటు యూనివర్సిటీలు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. అన్ని స్కూళ్లల్లో సెంట్రల్ స్టాండర్డ్ తేవాలనీ, హైస్కూళ్లను రెసిడెన్సియల్ స్కూళ్లుగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏడో తరగతి వరకు స్థానిక భాషలోనే విద్యాబోధన ఉండాలని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ..ప్రైమరీ, ప్రీప్రైమరీ స్కూళ్లను విలీనం చేయాలన్నారు. ప్రీప్రైమరీ విద్య అందించకపోవడం వల్లనే చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయవేటు స్కూళ్లకు పంపుతున్నారని చెప్పారు. బడీడు పిల్లలను బట్టి గ్రామాల్లో స్కూళ్లను నడపాలనీ, అవసరమైతే పక్కఊర్ల బడులకు పిల్లలు వెళ్లేందుకు బస్సు సౌకర్యాన్ని ప్రభుత్వమే కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో, జూనియర్, డిగ్రీల కళాశాల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతున్నదనే దాన్ని వాస్తవాలు, గణాంకాల ఆధారంగా వివరించారు. ప్రభుత్వ పరంగా జరుగుతున్న లోపాలను, వైఫల్యాలను ఎత్తిచూపారు. వర్సిటీల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రొఫెసర్లను నియమిస్తే చాలనీ, రాష్ట్రంలో ప్రయివేటు వర్సిటీల ఏర్పాటు అవసరం లేదని చెప్పారు. ప్రయివేటు విద్యాసంస్థల్లో నూటికి 95 శాతం ప్రజాప్రతినిధులవే ఉన్నాయనీ, అందుకే వారు ప్రభుత్వ విద్యావ్యవస్థ ఉండొద్దని కోరుకుంటున్నారని విమర్శించారు. అమెరికా, జపాన్ లాంటి పెట్టుబడి దారీ దేశాల్లోనూ ఒక స్థాయి వరకు ప్రభుత్వమే విద్యను ఉచితంగా అందిస్తున్న తీరును ఉదహరణలతో వివరించారు. ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అనే అంశాలను వ్యవసాయ కార్మిక, రైతు, కార్మిక సంఘాలు తమ పోరాటాల్లో ఎజెండాగా చేర్చుకుని ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావా రవి మాట్లాడుతూ.. కేరళ తరహాలో ప్రభుత్వవిద్యాసంస్థల బలోపేతానికి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలనూ గురుకుల స్కూళ్ల మాదిరిగా అభివృద్ధి చేయాలనీ, కొందరికే కాకుండా అందరికీ నాణ్యమైన విద్య అందించాలని విజ్ఞప్తి చేశారు. బడ్జెట్‌లో విద్యకు నిధులు ఎక్కువగా కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఖాళీలను భర్తీచేయాలనీ, మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ఎస్వీకే ట్రస్టు సభ్యులు బుచ్చిరెడ్డి విద్యారంగంపై చర్చాగోష్టి ముఖ్యాంశాలను వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ పౌరస్పందన వేదిక నాయకులు రాధేశ్యామ్, టీపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు టి.లక్ష్మారెడ్డి, మాణిక్‌రెడ్డి, టీఎస్ఎమ్ఎస్‌టీఎఫ్ నాయకులు బి.కొండయ్య, మహేశ్, క్రాంతికుమార్, రంజిత్‌కుమార్, బాలోత్సవ కమిటీ నాయకులు భూపతి వెంకటేశ్వర్లు, సుజావతి, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

విభజన హామీల అమలులో బీజేపీ సర్కార్ వివక్ష

- వాటి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పోరాటం చేయలేదు : ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర విభజన హామీలను అమలు చేయడంలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ వివక్ష కనబరించిందని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు. టీజేఎస్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో తెలంగాణ విభజన హామీల అమలు-కేంద్ర ప్రభుత్వ వివక్షపై నిర్వహించిన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హార్టికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు, వెనుకబడిన రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వకపోవడం, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, ఉద్యోగుల విభజనను పూర్తి చేయలేదని విమర్శించారు. కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి వాటా తేల్చలేదనీ, రాష్ట్ర స్థాయి సంస్థలు, ఆస్తుల విభజన అంశం పెండింగ్‌లో పెట్టిందనీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు నిరాకరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్లలో అనేక సందర్భంగా కేంద్రంలోని బీజేపీ సర్కార్‌కు, రాష్ట్రంలో గత బీఆర్ఎస్ సర్కార్ మద్దతుగా నిలిచి సహకరించిందనీ, ఆయా సందర్భాల్లో విభజన హామీలను సాధించుకునే అవకాశమున్నా... నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయకపోగా, ఆ నదిపై పలు ప్రాజెక్టులతో పాటు రీఇంజినీరింగ్ చేసిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కూడా పెండింగ్‌లో పెట్టడంతో రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి, తాగు నీటి సమస్య కూడా ఏర్పడే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. అడ్వకేట్లు, జడ్జిలు రోడ్డెక్కితే గానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విభజన జరగలేదని గుర్తు చేశారు. నాడు న్యాయమూర్తులు, న్యాయవాదులు ఉమ్మడిగా పోరాడి విభజన సాధించుకున్నారని తెలిపారు.

ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో హక్కులపై జరిగిన దాడిని బీఆర్ఎస్ పాలనలో కొనసాగించారని విమర్శించారు. విద్యారంగాన్ని పూర్తిగా ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తెస్తూ హక్కులను కాపాడుకుంటూ, విద్యారంగాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. ఇటీవల భజరంగ్ దళ్ కార్యకర్తలు దాడి చేస్తే బాధితులపైనే పోలీసులు కేసులు నమోదు చేశారనీ, ఇలాంటివి పునరావతం కాకుండా చూడాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ నుంచి రాజ్యాంగాన్ని, సెక్యులరిజాన్ని కాపాడుకోవాలన్నారు. ప్రొఫెసర్ డి.నర్సింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆదాయం పెరిగిందని చెప్పిన గత పాలకులు ఆ ఆదాయం దేనికి ఖర్చు చేశారనే ప్రాముఖ్యమైన విషయాన్ని చెప్పలేదని విమర్శించారు. సంక్షేమానికి సంబంధించిన నిటిఅయోగ్ విడుదల చేసిన అనేక సూచికల్లో తెలంగాణ వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రామచంద్రు నాయక్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇగో కారణంగా రాష్ట్రం చాలా నష్టపోయిందని తెలిపారు. ఢిల్లీలో రాజకీయం కన్నా బ్యూరోక్రసీ ఎక్కువగా నియంత్రిస్తుందనీ, దానిని దృష్టిలో పెట్టుకుని కొత్త ప్రభుత్వం అడుగులు వేయాలని సూచించారు. ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ తెలంగాణ కోరుకోవడంలో ప్రజల లక్ష్యం ఒకటైతే, కేసీఆర్ లక్ష్యం మరొకటి పెట్టుకున్నారనీ, అందుకే ఆయన పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని తెలిపారు. టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్ రావు మాట్లాడుతూ బీజేపీ మతోన్మాదన చర్యల నుంచి రాష్ట్రంలో లౌకికవిలువల పరిరక్షణకు తమ పార్టీ పాటుపడుతుందని తెలిపారు. రైతు స్వరాజ్య వేదిక కన్వీనర్ కన్నెగంటి రవి మాట్లాడుతూ విభజన హామీల అమలు కన్నా కూడా కేంద్రంలోని బీజేపీ సర్కార్ రాష్ట్రానికి అనేక రకాలుగా నష్టం చేసిందని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టంపై ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడతామని పలువురు నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, టీజేఎస్ రాష్ట్ర నేతలు అంబటి శ్రీనివాస్, బైరి రమేష్, ధర్మార్జున్, బద్రొద్దిన్,పల్లె వినయ్ కుమార్, ఆశప్ప, నిజ్జన రమేష్ ముదిరాజ్, నాయకులు సలీంపాషా, అరుణ్ కుమార్, పాల్గొన్నారు.





బేగంపేటలో వింగ్స్ ఇండియా ప్రదర్శన.. సందడిగా మారిన ఎయిర్‌పోర్టు.. ఆకాశంలో విన్యాసాలు

నవతెలంగాణ-హైదరాబాద్



ఆకట్టుకున్న బ్లూ క్రాస్ డాగ్‌షో.. హైదరాబాద్ బ్లూ క్రాస్, మార్స్ పెట్ కేర్ ఆధ్వర్యంలో 'లవ్ పై ఇండీ' డాగ్ షో నిర్వహించారు.

నవతెలంగాణ-హైదరాబాద్

యోగాతో మానసిక ఒత్తిడి దూరం

నవతెలంగాణ-చైతన్యపురి



యోగతో మానసిక ఒత్తిళ్లు దూరం అవుతాయని ప్రేమారవింద పూజ్య శ్రీ బిక్షమయ్య గురూజీ అన్నారు. ఆదివారం ఆర్కే పురంలోని చిత్రాలే అవుట్ కాలనీ సంక్షేమ సంఘం సహకారంతో శ్రీ సత్యసాయి ధ్యానమండలి ఉచిత అంతర్ముఖ యోగ శిక్షణ ఘనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నేటి యుగంలో మనిషి రకరకాల మానసిక ఒత్తిడితో బాధపడేటువంటి వారికి ఈ ధ్యానం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రెండు రోజుల శిక్షణల ద్వారా అందచేస్తున్నామన్నారు. 23, 24న హస్తినాపురం మేజర్ పద్మపాణి ఆచార్య కమ్యూనిటీ హాల్‌లో 25, 26 న లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ దిల్సుఖ్ నగర్‌లో తదుపరి శిక్షణలో ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ,సుధాకర్ రెడ్డి ,కల్చరల్ సెక్రటరీ రామచంద్ర రావు, కార్యవర్గ సభ్యులు, నరేందర్, సంపత్ గురూజీ, మల్లికార్జున్, ఉపేందర్, గోవర్దన్, శ్రీహరి, వల్లభ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివ గ్రూప్ లస్సీ స్టోర్‌ని ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త

నవతెలంగాణ-చైతన్యపురి



దిల్‌సుఖ్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శివ గ్రూప్ లస్సీ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా వారికి అయోధ్య టెంపుల్ నమూనాను బహుకరించి, ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా వారిని శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యజమాని సురేష్, ఎల్‌వి కుమార్, వంశీకృష్ణ, జిన్నం వేణు, కుమార్, నరేష్ గుప్త, తదితరులు పాల్గొన్నారు.

త్రిషా పూజితను ఘనంగా సన్మానించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

నవతెలంగాణ-చైతన్యపురి



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఉమెన్ యు- 23 క్రికెట్ కెప్టెన్ త్రిషా పూజితను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన నివాసంలో ఘనంగా సన్మానించారు. త్రిష పూజిత తెలంగాణ రాష్ట్రం నుండి డబ్ల్యూపిఎల్‌లో గుజరాత్ జైంట్స్ టీమ్‌కి ఎన్నుకోవటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్రిషా పూజిత తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించటం అనేది చాలా గర్వించదగిన విషయమని ఉమెన్ క్రికెట్ క్రీడాకారులకు త్రిషా పూజిత గుజరాత్ జైంట్స్ ఎన్నిక ద్వారా ఉమెన్ క్రీడాకారులకు స్ఫూర్తిని ఇస్తుందన్నారు. భవిష్యత్తులో త్రిషా పూజిత జాతీయ స్థాయి క్రికెట్ లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని తెలిపారు. తనవంతు సహకారం అందిస్తానన్నారు. త్రిషా పూజితకు క్రికెట్ క్రీడలో తర్ఫీదు ఇచ్చిన శ్రీనివాస్, చాముండేశ్వరి నాథ్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ క్రికెట్ కోచ్ రాజశేఖర్ రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు.

కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వ్యవస్థ రద్దుకు ఉద్యమించాలి

- కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మహాసభ విజయవంతం
- ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సూర్యం



నవతెలంగాణ-ముషీరాబాద్

కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వ్యవస్థ రద్దుకు ఉద్యమించాలని కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మహాసభ విజయవంతమైందని ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సూర్యం అన్నారు. ఐఎఫ్‌టీయు అనుబంధం ప్రోగ్రెసివ్ కాంటాక్ట్ అండ్ క్యాజువల్ వర్కర్స్ యూనియన్ (హెచ్-118) తృతీయ మహాసభ ఆదివారం విద్యానగర్ లోని మార్క్స్ భవన్ లోని కామ్రేడ్ డీవీకే హాల్‌లో నిర్వహించారు. ఈ సభకు ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సూర్యం హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో రెండున్నర లక్షల మంది కాంట్రాక్ట్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో వివిధ సంస్థల్లో పని చేస్తున్నారని వారికి అతి తక్కువ వేతనాలను చెల్లిస్తూ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. సుదీర్ఘ కాలంగా వివిధ సంస్థల్లో పని చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు ఇంతవరకు కనీస వేతనాలు అమలు చేయకపోవడం, చట్టబద్ధ కార్మిక ప్రయోజనాలను కల్పించకపోవడం సిగ్గుచేటైన విషయమన్నారు. గత పది సంవత్సరాలుగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వాలు కనీస వేతనాల జీవోలను సవరించి విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలను కష్టాలపాలు చేశారన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కేంద్ర సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగుల హక్కులను కాలరాస్తూ, అందులో సుదీర్ఘకాలం పనిచేసిన వారిని పర్మినెంట్ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. దేశంలోని కాంట్రాక్టు కార్మికులు జీవన భద్రత లేక , జీతాలు సరిపోక తీవ్ర కష్టాలు పడుతుంటే ' రామ జన్మభూమి' లో 'రామ ప్రతిష్ట పేరు'తో కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నారు. కానీ కాంట్రాక్ట్ , ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ కష్టాలను తీర్చమని అడుగుతున్న డిమాండ్ల ను పరిష్కరించకుండా కార్మికుల నమ్మకాలను, విశ్వాసాలను తన రాజకీయానికి వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, శ్రీరామ ప్రతిష్ట పేరుతో వచ్చే ఎన్నికల్లో ప్రయోజనం పొందాలని బీజేపీ ఆశిస్తున్నదని దీనిని కార్మిక వర్గం తిప్పి కొట్టాలని, మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల్లో 'పర్మినెంట్ కాంట్రాక్టు వ్యవస్థ'ని రూపొందించే నిర్ణయాన్ని చేసింది. ఈ విధంగా కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బీజేపీ మోడీ ప్రభుత్వాన్ని ఓడించడమే లక్ష్యంగా కార్మిక వర్గం ఆలోచించాలన్నారు. దీనికి వ్యతిరేకంగా కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రోగ్రెసివ్ కాంట్రాక్ట్ అండ్ క్యాజువల్ వర్కర్స్ యూనియన్ హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల కార్యదర్శి ఎస్. ఎల్. పద్మ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని, అతి తక్కువ వేతనాలతో జీవిస్తున్నారు. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు సంఘటితమై పోరాడి ఉద్యమాల ద్వారానే హక్కులు సాధించుకోవాలని హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల్లో పరిశ్రమల్లో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు నిత్యం అభద్రతతో రక్షణ లేని జీవితాన్ని గడుపుతున్నారని కనీస వేతనాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని, పర్మినెంట్ చేయాలని వెట్టిచాకిరిని నిర్మూలించాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక చట్టాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర శాసనసభలో వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని కోరారు. ప్రజాస్వామిక హక్కులను కాపాడాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి రెగ్యులరైజ్ చేయాలని ఆ వైపుగా ప్రభుత్వాలు ప్రయాణించాలని కోరారు. సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథ (మాస్ లైన్) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి హన్మేష్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో వస్తున్న రాజకీయ మార్పుల పట్ల కార్మికుల అప్రమత్తంగా ఉండాలని, కేవలం జీతభత్యాల కోసం మాత్రమే ఉద్యమించకుండా, రాజకీయ నిర్ణయాధికారం చేసే పోరాటాలు నిర్వహించాలన్నారు. అనంతరం నూతన కమిటీని యూనియన్ అధ్యక్షులు వి. ప్రవీణ్ ప్రతిపాదించారు. అధ్యక్షులుగా ఎస్. ఎల్. పద్మ, ప్రధాన కార్యదర్శిగా ఎస్. శ్రీనివాస్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా డి లక్ష్మి ,ఉపాధ్యక్షులుగా పి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా ఆర్ శంకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మెహర్ ఉన్నిసా బేగం, కోశాధికారిగా శివరంజని లను మహాసభ చర్చించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. సభ్యులుగా వివిధ సంస్థల నుండి అయేషా బేగం, అరుణ, ఈ .జయ, ప్రవీణ్ ,వెంకటేష్, సావిత్రి, విజయ, జయంతి, మల్లేష్, ఈ .శ్రీనివాస్ తదితరులని మహాసభ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

లెనిన్ ప్రజారాజ్య స్థాపన కోసం
ప్రపంచంలోనే తొలి సోషలిస్టు విప్లవ సారథి

నవ తెలంగాణ-నాగోల్



కార్మిక వర్గ శ్రామిక ప్రజారాజ్య స్థాపన కోసం ప్రపంచంలోనే తొలి సోషలిస్ట్ విప్లవ సారథి, సోవి యట్ రష్యాలో కమ్యూనిస్టు రాజ్యపాలన నడిపించిన విప్లవ నాయకుడని సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి పి.నారాయణ, సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి సభ్యులు బొడ్డుపల్లి కృష్ణలు పేర్కొన్నారు. ఆదివారం న్యూ నాగోల్‌లోని ప్రజాసంఘాల కార్యాలయం ఎస్సే డాంగే భవన్‌లో విఐ లెనిన్ 100వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొ న్న ఉప్పల మండల కార్యదర్శి ఎ.రామ నారాయణ, సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి సభ్యులు బొడ్డుపల్లి కృష్ణ హాజరై వారు మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి దశాదిశా నిర్దేశం చేసినటు వంటి మహా నాయకుడన్నారు. ప్రపంచ మేధావి కామ్రేడ్ కారల్ మార్క్స్ సిద్ధాంతంతో ఆచరణలో కమ్యూనిస్టు రాజ్యాన్ని స్థాపిం చిన తొలి విప్లవ నాయకుడు లెనిన్ అని కొని యాడారు. ప్రపంచ మానవాళి ఉన్నంతవరకు ఆచరణ సాధ్యం జరిగినప్పుడే నిజమైన నివాళి అని చెప్పడం జరిగింది, ఈ కార్యక్ర మంలో భూపతి సురేష్,ఎండి. బషీర్, ఉడుతల మల్లేశం, పీ. మధు, ఎస్. రాములు, పీ.శివ, జీ. ఆంజనేయులు తదితరుల పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



చార్మినార్ ఏసీపీ రుద్ర భాస్కర్

నవతెలంగాణ- ధూల్‌పేట్

విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలనీ చార్మినార్ ఏసీపీ రుద్ర భాస్కర్ అన్నారు. ఏబీవీపీ కోఠి జిల్లా ఆధ్వర్యంలో కబడ్డీ పోటీ వివేకానంద, సుభాష్ చంద్రబోస్‌ల జయంతి వారోత్సవాలలో భాగంగా జిల్లా స్థాయి క్రీడా పోటీలను స్థానిక సిటీ కళాశాల క్రీడా ప్రాంగణంలో అట్టహసంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలో ఉన్న అన్ని కళాశాల విద్యార్థులు పాల్గొన్నా ఈ క్రీడా పోటీలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివేకానంద, సుభాష్ చంద్రబోస్ ల లాంటి గొప్ప మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు అన్ని రంగాల్లో అధిరోహించాలని సూచించారు. కోఠి జిల్లా కన్వీనర్ సభా వట్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఏబీవీపీ విద్యా రంగ సమస్యల మీద ఉద్యమాలు చెయడం ఒకటే కాకుండా విద్యార్థులలో ఉన్న క్రీడా నైపుణ్యాలను గుర్తించి క్రీడారంగంలో ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శిలు రాహుల్, సౌశిక్, కళాశాల కార్యదర్శి జితేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్, జిల్లా సోషల్ మీడియా శ్రీకాంత్, హాస్టల్ కన్వీనర్ రమేష్ విద్యార్థి నాయకులు సాయి, భవాని, హరికృష్ణ, డేవిడ్, అరుంధతి,కార్యకర్తలు పాల్గొన్నారు.



పాతబస్తీ రాజన్న బౌలి, అలియాబాద్ లోని నాగ శివపార్వతీ దేవాలయంలో శివాజీ నగర్ నుండి లాల్దర్వాజ ఎక్స్ రోడ్డు ఛత్రినాక మీదుగా లార్ శ్రీరామ శోభ యాత్రలో పాల్గొన్న స్థానిక ప్రతినిధి బృందం.

నవతెలంగాణ-ధూల్‌పేట్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియామకమైన మల్లు రవిని వారి నివాసంలో ఆదివారం బడంగ్ పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మెన్ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగురింత నరసింహారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందచేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి ఆయన నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు కలిసి కేక్‌కట్ చేసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

వరల్డ్ వైడ్ ఎడ్యు కన్సల్టెంట్ ప్రారంభం..



- ఉన్నత విద్యను అభ్యసించే వారికి సహాయం చేయడంలో ముందుంటున్న వరల్డ్ వైడ్ ఎడ్యు కన్సల్టెంట్
- రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా

నవతెలంగాణ- నాగోల్

ఉన్నత విద్యను అభ్యసించే వారికి సహాయం చేయడంలో వరల్డ్ వైడ్ ఎడ్యు కన్సల్టెంట్ ముందుండడంలో స్పష్టంగా ఉందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస గుప్తా అన్నారు. శనివారం హబ్సిగూడలో వరల్డ్ వైడ్ ఎడ్యు కన్సల్టెంట్ గ్రాండ్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన హాజరై ప్రారంభించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉప్పల శ్రీనివాస గుప్త మాట్లాడుతూ విద్యార్థులకు విలువైన వనరులను అందించడం ఉన్నత విద్యకు మద్దతునిస్తూ వారిలో నైపుణ్యత కోసం వరల్డ్ వైడ్ ఎడ్యుకన్సల్టెంట్ నిబద్ధతను ప్రదర్శించిందని ఆయన పేర్కొన్నారు. ఉన్నత విద్యను అభ్యసించే వారికి సహాయం చేయడంలో సంస్థ యొక్క అంకిత భావం స్పష్టంగా ఉందని ఇది విద్యారంగానికి ఒక ముఖ్యమైన జోడింపుగా మారిందన్నారు. దీంతో వారి విద్యా ప్రయాణంలో మార్గదర్శకత్వం కోరుకునే విద్యార్థులకు ఈ అనుభవం అద్భుతమైనదిగా, ఆశాజనకంగా ఉందని ఉప్పల శ్రీనివాసగుప్త అన్నారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ వైడ్ కన్సల్టెంట్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

సర్వ మతాలకు సర్కారు ప్రాధాన్యం



నవతెలంగాణ-సంతోష్ నగర్



కుల, మతాలకతీతంగా అన్ని వర్గాల పండుగలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ పేద ప్రజలకు కానుకలు అందజేస్తున్నదని షలోమ్ బైబిల్ చర్చి ఫాస్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు. సంతోష్ నగర్ డివిజన్ పరిధిలోని ఆదివారం పేద క్రైస్తవుల సోదరులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిలుగా హాజరై మాట్లాడుతూ లోక రక్షకుడు ఏసుక్రీస్తు బోధనలు ఆచరణలో పెట్టాలని పేర్కొన్నారు. దేశ ప్రజల సంక్షేమం రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా మారిందని, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నదని తెలిపారు. అన్ని మతాలను గుర్తించిన ఏకైక వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. పండుగల సందర్భంగా ఆయ మతాలకు చెందిన పేదలకు దుస్తులు, అందజేస్తూ అన్ని మతాలను భాగస్వాములు చేస్తు కోసం సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థాని కులు నాయకులు క్రిస్టియన్ సోదరులు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొ రేటర్, డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్, కోట్ల శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, హనుమంతరావు, ఎండి నజీర్, ఎండి అరిఫ్, వినయ్ కుమార్, అశోక్ రెడ్డి, లక్ష్మణ్, అజీజ్ భాయ్, సలీం భాయ్ స్థానిక నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం కోసం ఆసుపత్రులు పనిచేయాలి

నవతెలంగాణ-బడంగ్‌పేట్



ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యం పేద ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేయాలని రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ్మా రెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్‌లో మా కేర్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ్మా రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతోన్న ఆరోగ్య పరిస్థితు ల దృష్ట్యా ఆస్పత్రులకు ఎంతో ప్రాధాన్యత ఏర్పడింద న్నారు. ఆస్పత్రి అందుబాటులో ఉండడం కాదు అందులో అన్ని సదుపాయాలు, అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని బాలాపూర్, పరి సర ప్రాంతాల ప్రజలకు అన్ని సదుపాలతో కొత్త ఆస్ప త్రి ప్రారంభానికి సిద్ధమైందని, అపార నైపుణ్యం, అను భవం కలిగిన డాక్టర్ల బృందంతో.. అంతర్జాతీయ ప్ర మాణాలతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మల్టీ స్పెషాలిటీ సేవలు అందించేందుకు సిద్ధమైందన్నారు. అనంతరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ్మా రెడ్డి ప్రారంభించారు. మా కేర్ హాస్పిటల్ డా.రవి రేడియోలోజిస్ట్ సుస్మిత పాల్గొన్నారు.

రజక ఫెడరేషన్ పాలకవర్గం నియమించాలి

నవతెలంగాణ-సంతోష్ నగర్



రజక ఫెడరేషన్‌కు పాలకవర్గం నియమించాలని ఫైళ్ళ ఆశయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. ఆదివారం గ్రేటర్ హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ సమావేశం సైదాబాద్ రజక వృత్తిదారుల సంఘం కార్యాలయంలో పి. రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ వృత్తిదారుల ఫెడరేషన్ అన్నింటిని పాలకవర్గాలు ఏర్పాటు చేయకుండా నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యాన్ని గురిచేశారని వాటిని వెంటనే నూతన రాష్ట్ర ప్రభుత్వం పెడరేషన్‌లకు చైర్మెన్, 33 జిల్లా పరిధిలో డైరెక్టర్స్ ని ఎంపిక చేసి పాలకవర్గాన్ని ప్రకటించాలని ఆశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి జిల్లాకు రజకుల సంక్షేమానికి మేకానైజుడు లాండ్రీ కోసం ప్రతి జిల్లాకు రూ.10 కోట్ల వ్యక్తిగత సహాయం సంబంధించి రూ. 10 లక్షల వరకు నేరుగా వృత్తిదారులకు ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు పరచాలని వారు విజ్ఞప్తి చేశారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వృత్తిదారుల సంక్షేమం నిమిత్తం ఇచ్చిన అనేక జీ.వోలను తెలంగాణ ప్రభుత్వం పేరుతో వెంటనే అందించాలని 102 జీ.వో ప్రకారం ప్రభుత్వ సంస్థల ధోబి కాంట్రాక్టుకు విధి విధానాలను విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాలకృష్ణ మాట్లాడుతూ ఇందిరమ్మ పథకం ద్వారా దరఖాస్తు చేసినటువంటి వృత్తిదారులందరికీ ఇల్లు ఇచ్చే కార్యక్రమంలో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, ఇంటి స్థలము లేని పేద వృత్తిదారులకు స్థలాలు ఏర్పాటు చేయాలనీ, పాతబస్తీ ప్రాంతంలో అనేక దోబి ఘాట్లు ఉన్నాయని వాటన్నింటినీ మోడరన్ చేసి యాంత్రిక దోబీకాట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కె రాజేష్ ,పి లక్ష్మయ్య, కె శ్రీనివాస్, ఎం యాదగిరి, పి బాబు,ఎ ప్రవీణ్, బినరసింహ తదితరులు పాల్గొన్నారు.

కర్మాన్‌ఘాట్ హనుమాన్ మందిరం వరకు పాదయాత్ర

ప్రారంభించిన అంతర్జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త

నవతెలంగాణ-నాగోల్



అయోధ్యలో నేడు శ్రీ బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరుగుతున్న సందర్భంగా జైపూరి కాలనీ హనుమాన్ వ్యాయామశాల ఆధ్వర్యంలో జైపూర్ కాలనీ సాయిబాబా టెంపుల్ నుండి కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం వరకు పాదయాత్రగా వెళుచున్న సందర్భంగా జెండా ఊపి పాదయాత్రను ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, అంతర్జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొని శ్రీ సీతారాముల చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ జి.లక్ష్మణ్ గౌడ్, గిరి యాదవ్, గోపి, మాధవశర్మ, భాను తదితరులు ఉన్నారు.

నేడు సత్యం హెూమియోపతి ప్రారంభం

నవతెలంగాణ-చైతన్యపురి



ప్రజలందరికి అందుబాటులో ఉండే విధంగా శ్రీ లక్ష్మి వైట్ హౌస్ ప్రాంగణంలో ఆసుపత్రి మూడవ బ్రాంచ్‌ని ప్రారంభిస్తున్నట్లు సంస్థ చైర్మన్ గుజ్జ సత్య నారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ హెూమియోపతి అందరికి అందుబాటులో అనే లక్ష్యంతో 5 సంవత్సరాల క్రితం మొదటి బ్రాంచి ప్రారంభించామని గుర్తు చేశారు. నూతన బ్రాంచీ ప్రారంభోత్సవం సందరంగా ఒక నెల పాటు అందరికి ఉచిత డాక్టర్ కన్సల్టేషన్, ఒక నెల ఉచిత మందుల సౌకర్యం కలిగిస్తున్నామని చెప్పారు. ఈ సౌకర్యాన్ని వీలైనంత ఎక్కువ మంది ఉపయోగించు కోగలరని ఆశిస్తున్నామన్నారు. ఈ సౌకర్యాన్ని పొందటానికి 9121218585, 7337476161 నెంబర్ కి సంప్రదించగలరు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రగతినగర్, మిథులానగర్, ఆర్కే టౌన్‌షిప్‌లను కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలు డ్రయినేజీ, తాగునీటి సమస్యలను వివరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని కొలన్ హన్మంత్‌రెడ్డి వారికి తెలిపారు. -నవతెలంగాణ-దుండిగల్



రెడ్డి నాడు పత్రిక ఎడిటర్ చిట్టెం శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ గుజ్జుల రామకృష్ణారెడ్డి, కాప్రా కాలనీ అసోసియేషన్స్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, సంజీవరెడ్డితో కలిసి రెడ్డినాడు పత్రికను ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. -నవతెలంగాణ,కాప్రా

సీఐటీయూ ఆఫీసులో లెనిన్ శత వర్ధంతి సభ

- ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నేతలు



నవతెలంగాణ-కాప్రా

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో సోషలిస్టు విప్లవ రథసారథి కామ్రేడ్ వి.ఐ.లెనిన్ శత వర్ధంతి సభ కమలానగర్ ఎస్వీవి భవన్ సీఐటీయూ ఆఫీసులో ఆదివారం జరిగింది. ఈ సభకు సీఐటీయూ రాష్ట్ర నాయకులు జె. రాఘవరావు అధ్యక్షత వహించారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ సీహెచ్ విశ్వనాథ్, రిటైర్డ్ జనరల్ మేనేజర్ రాఘవరావు, భారత్ ఎలక్ట్రానిక్స్ రిటైర్డ్ ఆఫీసర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రావు, కార్యదర్శి పి సురేష్ కుమార్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఐటీయూ నాయకులు, ఈసీఐఎల్ మాజీ అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు మాట్లాడారు. కామ్రేడ్ వి.ఐ. లెనిన్ కార్మిక పోరాటాలకు దిక్సూచిగా ఉన్నారని చెప్పారు. మొదట సోషలిస్టు విప్లవం జయప్రదం చేసి సోవియట్ యూనియన్‌లో కార్మిక రాజ్యాన్ని స్థాపించారని తెలిపారు. కార్మికులకు హక్కులు ఉంటాయని, కష్టపడే వారందరికీ సౌకర్యాలు తప్పనిసరిగా చేయాలని చట్టాలు చేసి కార్మిక రాజ్యంలో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారన్నారని పేర్కొన్నారు. రిటైర్డ్ కార్మికులు, ఉద్యోగులు సమాజానికి ఎంతో సేవ చేసిన వారికి పెన్షన్, ఆరోగ్య సౌకర్యం, సుఖ జీవనానికి అన్ని సదుపాయాలు కల్పించేలా చట్టం చేశారని పేర్కొన్నారు. లెనిన్ చేసిన సంక్షేమ పథకాలు, చట్టాలు పెట్టుబడిదారి, సామ్రాజ్యవాద దేశాల్లో సైతం తప్పనిసరిగా చేయాల్సిన పరిస్థితి తీసుకొచ్చారని చెప్పారు. నేడు మనందరం కొన్ని సౌకర్యాలు పొందుతున్నామంటే ఆయన చేసిన కృషి ఫలితమేనన్నారు. ఆయన సిద్ధాంత బలం మనకందరికీ దిక్సూచి అని చెప్పారు. ఆయనకు నిజమైన నివాళి అంటే పోరాటాలతో కార్మిక రాజ్య స్థాపించుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా సభలో పాల్గొన్న వారందరూ లెనిన్ జోహార్లు అంటూ ఆయన ఆశయాలను సాధిస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వి.ప్రభాకర్, గడ్డం ప్రసాద్, బిఎస్ఏ ఖాన్, బాలాజీ దుర్గాప్రసాద్, అంజనా చారి, డీఎస్పీ వర్మ, డీవీ ఆర్‌సి రాజు, సౌందర్య రాజు, ఎం.రమేష్, ఏ. శ్రీనివాసరావు, పి. ప్రేమ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి



- నాగారం మున్సిపల్ కమిషనర్ జి.రాజేందర్ కుమార్
- నాగారంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

నవతెలంగాణ-కీసర

ప్రజలు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ కమిషనర్ జి.రాజేందర్ కుమార్ అన్నారు. ఆదివారం నాగారం మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ప్రభుత్వ బ్యాంకులతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం బ్యాంకులు, పోస్టాఫీసు ద్వారా సామాన్య ప్రజలకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగేష్ గౌడ్, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, పంగా హరిబాబు, కో ఆప్షన్ సభ్యులు షఫీ, మున్సిపల్ మేనేజర్ కే. చంద్రశేఖర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ డి.రామ్‌రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఐ.శ్రీనివాసులు, నోడల్ ఆఫీసర్ కెనరా బ్యాంకు మేనేజర్ శ్రీ. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఒకటో వార్డు అభివృద్ధే ధ్యేయం : కౌన్సిలర్



నవతెలంగాణ-శామీర్‌పేట

వార్డు అభివృద్ధే తన లక్ష్యమని ఒకటో వార్డు కౌన్సిలర్ రాజపుత్ పూజా భరత్ సింగ్ అన్నారు. ఆదివారం తూంకుంట మున్సిపల్ కేంద్రంలోని ఒకటో వార్డులో శ్రీ వేంకటేశ్వర టౌన్‌షిప్ కాలనీ ఆర్చ్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. కాలనీవాసుల కాంట్రిబ్యూషన్‌తో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్చ్ నిర్మాణం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర టౌన్‌షిప్ ప్రెసిడెంట్ రాంబాబు, ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, కోశాధికారి లక్ష్మణ్ గౌడ్, కాలనీ సభ్యులు పవన్, ప్రకాష్, వాసుదేవ నాయర్ తదితరులు పాల్గొన్నారు.

100 ఏండ్ల వ్యక్తికి రెండు ఆపరేషన్లు



- దిగ్విజయంగా పూర్తి చేసిన ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వైద్యులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

వైద్య చరిత్రలోనే ఇది ఒక అరుదైన ఘట్టం ఆదివారం అమీర్‌పేట లోని ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌లో జరిగింది. 100 ఏండ్లు పైబడిన సీనియర్ సిటిజన్ తన ఇంట్లో జారి కిందపడి ప్రాణాంతక పరిస్థితిలో ఉన్న అతన్ని హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. ఈ పరిస్థితిని సబ్‌డ్యూరల్ హెమటోమా అంటారు. ఇది ప్రాణాంతకమైన మెదడుకు తగిలిన గాయం. ఈ పేషెంట్‌కు ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌కు చెందిన న్యూరో సర్జన్ డాక్టర్ వై.మురళీకృష్ణ నేతత్వంలోని నిపుణుల బృందం రెండు ఎంతో కష్టతరమైన ఆపరేషన్లను 24 గంటల వ్యవధిలో చేసి పేషెంట్‌ని ఆరోగ్యవంతంగా ఏడు రోజుల్లో డిశ్చార్జ్ చేశారు. సబ్డ్యూరల్ హెమటోమా ఫలితంగా మెదడులో అంతర్గత రక్తస్రావం జరుగుతుంది. సకాలంలో చికిత్స చేయకపోతే, ఈ పరిస్థితి మరణానికి దారితీస్తుంది. ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌లోని న్యూరో సర్జన్ డాక్టర్ వై.మురళీ కృష్ణ, అతని బృందానికి ఈ ప్రక్రియ ఎంత సంక్లిష్టమైనదో తెలుసుకుని ఈ ఛాలెంజ్‌ను స్వీకరించారు. రోగి అప్పటికే హైపర్‌టెన్షన్, డయాబెటిస్, డెనోవో హైపోథైరాయిడిజంతో బాధపడుతున్నాడని ప్రాథమిక పరిశోధనలో తేలింది. ఇది పరిస్థితిని మరింత సంక్లిష్టంగా చేసింది. రోగి "క్రానియోటమీ ఎవాక్యుయేషన్ ఆఫ్ క్లాట్" అనే శస్త్రచికిత్సా విధానాన్ని నిర్వహించాలని అతని బృందం నిర్ధారించింది. ఈ ప్రక్రియలో పుర్రె తెరవడం, మెదడు కవర్లు, బ్లడ్ క్లాట్‌ని తొలగించడం ఉంటుంది. ఈ ఆపరేషన్ 4 గంటల పాటు కొనసాగి విజయవంతంగా పూర్తయింది. మీడియా ఇంటరాక్షన్‌లో డాక్టర్ మురళీ కృష్ణ మాట్లాడుతూ అటువంటి అరుదైన ఘనత ఆస్టర్ ప్రైమ్‌లోని అల్ట్రా-మోడరన్ మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌తో పాటు వైద్యులు, ఇతర వైద్య బృందం నైపుణ్యానికి నిదర్శనమని వెల్లడించారు. సంక్లిష్ట వైద్య పరిస్థితులను విజయవంతంగా చికిత్స చేయగల అధునాతన వైద్య సాంకేతికతలు ఆస్టర్ ప్రైమ్‌లో అందుబాటులో ఉన్నాయని ఆయన పునరుద్ఘాటించారు. రీజనల్ సీఈఓ, ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ క్లస్టర్ కేటీ.దేవానంద్ మాట్లాడుతూ ఒక గొప్ప వైద్యుడు తన వృత్తిలో గొప్ప కరుణ, నిబద్ధత, నైతికత కలిగి ఉండాలని, ఆస్టర్ ప్రైమ్‌లోని బృందానికి ఈ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయని అభివర్ణించారు. అత్యాధునిక వైద్యాన్ని ఎంతో నైపుణ్యంతో కూడిన సిబ్బంది రోగి పట్ల ఎంతో సేవా భావంతో అందించడమే ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ లక్ష్యమని వివరించారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికపుడు సమకూర్చుకుంటూ రోగులకు అత్యాధునిక వైద్యం అందించడంలో ఎళ్లవేళలా ముందుంటామని తెలిపారు. ఈ మీడియా ఇంటరాక్షన్‌లో ఇదర వైద్య బృందం సభ్యులు, నర్సింగ్, ఇతర పారామెడికల్ సిబ్బంది, రోగి, అతని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నైపుణ్యమైన అధ్యాపకులతోనే నాణ్యమైన విద్య



- జనగామ ఎమ్మెల్యే, అనురాగ్ విద్యా సంస్థల చైర్మెన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి
- అనురాగ్ యూనివర్శిటీ అధ్యాపకుడు మహీపతి శ్రీనివాస్‌రావుకు ఉత్తమ విశిష్ట అధ్యాపక అవార్డు అందజేత

నవతెలంగాణ-ఘట్కేసర్

నైపుణ్యవంతులైన అధ్యాపకులు ఉన్నప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జనగామ ఎమ్మెల్యే, అనురాగ్ విద్యాసంస్థల చైర్మెన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. రెండు దశాబ్దాలకు పైగా ఇంగ్లీష్ మాధ్యమంపై, ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మోటివేషన్ తరగతులు ఇలా విద్యారంగంలో విశిష్ట సేవలను అందించిన అనురాగ్ యూనివర్శిటీ ఆంగ్ల భాష అధ్యాపకులు, ప్రముఖ మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ మహీపతి శ్రీనివాస్‌రావుకు అంబిషన్స్ కెరీర్ కౌన్సిల్ సంస్థ ఉత్తమ విశిష్ట అధ్యాపక అవార్డు వరించింది. ఈ అవార్డును హైదరాబాదులోని రాడిసన్ బ్లూ ప్లాజా హెూటల్‌లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో రాణించడానికి విద్యా సంస్థల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు, నైపుణ్య వంతులైన అధ్యాపకులు ఉన్నప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. మాతృభాష తెలుగుతో పాటు ప్రపంచ స్థాయిలో రాణించడానికి ఆంగ్ల మాధ్యమంపై పట్టు సాధించడం ఎంతో అవసరమని చెప్పారు. ఉత్తమ విశిష్ట అధ్యాపకులుగా అవార్డు పొందిన అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీత డాక్టర్ మహీపతి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాష ప్రాధాన్యత ఎంతో పెరిగిందని, విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి ఆంగ్ల మాధ్యమం పై పట్టు సాధించాలని సూచించారు. ఈ మేరకు డాక్టర్ మహీపతి శ్రీనివాస్ రావుకు అనురాగ్ యూనివర్సిటీ సీఈఓ ఎస్. నీలిమ, వివిధ విభాగాల డీన్‌లు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబిషన్స్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ రక్షణకు కరాటే ఎంతో ఉపయోగం



- బీఆర్ఎస్ నాయకులు గూడూరు ఆంజనేయులుగౌడ్

నవతెలంగాణ-కీసర

ఆత్మ రక్షణకు కరాటే ఎంతో ఉపయోగమని బీఆర్ఎస్ నాగారం మున్సిపాలిటీనాయకులు గూడూరు ఆంజనేయులు గౌడ్ అన్నారు. ఆదివారం నాగారం మున్సిపల్ పరిధిలోని 7వార్డులోని శివసాయి గార్డెన్‌లో కరాటే పిల్లలకు ఆయన బహుమతులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. చిన్నారుల్లో ఆత్మ ధైర్యాన్ని పెంచడానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు చిన్నారులను ప్రోత్సహించాలన్నారు.

86వ వారానికి చేరిన జ్ఞానమాల కార్యక్రమం



తెలంగాణ-కాప్రా

జమ్మిగడ్డ బీజేఆర్ కాలనీలో చేపట్టిన జ్ఞానమాల కార్యక్రమం ఆదివారంతో 86వ వారానికి చేరింది. ఈ సందర్భంగా జ్ఞానమాల టీం సభ్యులు మహాత్మా జోతిరావుపూలే, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మొక్కకు నీళ్లు పోయడం ఎంత అవసరమో మన ఆలోచనలను ఆచరణలోకి తేవడం అంతే అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞానమాల టీం ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్, సభ్యులు నరసింహాచారి, శ్రీనివాస్, దయానంద్, సాయిలు నాగేష్, పాల్గొన్నారు.

తెలంగాణ లైసెన్సింగ్ బోర్డ్ మెంబర్..

నేమాల బెనర్జీకి సన్మానం



- బాలాపూర్ మండల కమిటీ డైరీ, క్యాలండర్ అవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ బీ గ్రేడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం అశోక కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ లైసెన్సింగ్ బోర్డు మెంబర్‌గా ఎన్నికైన నేమాల బెనర్జీని ఘనంగా సన్మానించారు. తెలంగాణ కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలపైన, కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లు వచ్చే విధానంపై డబ్ల్యూఆర్‌వన్.డబ్ల్యూఆర్‌టు. తెలంగాణ వ్యాప్తంగా ఇంప్లిమెంటన్ చేయాలని ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఆర్ వన్‌డబ్ల్యూఆర్‌టు ఇది తెలంగాణలోని కొన్ని జిల్లాలకే పరిమితమై ఉన్నదని, రాష్ట్ర వ్యాప్తంగా ఇంప్లిమెంటేషన్ చేయాలని తెలంగాణ బీ గ్రేడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క యాదగిరి అన్నారు. బీ గ్రేడు కాంట్రాక్టర్ వల్ల ఎలాంటి లబ్ది చేకూర్చలేదని, నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వమైనా దీన్ని ఇంప్లిమెంటేషన్ చేయాలని డిమాండ్ చేశారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

బాలాపూర్ మండల కమిటీ నూతన డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు మెంబర్ నేమాల బెనర్జీ, రాష్ట్ర అధ్యక్షుడు నక్క యాదగిరి, రఘు, సయ్యద్ భాషా భాయ్, మల్లేష్ యాదవ్, ఉదయ భాస్కర్, కొండ బాల్ రెడ్డి, ఆర్. శ్రీనివాస్, పొదిల గోవర్ధన్, కాశీనాయుడు, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

మోటార్ వెహికల్ యాక్ట్‌ను ఎత్తివేయాలి



- ఏఐడబ్ల్యూటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేష్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

లారీ, ట్రక్, ఆటో డ్రైవర్లకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన మోటర్ వెహికల్ యాక్ట్-2024ను ఎత్తివేయాలని ఏఐడబ్ల్యూటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నారాయణగూడలోని కార్యాలయంలో కార్మికవర్గ మహా నాయకుడు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎర్ర రాజేష్ మాట్లాడుతూ బీజేపీ మోడీ ప్రభుత్వం అన్ని రంగాల డ్రైవర్లకు నష్టం కలిగించే యాక్ట్ తీసుకురావడం దారుణం అన్నారు. ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగి మరణం సంభవిస్తే రూ.10 లక్షలు, ఏడేండ్ల జైలు శిక్ష తీసుకురావడం అన్యాయమన్నారు. ఏ డ్రైవరూ కావాలని యాక్సిడెంట్ చేయ్యరని పేర్కొన్నారు. కావున వెంటనే ఆ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కార్మికులు మరింత సంఘటితమై ఏఐడబ్ల్యూటీయూ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత మహిళ బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల ఆటో డ్రైవర్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. వారికి ప్రత్యామ్నాయ ఆర్థిక సహకారం అందించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంలో ఆటో డ్రైవర్లు ఐక్యమత్యంగా ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని, అందుకు తమ సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా సంపూర్ణ మద్దతుగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐడబ్ల్యూటీయూ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు బి.సుజాత, కార్యవర్గ సభ్యులు ఎం.గోవింద నాయక్, నాగేంద్రమ్మ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై నర్సింహగౌడ్‌కు ..

సేవా పతాకం అవార్డు అందజేసిన సీపీ అవినాష్ మహంతి

నవతెలంగాణ- మేడ్చల్

విధి నిర్వహణలో ప్రతిభ కనపరిచిన పోలీసులకు తెలంగాణ ప్రభుత్వం గత కొన్నేళ్లుగా సేవా పతాకం అవార్డు అందిస్తుంది. ఈ అవార్డుల్లో భాగంగా మేడ్చ ల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ముచపోతుల నర్సింహాగౌడ్‌కు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి కమిష నర్ కార్యాలయంలో సేవా పతాకం అవార్డు అందజేశారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందని ఎస్సై నర్సింహాగౌడ్ తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని సేవలు అందిస్తానన్నారు.



మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి హాజరైన నాయకులు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ ప్రత్యేక సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఆయన వెంట ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ఉన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ సెక్రెటరీ మధు ముదిరాజ్, డివిజన్ మాజీ ప్రెసిడెంట్ వంజరి ప్రవీణ్, నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, కత్తుల రాజ్ కుమార్, వాసుచారి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
సోమవారం | జనవరి 22, 2024 | www.navatelangana.com

బీఆర్ఎస్ బలోపేతానికి సైనికుల్లా చేస్తాం



- బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేస్తామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య అన్నారు. ఆదివారం నగరంలోని తెలంగాణ భవన్ జరిగిన బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంటరీ సన్నాహక సమావేశం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. అనంతరం మాజీ ఐటీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్‌ను ఏర్వ శంకరయ్య కలిశారు. పార్టీ శ్రేయస్సు కోసం అంకితభావంతో పనిచేయాలని కేటీఆర్ కార్యకర్తలకు సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ కోటపై గులాబీ జెండా ఎగరేయాలని కార్యకర్తకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

తల్లిదండ్రులను మరవద్దు : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం రాత్రి పగలు తేడా లేకుండా అహర్నిషలు పనిచేసి మన ఉజ్వల భవిష్యత్తుతో మన ఆనందంలో తమ ఆనందాన్ని వెతుక్కుంటూ జీవించే తల్లిదండ్రులను ఎన్నటికీ మరువవద్దని, మన తల్లిదండ్రులే మనకు రోల్ మోడల్ అని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. ఆదివారం నెక్లెస్ రోడ్డులో ఎల్డర్లీ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో సుమారు 50 నుంచి 70 కుటుంబాలలోని పిల్లలు, పెద్దలు అంతా కలిసి సరదాగా గడిపేందుకు నెక్లెస్ రోడ్డు నుంచి గండిపేట్ వరకు నిర్వహించిన "సెకండ్ ఇన్నింగ్స్ ఫ్యామిలీ ర్యాలీ"ని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్డర్లీ కేర్ సెంటర్ నిర్వాహకులు మాధురి, గణేష్ ఆకెళ్ళ, పెద్దలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ ఆశయాలతో కార్మిక హక్కులను సాధించుకోవాలి



- సీపీఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కామ్రేడ్ లెనిన్ ఆశయాలకు అనుగుణంగా కార్మిక వర్గ హక్కులను సాధించుకోవాలని సీపీఐ రాష్ట్ర నాయకులు కే.ఏసురత్నం అన్నారు. ఆదివారం లెనిన్ శత వర్ధంతి సందర్భంగా జగద్గిరిగుట్ట సీపీఐ శాఖ కార్యదర్శి ఎం.సహదేవ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయనతోపాటు కుత్బుల్లాపూర్ మండల సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మిక హక్కులకై పోరాడి అక్టోబర్‌లో విప్లవాన్ని తెచ్చి, కార్మిక కర్షక కష్టజీవుల హక్కులను కాలరాసే పెట్టుబడి దారీ వ్యవస్థను తుదముట్టించిన ఘనత లెనిన్ కే దక్కుతుందని వ్యాఖ్యానించారు. నేడు దేశంలో మతవిద్వేశాన్ని రెచ్చగొట్టి కులం, మతం పెరున మనిషికి మనిషికి మధ్య చిచ్చుపెడుతూన్న కేంద్ర బీజేపీ అందుకు నిదర్శనం అని తెలిపారు. ఈ నెల 22 న అయోధ్యలో ప్రారంభించే శ్రీ రాముల వారి మందిరానికి దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించకపో వడం, ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సినిమా యాక్టర్లను, సెలబ్రిటీలను, క్రికెటర్లను పిలవడం ఇందుకు నిదర్శనమని అన్నారు. అందుకు లెనిన్ ఆశయాలకనుగునంగా ప్రజలంతా ఏకమై కుల, మతం కాదని నిరుపేద ప్రజలకు కూడు, గూడు, కావాలని, సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రజలందరికీ న్యాయమైన విద్య, వైద్యం అందించాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన జరగాలని ఇవన్నీ కావాలంటే ప్రజలంతా ఏకమై మరో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జగద్గిరిగుట్ట సీపీఐ కార్యాలయం నుంచి చివరి బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి లెనిన్ చిత్రపటానికి, భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ జిల్లా అధ్యక్షులు చర్లపల్లి రాములు, ఏఐటీయూసీ నియోజక వర్గ అధ్యక్షు లు వుజ్జిని హరినాథ్ రావు, ప్రజానాట్యమం డలి అధ్యక్షులు ప్రవీణ్, సీపీఐ సీనియర్ నాయకులు డప్పు రామస్వామి, రాజు, కృష్ణ , వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతం తర్వాత ప్రాచీనమైన భాష తెలుగు

- తెలుగును కాపాడేందుకు ఈ సంగమం పునాది కావాలి
- అట్టహాసంగా తెలుగు సంగమం సంక్రాంతి సమ్మేళనం వేడుకలు
- ముఖ్య అతిథులుగా చిన్నజీయర్ స్వామి, బండారు దత్తాత్రేయ, కంభంపాటి హరిబాబు, కిషన్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మానవ చరిత్రలో వేద సంస్కృతి అతి ప్రాచీనమైనదని, వేదం నుంచి ఏర్పడ్డ మొదటి భాష సంస్కృతం కాగా సంస్కృతం తర్వాత లోకానికి చేరిన భాష తెలుగు అని త్రిదండి చిన్నజీయర్ స్వామి అన్నారు. అదివారం నార్సింగ్‌లోని ఓం కన్వెన్షన్‌లో తెలుగు సంగమం సంక్రాంతి సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిన్న జీయర్ స్వామి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మిజోరం గవర్నర్ హరిబాబు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ప్రముఖ నాట్యకారిణి కళాకృష్ణ, సంపత్ కుమార్ హజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ గ్రంథాలకే పరిమితం కాకుండా సామాన్య ప్రజల్లో గుర్తింపు పొందుతున్న భాష తెలుగు అని ప్రామాణికంగా చెప్పవచ్చు అన్నారు. తెలుగు వాడుగా పుట్టడం మామూలు విషయం కాదని ఎంతో మంది చెప్పారని తెలిపారు. దేశభాషలందు తెలుగు లెస్స అనే నానుడికి శ్రీకారం చుట్టారని, మిగతా భాషలవారికి వారి భాషల మీద ఎంతో శ్రమిస్తారు, ఖర్చు పెడుతారనీ, తెలుగువాళ్ల తెలుగును ప్రేమించరు అన్నారు. తెలుగును చెప్పే పాఠశాలలు లేవని, చదివించే తల్లిదండ్రులు కరువైపోయారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగు మీద ప్రేమ తగ్గిపోయేలా ప్రవర్తిస్తున్నారన్నారు. తెలుగు భాష నాలుకకు ఉండే చాతుర్యం మరో బాషకు ఉండదన్నారు. మన విద్యాలయాల్లో తెలుగు భాషను ప్రవేశపెట్టి, మన విద్యార్థులకు తెలుగుపై ప్రేమను పెంచేందుకు ఈ సంగమం పునాది కావాలని ఆకాంక్షించారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ మన దేశ సంస్కృతి సంప్రదాయాలను గుర్తుంచుకుని నేటి తరానికి నేర్పించాలనే ఆలోచన రావడం చాలా గొప్ప విషయం అన్నారు. తెలుగు జాతి వ్యక్తులు ప్రపంచంలో ఎక్కడున్నా, మన మూలాలను గుర్తుంచుకుని తెలుగు భాషను కాపాడాలని కోరారు. మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ తెలుగు ప్రాచీనమైన భాషగా కేంద్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు. స్వతంత్రం రాకముందు కూడా తెలుగు భాషకు తగిన గుర్తింపు ఉండేదనీ, నేటి పిల్లలు తెలుగు రాయడం, చదవడం నేర్చుకోవాలన్నారు. బీజేపీ జాతీయ నాయకుడు, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్ రావు మాట్లాడుతూ తెలుగును కాపాడుకుందాం అన్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పండుగలకు, శుభకార్యాలకే కాకుండా ప్రతి ఒక్కరూ తమ వేషధారణలో మార్పులు తెచ్చుకొవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని చీరల డిజైన్లు మన దేశంలో ఉన్నాయని, తెలుగు సంస్కతిని కాపాడడంలో మన మహిళామణుల తెగువ వెలకట్టలేనిదన్నారు. తెలుగు సంగమంలో తిన్న ఆహార పదార్థాల గురించి ప్రతి ఒక్కరూ బయటికి వెళ్లి ఈ గొప్పదనం గురించి ప్రతి ఒక్కరికీ చెపాలన్నారు. తెలుగు సంగమం సంక్రాంతి సమ్మేళనంలో గంగిరెద్దులు విన్యాసాలు, పేరిణి, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తెలుగు భాష గొప్పదనం కోసం పాటుపడుతున్న ప్రముఖులు కళాకష్ణ, సంపత్ కుమార్‌తో పాటు ఇతరులను ఈ సందర్భంగా సత్కరించారు.



ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

విద్యాసంస్థల్లో నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని తెలంగాణ స్టేట్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ చింతల మల్లేశం పేర్కొన్నారు. సామాజిక, సాంస్కృతిక, సాహిత్య సేవాసంస్థ నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిఎంఆర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో కుత్బుల్లాపూర్ భాగ్యలక్ష్మి కాలనీలోని నేతాజీ హైస్కూల్‌లో ఆదివారం రోజున నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా చింతల మల్లేశం మాట్లాడుతూ కార్పొరేట్ వైద్య సేవలను విద్యాలయాల్లో కూడా ఉచితంగా అందజేయడం వలన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు విద్యాలయాల పట్ల గౌరవం పెరిగే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ యాంత్రిక జీవనంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ తక్కువైపోతుందని, అందుకే విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు దృష్టిలోపాలపై అవగాహన, ఇట్టి వైద్యశిబిరంలో చికిత్స పొందిన వారికి అవసరమైతే శస్త్ర చికిత్సలు కూడా ఉచితంగా అందజేస్తుని ఆయన తెలిపారు. నేతాజీ హైస్కూల్ కరస్పాండెంట్ చింతల మహేష్ మాట్లాడుతూ నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం తమ విద్యాసంస్థల్లో ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జనరల్, స్త్రీ సంబంధం, నేత్ర వైద్యులు పాల్గొన్న ఇట్టి వైద్యశిబిరంలో 300 మందికి పైగా పాల్గొని వైద్యసేవలు వినియోగించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోగుల పాటి కృష్ణమోహన్, నేతాజీ హైస్కూల్ కరస్పాండెంట్ చింతల మహేష్, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్య సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, గురజాడ రంగారావు, శివభాస్కర్, సిఎంఆర్ కో ఆర్డినేటర్ రాజ్ నారాయణ, వైద్యులు వేణు, నేతాజీ హైస్కూల్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీ యమని.. ప్రజలు ముందస్తు ఆరోగ్య దృశ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ఉపయోగకరమని మాజీ డీసీసీ అధ్యక్షులు కె. యం. ప్రతాప్ అన్నారు. ఆదివారం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని, కుత్బుల్లాపూర్ గ్రామంలో, శివాత్మిక క్లినిక్ లాబరేటరీ అండ్ ఫార్మసీ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు,పెద్దలు శ్రీ కె.యం.ప్రతాప్ విచ్చేసి, ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, పేద ప్రజలకు వైద్య సేవలను అందిస్తున్నందుకు, శివాత్మిక క్లినిక్ లాబరేటరీ అండ్ ఫార్మసీ వారిని అభినందించారు. కుత్బుల్లాపూర్ గ్రామ ప్రజలు, చుట్టు పక్కల కాలనీ, బస్తీల పేద ప్రజలు, ఈ యొక్క వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శివాత్మిక క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్, చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ చంద్రశేఖర్ సోమ, డాక్టర్ మాధురి సోమ, డాక్టర్ హిమబిందు, డాక్టర్ రాఘవేంద్ర సోమ, స్థానిక నాయకులు యామగోని శ్రీకాంత్ గౌడ్, శాతూరు మహేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



అంగరంగ శ్రీ చిత్తారమ్మ దేవి జాతర



- పోటెత్తిన భక్తజనం, పటిష్ట బందోబస్తు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలోని గాజుల రామారం ప్రాంతంలో వెలిసిన శ్రీ చిత్తారమ్మ దేవి జాతర ఆదివారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నెల 27 వరకు తొమ్మిది రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా అమ్మవారి జాతరకు పరిసర ప్రాంతాల నుంచి కాకుండా నగర నలుమూలల నుంచి పలు జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు తగిన ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జగద్గిరిగుట్ట, జీడిమెట్ల సిఐ.లు కే.క్రాంతి కుమార్, శ్రీనివాస్ రావుల నేతృత్వంలో పోలీసులు సీసీ కెమెరాల సహకారంతో పటిష్ట బందోబస్తు, నిర్వహించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆయా శాఖలు తగిన ఏర్పాట్లు చేశారు.

అమ్మవారికి ప్రముఖుల పూజలు

శ్రీ చిత్తారమ్మ జాతర ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, మంజుల దంపతులు కుటుంబసమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నేత శ్రీశైలం గౌడ్‌కు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద మంత్రోచ్ఛరణలతో ఆలయ అర్చకులు వారి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజల ఇలవేల్పుగా, కొంగు బంగారంగా కొలిచే శ్రీ చిత్తారమ్మ తల్లి కరుణాకటాక్షాలు ప్రజలందరిపైన ఉండాలని కోరారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే జరిగే శ్రీ చిత్తారమ్మ తల్లి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు, పోలీసు శాఖ వారికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ కూన అంతయ్య గౌడ్, ఆలయ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను అభినందించిన కేటీఆర్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా గత రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా సేవలందిస్తూ కుత్బుల్లాపూర్ ప్రజల మన్ననలను పొందిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అభివృద్ధిని విశ్వసిస్తూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో చిరస్థాయిలో మిగిలిపోయే విధంగా కుత్బుల్లాపూర్ ప్రజలు అందించిన విజయంతో హ్యాట్రిక్ గెలుపును అందుకున వివేకానంద్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో మల్కాజిగిరి పార్లమెంటరీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కెసీఆర్ మార్గదర్శకత్వం, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహాయ సహకారాలు, కుత్బుల్లాపూర్ ప్రజల ఆశీస్సుల వల్లే ఇంతటి అఖండ విజయాన్ని సాధించానని , ఇది నా ఒక్కడి విజయం కాదని, కుత్బుల్లాపూర్ ప్రజల విజయమన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో 'మల్కాజిగిరి'లో బీఆర్ఎస్‌దే గెలుపు



- కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం సమావేశానికి ఆమె, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారని తెలిపారు. ఇందుకనుగుణంగానే తామంతా పార్టీ అధిష్టానం సూచించిన అభ్యర్థి విజయం కోసం పని చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీఎస్ రాజు, లోకేష్, వీణ, నిర్మల, జార్జ్, రాజేందర్, అరుణ్, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంను కలిసిన మాల వారియర్స్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గణతంత్ర దినోత్స వ వేడుకల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బిఆర్.అంబేద్కర్ చిత్రపటాలను ఏర్పాటు చేసి, జాతీయ పతాకాల ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టేలా తగు చర్యలు తీసుకోవాలని మాల వారియర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు జంగా శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాల వారియర్స్ ప్రతినిధులతో కలిసి, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాల వారియర్స్ ప్రతి నిధులు సూర్య ప్రతాప్, ప్రవీణ్ కుమార్, చందు నరేందర్, నర్సింగ్ పాల్గొన్నారు.

ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు వెళ్తున్నామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం భారత రాష్ట్ర సమితి కార్యాలయంలోని మాజీ మంత్రి కేటీఆర్ అధ్యక్షతన జరిగిన మల్కాజిగిరి పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం కొద్ది శాతం ఓట్ల తేడాతోనే పార్టీ ఓటమిపాలైందని, లోపాలు ఏమన్నా ఉంటే సరిదిద్దుకుని ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. కృష్ణారావు మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలోని 72 వేల అత్యధిక మెజారిటీతో తనని గెలిపించారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గ నుంచి అత్యధిక మెజారిటీ అందిస్తామని హామీ ఇచ్చారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భారాస విజయం సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని అభినందిస్తూ రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ సాధించిన వారిలో ముందు వరుసలో ఉన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజానాయకుడిగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రజలకు అన్నా అంటే నేనున్నానంటూ అండగా ఉంటున్నారన్నారు.



లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం



- పభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆఫ్టర్ స్కూల్ ప్రోగ్రాం

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్థానిక అంగన్వాడి కేంద్రంలో లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ తోలేటి బుల్లి సోమేశ్వరరావు సౌజన్యంతో ఆదివారం ఆఫ్టర్ స్కూల్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 6 వ డివిజన్ కార్పొరేటర్ సత్యవాణి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ముఖ్యంగా ఇది గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు ఎంతో చక్కటి అవకాశం అని, ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. అదేవిధంగా లైఫ్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశం గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్స్, సాఫ్ట్ స్కిల్స్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ డా. కే. ప్రశాంత్ కుమార్ తెలియజేశారు. ప్రగతి నగర్‌లో మొదట ఒక సెంటర్‌తో ప్రారంభించి, రానున్న అకాడమిక్ ఇయర్ లోపు మరొక మూడు సెంటర్స్‌ని ప్రారంభిస్తామని తెలిపారు. మరో అతిథిగా విచ్చేసిన మూడో డివిజన్ కార్పొరేటర్ వెంకట రామయ్య మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. లైఫ్ ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వసుధ, బాలాజీ, ఎక్స్ వార్డ్ మెంబర్ కే.రతన్ రాజు, లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ రాజకుమారి, రిటైర్డ్ ఎంఈఓ సంతోష్ కుమార్, బాల గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి అభివృద్ధే ప్రధాన లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి అభివృద్ధే ప్రధాన లక్ష్యం అని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ప్రజా పాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను సాగిస్తుందని ఆయన తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రతి బస్తీలో పర్యటించి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అన్ని విధాలుగా అందేలా చూస్తామని తెలిపారు. వి.జగదీశ్వర్ గౌడ్ ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని పాపరాయుడు నగర్, ఆస్బెస్టాస్ కాలనీ, పాపి రెడ్డి నగర్, హనుమాన్ నగర్, ప్రగతి నగర్, దినబంధు కాలనీ, నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, స్థానిక నాయకులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కోటిగా పరిష్కారం చూపే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండల్ రావు, గల్ రెడ్డి, వంశీ, నవీన్ రెడ్డి, తిరుపతి, మీనా తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మామిడాల రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా కూకట్ పల్లి సీనియర్ పాత్రికేయులు మామిడాల రవీందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల ఎన్నికల్లో మేడ్చల్ జిల్లా నుంచి రవీందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బాలబోయిన విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడుతానన్నారు. తనపై నమ్మకంతో మరో మారు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు రాష్ట్ర, జిల్లా, కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

రాజ్యాధికారం కోసం కురుమలు ఐక్యంగా పోరాడాలి

- గొర్రెల పరిశోధనా కేంద్ర పరిరక్షణ సమితి



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాజ్యాధికారం కోసం కురుమలు ఐక్యంగా పోరాడాలని గొర్రెల పరిశోధనా కేంద్ర పరిరక్షణ సమితి తెలిపింది. ఈ సందర్భంగా ఆదివారం సంఘం ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముత్త సంపత్, కడారి నరేంద్ర కురుమలు హాజరయ్యారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండరిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రమాకాంత్, కృష్ణ, వంశి క్రిష్ణ, రమేష్, శ్రీశైలం, శ్రీనివాస్, మారయ్య కురుమలు తదితరులు పాల్గొన్నారు.

శోభన్ బాబు జయంతి వేడుకలలో గాన నీరాజనం



నవతెలంగాణ-కల్చరల్

అలనాటి ప్రముఖ నటుడు శోభన్ బాబు 88 వ జయంతి సందర్భంగా తెలంగాణ శోభన్ బాబు సేవాసమితి, శ్రుతిలయ ఆర్ట్స్ అకాడమీ, సీల్ వెల్ కార్పొరేషన్ నిర్వహణలో రవీంద్ర భారతి లో శోభన్‌బాబు నటించిన చిత్రాలలోని పాటలతో స్వర నీరాజనం చేశారు. ప్రధాన వేదికపై భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పన్నెండు గంటలు నిరాటంకంగా జంట నగరాలకు చెందిన ప్రముఖ గాయనీ గాయకులు ఆమని, సుభాష్,రాజన్, ప్రసన్న, శిరీష, మని కల్యాణి, ఆది నారా యణరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభా కార్య క్రమంలో నటీమణులు ఆమని రోజారమణి లను సత్కరించి రజిత కిరీటం ధారణ చేశారు. కళా పోషకుడు బండారు సుబ్బారావు అధ్యక్షత వహించిన సభలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ ఛైర్మన్ కొలెటి దామోదర్, కళా పత్రిక సంపాదకుడు రఫీ, సంఖ్యా శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ, సంస్థ ప్రతి నిధులు రామకృష్ణ సుధాకర్‌బాబు, లాల్‌బహదూర్ శాస్త్రి పాల్గొని నటన వ్యక్తిత్వం కొనియాడారు.

బీఆర్ఎస్‌లో ఇక కొనసాగలేను

- దేవుడు కూడా ఆ పార్టీని రక్షించలేడు
- పీఎల్ శ్రీనివాస్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆత్మవంచన చేసుకొని బీఆర్ఎస్ పార్టీలో ఇక కొనసాగలేనని, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నాయకుల పట్ల అధిష్టానం తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందని, ఆ పార్టీని దేవుడు కూడా రక్షించలేడని ఆ పార్టీ సీనియర్ నాయకులు పీఎల్ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీలో ఇమడలేక పార్టీకి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. ఆదివారం సోమా జిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీని వీడేందుకు గల కారణాలను వివరించారు. అసెంబ్లీ ఎన్నికలలో ఆ పార్టీని ప్రజలు తిరస్కరించినా పార్టీ నాయకులలో మాత్రం ఆత్మ పరిశీల లేదని, పార్టీని నడిపే అగ్ర నాయకులు కూడా పార్టీ ఓటమి ప్రజలు చేసిన తప్పు అని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రపంచ స్థాయి ప్రాజెక్టు అని ప్రచారం చేస్తూ కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం పార్టీకి పెద్ద దెబ్బ అని అన్నారు. అవినీతి అక్రమాల కారణంగానే ప్రాజెక్టు కుంగిందని ప్రతి పక్షా లు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాయన్నారు. ఇలా పార్టీ వీడటానికి 100 కారణాలు ఉన్నాయని, ఇక భవిష్యత్తులో తెలంగాణ ప్రజలు ఆ పార్టీని ఆదరించే పరిస్థితి లేదన్నారు. ఈ నేపథ్యంలోనే పార్టీ నుంచి బయటికి వచ్చానని శ్రేయోభిలాషులతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాననీ సందర్భంగా తెలిపారు.

వ్యాధి నివారణకు సంజీవని

మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్

- నందమూరి బాలకృష్ణ





నవతెలంగాణ-బంజారా హిల్స్

ముందస్తు జాగ్రత్తలు, క్యాన్సర్ వ్యాధి నివారణ కోసం అత్యాధునిక మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ బస్‌ను స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా (సీఎస్ఆర్) ఆర్థిక సాయం, రూ.1.5కోట్ల నిధులతో ఛైర్మెన్ నందమూరి బాలకృష్ణ, తెలంగాణ రీజనల్ హైదరాబాద్ సర్కిల్ సీజీఎం రాజేష్ కుమార్‌లు పారంభించారు. అనంతరం ఆసుపత్రి ఛైర్మెన్ నందమూరి బాలకృష్ణ బస్సు యూ నిట్‌లో ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించి స్వయంగా బస్సు నడిపి దేశ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్నవారికి అందుబాటులో ఉండి పనిచేయాలని సూచించారు.అవగాహనలేమితో ఉన్న వారిని స్వాగతించి ముందస్తుగా లక్షణాలను గుర్తించి అవసరమైన వారికి బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ నగర బంజారాహిల్స్ సెం టర్‌కు తీసుకురావాలన్నారు.ఈ బస్సు అన్ని సదుపాయాలను కలిగి ఉండడానికి ఎస్బీఐ సహ కారం కోటి 50 లక్షలు కాగా, మిగతా ఖర్చు ఆసుపత్రి సమకూర్చుకుందన్నారు.ఈ బస్‌లో అత్యా ధునిక డిజిటల్ ఎక్స్‌రే, మామోగ్రఫీ, అల్ట్రా సౌండ్ యంత్రాలతో పాటూ క్యాన్సర్ వ్యాధి నిర్ధా రణకు చేయవలసిన ప్రాథమిక పరీక్షలు నిర్వహించే సదు పాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ఫలితాలను కూడా వెనువెంటనే అందించేలా అత్యాధునిక సదు పాయా లను కూడా బస్‌లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రోటరీ క్లబ్ పలు ఇతర దాతలు అందిం చిన సహాయంతో దీనిని నాడు ఏర్పాటు చేశామన్నారు. మహిళలు పలు కారణాల చేత అంటే భయంతోనో, బిడియంతోనో,అవగాహన లేకనో పలువురు పరిక్షలు చేయించుకోవటానికి ఇబ్బ ందులకు గురవుతున్నట్లు తెలిపారు. అలాంటి ఏమీ లేకుండా ఏర్పాటు చేసినట్లు వివరించారు. అనంతరం రాజేష్ కుమార్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించిన నాటి నుండి సామాజిక బాధ్యతగా పలు సామాజిక కార్యక్ర మాలను ముఖ్యంగా సానిటేషన్, హెల్త్, ఎడ్యుకేషన్ రంగాలలో చేపడుతోందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్-తెలంగాణాలో తమకు 1177 బ్రాంచ్ లున్నాయని అలానే బసవతారకం వారు కూడా 1177 క్యాంపులు చేశామని చె ప్పడం కేవలం యాదృ చ్ఛికమైన అంశమే అయినా రెండు సంస్థలు కలసి సాగడానికి సానుకూల సంకేతాలగు భావిస్తున్నామన్నారు. క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడానికి మొబైల్ స్క్రీనింగ్ బస్ ఎంతగానో దోహదపడుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. అసోసియేట్ డైరెక్టర్,యాడ్ లైఫ్, అకడమిక్స్ డా.కల్పనా రఘునాథ్, సీఈఓ డా.కె కృష్ణయ్య మాట్లాడారు. గతంలో తమవద్ద నున్న బస్ పాత పడిన తర్వాత ఇపుడు స్టేట్ బ్యాంక్ సహకారంతో మరింత ఆధునిక మొబైల్ స్క్రీనింగ్ బస్ ఇపుడు అందుబాటులోనికి వచ్చిందని అందుకు సహకారం అందించిన బ్యాంక్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చివరగా ఎంఎస్ డా.ఫణి కోటేశ్వరరావు, చేసిన వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమాలలో డిప్యూటీ జనరల్ మేనేజర్, సర్కిల్ డెవలప్ మెంట్ ఆఫీసర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జితేంద్ర కుమార్‌శర్మ ట్రస్టు బోర్డుసభ్యులు, జెయస్ ఆర్ ప్రసాద్, ఎండీ,డా.టీయస్‌రావు, పలువురు వైద్యులు, వైద్యేతర సిబ్బంది, నర్సింగ్ విద్యా ర్థినులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీగురు గోబింద్ సింగ్జీ జయంతి





నవతెలంగాణ-కంటోన్మెంట్

"శ్రీగురుగోవింద్ సింగ్‌జీ జయంతి వేడుకలను ఆదివారం బాలం రాయి క్లాసిక్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఆకర్షణ గురుద్వారా సాహెబ్ సికింద్రాబాద్ ప్రబంధక్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ వేడుకలలో సుమారుగా 15,000 మందికి సిక్కు భక్తులు ఇతర సమాజ వారు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో గురు గ్రంథ్ సాహిబ్‌జీ (పవిత్రగ్రంథం)కి ప్రార్థనలు చేసి "విశా ల్ దీవాన్"లో పాల్గొన్నారు. ఉదయం 10.30 గం టలకు ప్రారంభమైన కార్యక్రమం మధ్యా హ్నం 3.30 గం టల వరకు కొనసాగిందని, గురుబని కీర్తనలు కథలు పఠనం చేశారన్నారు. ప్రబంధక్ కమిటీ, అధ్యక్షుడు, ఎస్. బల్దేవ్ సింగ్‌బగ్గా, ప్రధాన కార్యదర్శి ఎస్.జగ్మోహన్ సింగ్ , కార్యదర్శి ఎస్ హర్‌ప్రీత్ సింగ్‌ల పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రసిద్ధ రాగి జాతాలు(సిక్కు బోధకులు)ఉన్నారు. ప్రఖ్యాత రాగి జాతాలు, అమర్జీత్‌సింగ్, మెహతాబ్‌సింగ్ (జలంధర్), జగదేవ్ సింగ్ చరణ్‌జీత్ సింగ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ప్రమదవశత్తు కూలిన చెట్టు



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రమాదవశాత్తు కారుపైన చెట్టుకూలిన ఘటన బంజారాహిల్స్‌రోడ్ నెం.12లో చోటు చేసుకుంది. డివిజన్ స్థానికులు పోలీసులకు సమాచార మివ్వగాడీఆర్ఎఫ్ సిబ్బందితో రహదారిపై పడిన చెట్టును తొలగించారు.

రామమందిరంపై గీతం ఆవిష్కరణ



నవతెలంగాణ-బంజారాహిల్స్

దేశమంతా రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెల కొందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రామ మం దిరంపై ప్రత్యేక గీతాన్ని ఆయన ఆవిష్క రించారు. ఈ సందర్భంగా అభినవ్ సర్దార్ మాట్లాడుతూ 100 ఏండ్ల హిందువుల కల రామ మందిరం సాకార మవుతున్న వేళ ప్రధానీ మోదీపై అభిమానంతో శ్రీరాముడిపై భక్తితో ఈ ప్రత్యేక పాటను రూపొందించినట్లు ఆయన తెలిపారు. రామ మందిరం ప్రార ంభోత్సవం సందర్భంగా తాను గత కొద్ది రోజులుగా శ్రీరామ దీక్ష చేపట్టినట్లు తెలిపారు. ఈపాటను బలిజేపల్లి శరత్ చంద్ర రచించగా, మల్లికార్జున్ స్వరకల్పన, లోహిత్ కుమార్ డైరెక్షన్, సాయి ఎడిటింగ్ చేసినట్లు ఆయన తెలిపారు.

ఉద్యమంలో ఉద్యోగం పోగొట్టుకున్నా..

న్యాయం చేయండి : సురేందర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో జై తెలంగాణ నినాదం చేసినందుకు ఉన్నతా ధికారుల వేధింపులు తట్టుకోలేక ఉద్యోగాన్ని పోగొట్టుకున్న తనకు ప్రస్తుత ప్రజా ప్రభుత్వం న్యా యం చేయాలని సురేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మావేశంలో ఆయన ఓయూ విద్యార్థి నాయకులతో కలి సి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సహాయంలో సైతం న్యాయం జరగలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన ప్రభుత్వంలో సైతం న్యాయం కోసం అప్పటి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన మంత్రి హరీష్‌రావు, కవితలను కలిసి తన పరిస్థితిని వివ రించగా లేఖలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశా రు. వందలాదిమంది బలిదానాల అనంతరం ఏర్పడ్డ రాష్ట్రంలో న్యాయం జరుగుతుందని ఉన్నతాధికారులు అప్పటి ప్రభుత్వ పెద్దల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. తెలం గాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని నమ్మి నిరంకుశ పాలన అం తం చేసి అధి కారంలోకి వచ్చిందని తనకు న్యాయం చేస్తు ందని నమ్మకంతో జీవిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మానవతా దృక్పథంతో తనకు న్యాయం చేయాలని కోరారు.

అందరికి భగవంతుని ఆశీర్వాదం ఉండాలి



- సినీ నటుడు తనికెళ్ళ భరణి
- ఘనంగా రాములోరి కల్యాణం

నవతెలంగాణ-ఓయూ

శ్రీరాముని ఆశీర్వాదం అందరికి ఉండాలని సినీ నటుడు తనికెళ్ళ భరణి అన్నారు.ఆదివారం ఓయూ లో గల శివాలయంలో నేడు ఆయోధ్యా లో శ్రీ బలరామ చంద్రుల వారి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా బీజేపీ తెలం గాణ ఎండోన్మెంట్‌సెల్ వారి సూర్యప్రకాష్, ఆధ్వర్యంలో శ్రీరామపట్టాభిషేక మహెూత్సవ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సం దర్భంగా తనికెళ్ళ భరణి రాసిన ప్రత్యేక పాటను అయిన పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ ఎస్.రామ చంద్రరావ్, ఉత్సవ కమిటీ కన్వీనర్ సూర్యప్రకాష్ అన్నవాజ్జుల, జాయింట్ కన్వీనర్ నిరంజన్ దేశాయ్, పలువురు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అయోధ్యలో రామ విగ్రహ పునఃప్రతిష్ట మహెూత్తర ఘట్టం

- సినీ రచయిత చిన్ని కృష్ణ



నవతెలంగాణ-బంజారాహిల్స్

భారతీయుల ఆరాధ్య దైవమైన శ్రీరామచంద్రుని విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోడీ తిరిగి పున ప్రతిష్టాపన చేయడం మహెూత్తరమైన ఘట్టమని రామభక్తుడు, సినీ రచత చిన్ని కృష్ణ పేర్కొన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయ న మాట్లాడుతూ భారతదేశంలో రామరాజ్యాన్ని స్థాపించిన శ్రీరామచంద్రుని మందిరాన్ని దుష్టు డైనబాబర్‌కూల్చి వేసి లక్ష 75 వేల రామ భక్తుల మరణానికి కారణమయ్యాడన్నారు. ఈ దుర్ఘ టన జరిగిన ఐదు వందల సంవత్సరాల తర్వాత అంగరంగ వైభవంగా రామ్‌లల్లా విగ్రహాన్ని ప్రతిష్ట చెయ్యడాన్ని యావత్ దేశ ప్రజలు వీక్షించి దేవుడి కృపకు పాత్రులు కావాలన్నారు.దేశ చరిత్రలోనే నరేంద్ర మోడీ మిగిలిపోతారని అన్నారు.ఈ విగ్రహ ప్రతిష్టతో రామభక్తుల శాంతించి నరేంద్ర మోడీ చేసిన ఈ సాహసానికి ప్రజలందరూ రామరాజ్య స్థాప నకు నడుం బిగించాలని కోరారు. రాబోవు ఎన్నికలలో 400 పైచిలుకు ఎంపీ స్థానాలు మోడీ నేతృతంలోని బీజేపీ కైవసం చేసుకుంటుందని తెలిపారు.

మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం



- కాంపల్లి శ్రీనివాస్ సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి.
- లెనిన్ శతవర్ధంతి సందర్భంగా కాగడాల ప్రదర్శన

నవతెలంగాణ-ఓయూ

విప్లవ పోరాటయోధుడు కామ్రేడ్ లెనిన్ పోరాట స్పూర్తితో ఈ దేశంలో మోడీ అవలం బిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు నిర్వహించాలని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ అన్నారు. లెనిన్ శత వర్ధంతి సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో తుకారం గేట్‌లో కాగడాల ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రపంచంలోనే మనిషిని మనిషి దోచుకోని సమాజంను రష్యాలో గత రాజరిక వ్యవస్థ జార్ చక్రవర్తిని లెనిన్ నాయకత్వంలో పోరాటంతో ఓడించి సోవియట్ రష్యాలో సమ సమా జాన్ని స్థాపించిన ఘనత లెనిన్‌కే చెల్లుతుందన్నారు. కమ్యూనిస్టు ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించడమే అసలైన నివాళి అని అన్నారు.ఈ కాగడాల ప్రదర్శనలో కం సీపీఐ సికింద్రాబాద్ సహాయ కార్యదర్శి కొమురెల్లి బాబు, పాకాల యాదగిరి, గౌరీ నాగరాజ్, రంజిత్ సింగ్, శ్రీహరి, హుస్సేన్, కాసిం, రామస్వామి, అనిల్, కాజా మైనుద్దీన్, తదితరుల నాయకులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-ఓయూ

ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని రామాంతపూర్, హబ్సిగుడా, ఉప్పల్, చిలుకా నగర్ డివిజన్ల పరిధిలోని ఉప్పల్ సర్కిల్ నాలుగు డివిషన్ల పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడు అందు బాటులో ఉండే విధంగా హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 8లో క్యాంపు కార్యాలయాన్ని నేడు ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. నాలుగు డివిజన్లకు సంబంధించిన బీఆర్ఎస్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేట ర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, మహిళా డివిజన్ ప్రెసిడెంట్లు, ముఖ్య నాయకులు, ఉద్యమకారులు , కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని తెలిపారు.

ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వండి



- కాంగ్రెస్ నేత సీఏ వేణుగోపాల్ స్వామి

నవతెలంగాణ-బంజారాహిల్స్

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంటు స్థానాన్ని తనకు కేటా యించా లంటూ కాం గ్రెస్ నేత, సీఏవేణుగోపాల్ స్వామి ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్కను కలిసి వినతి పత్రంతో పాటు బయోడేటాను అందించారు. తాను కాంగ్రెస్ పార్టీలో గత 15 ఏండ్లుగా ఉన్నానని, సికింద్రాబాద్ పార్లమెంటు పరిధి, లోని నియోజకవర్గాలపై తనకున్న పట్టును వివరిం చడంతో పాటు తన స్వచ్ఛంద సంస్థ ద్వారా చేసిన సేవా కార్యక్రమాలను వివరించారు. తనపై నమ్మకం ఉంచి తనకు అవకాశం కల్పిస్తే కచ్చితంగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంను కలిసిన వారిలో సీనియర్ నేత ధర్మేందర్, తదితరులు ఉన్నారు.

క్రీడాకారులు దేశం కోసం క్రీడల్లో రాణించాలి

- ప్రిన్సిపాల్ పా.సత్యనారాయణ
- ఓయూలో ఘనంగా 10 రన్



నవతెలంగాణ-ఓయూ

క్రీడాకారులు దేశం కోసం వివిధ ఆసక్తి గల క్రీడల్లో రాణించాలని ఓయూ ఫిజికల్ ఎడ్యుకే షన్ కళశాల ప్రిన్సి పాల్ ప్రొ.వి. సత్యనారాయణ సూచించారు. ఆదివారం ఉదయం ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ఆధ్వ ర్యం లో ఓయూ ఇంటర్ కాలేజెస్ క్రాస్ కంట్రీ ఛాంపియన్స్ షిప్‌లో భాగంగా 10రన్ నిర్వహించారు. మేన్స్ ,ఉమె న్స్ విభాగాలతో పాటుగా ఉమెన్ అండ్ మేన్స్ విభా గాల్లో వేరు వేరుగా నిర్వహించారు. నాలుగు విభాగాల్లో 1,2,3 స్థానాల్లో నిలిచిన 12 మందికి షీల్డ్స్ అందజేశారు. ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ అండ్ డీన్ ప్రొ.రాజేష్ కుమార్, ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ప్రొ.బి. సునీల్ కుమార్, ప్రొ.కె.దీప్ష, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
సోమవారం | జనవరి 22, 2024 | www.navatelangana.com

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● ప్రారంభించిన సర్పంచ్, ఎంపీటీసీ

నవతెలంగాణ-తలకొండపల్లి

ప్రజలందరూ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పయ్యావుల రమేశ్ యాదవ్, ఎంపీటీసీ గౌలిరెడ్డి సునీతసుదర్శన్‌రెడ్డి తెలి పారు. మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని వారు ముఖ్యులుగా పాల్గొని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వినిత వేద ఆస్పత్రి ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశా రని తెలిపారు. ప్రజలందరూ ఈ శిబిరాన్ని సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. సేంద్రియ పంటలు పండించి వాటిని తిని ఆరోగ్యాలను కాపా డుకోవాలని తెలిపారు. గ్రామంలో 85శాతం గ్రామస్తులు ఉచిత వైద్య శిబి రాన్ని సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లలిత, శ్రీను, రజిత, సావిత్రి, వెంకటయ్య, ఆంజ నేయులు, శ్రీప తి, స్కూల్ చైర్మన్ శ్రీను, స్కూల్ వైస్ చైర్మన్ రమేష్, చంద్ర య్య, అంజ య్య, పరశురాములు, యాదయ్య, కష్టయ్య, మహేష్ , బాలస్వా మి, రాము లు, డాక్టర్ హెల్త్ ఆర్డివైసర్ అశోక్ ఉన్నారు.

అట్టహాసంగా స్వర్ణకార సంఘం ఆత్మీయ సమ్మేళనం

● స్వర్ణకార సంఘం అధ్యక్షులుగా కాసోజు రాముచారి ఎన్నిక

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ పట్టణంలోని కళ్యాణి గార్డెన్‌లో ఆదివారం స్వర్ణకార సంఘం కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం అట్టహాసంగా జరిగింది. ఈ సం దర్భంగా స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఆమనగల్ స్వర్ణకార సంఘం అధ్యక్షులుగా కాసోజు రాము చారి (గోల్డ్ రాము) ప్రధాన కార్యదర్శిగా చింతోజు రవికిరణ్ చారి, కోశాధికారిగా కాసోజు జగదీశ్వరాచారి, ఉపాధ్యక్షులుగా చింతోజు వివేకానంద చారి, కర్నె కంటి రామాచారి, గౌరవ అధ్యక్షులుగా పోలోజు బ్రహ్మాచారి, సహాయ కార్య దర్శిగా దార్ల కిరణ్ చారి, కార్యవర్గ సభ్యులుగా బ్రహ్మాచారి, రంగాచారి, మధుచారి, సాంబమూర్తి, సుదర్శనాచారి, వెంకటేష్ చారి, యాదగిరి చారి, జగన్ చారి, వెంకటేష్ చారి, వెంకటేష్, గౌరవ సలహాదారులుగా రామచం ద్రయ్య చారి, రాజేశ్వరాచారి, శ్రీనివాస చారి, ఎం.శ్రీనివాస చారి, జగదీశ్వ రా చారి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

'పది'పై ప్రత్యేక దృష్టి





- వంద శాతం ఫలితాలే లక్ష్యం
- ఉదయం, సాయంత్రం తరగతుల నిర్వహణ
- సబెక్టుల వారిగా నమూనా పరీక్షలు
- విద్యార్థులపై ఉపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధ

నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థుల భవిష్యత్తుకు పునాదిగా భావించే పదో తరగతి వార్షిక పరీక్షల్లో హైదరాబాద్ జిల్లా ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించడం లేదు. ఇక్కడి ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు కల్పిస్తున్నప్పటికీ విద్యార్థుల ప్రాథమిక విద్యలో ఆ స్థాయిలో రాణించడంలేదు. అయితే గడిచిన రెండేండ్లుగా పది వార్షిక ఫలితాల్లో కాస్త మెరుగైన ఫలితాలు సాధిస్తున్నప్పటికీ.. ర్యాంక్ మాత్రం అట్టడగు స్థానానికే పరిమితమవుతోంది. అంతేగాక ఎక్కువ మంది విద్యార్థులు సైన్స్, గణితం సబ్జెక్టులోనే ఫెయిలవుతున్న పరిస్థితి తలెత్తుతోంది. తాజాగా జిల్లా కలెక్టర్ సైతం ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ.. దానిని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. దీంతో ఈ ఏడాది టెన్త్ వార్షిక ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. స్పెషల్ క్లాసులుతో పాటు సబ్జెక్టుల వారిగా ప్రాక్టీస్ పరీక్షలను నిర్వహించి వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయనున్నారు. జనవరి 29 నుంచి ఫిబ్రవరి 10 వరకు ఈ నమూనా పరీక్షలను నిర్వహించనున్నారు. ఇప్పటికే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ.. పదో తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తున్న విషయం విదితమే.

హైదరాబాద్ జిల్లాలో మొత్తం 284 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలున్నాయి. ఇందులో సుమారు పది నుంచి 12వేల మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. గత విద్యా సంవత్సరం టెన్త్ ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లా 28వ స్థానంతో చివరలో నిలిచినా..ఉత్తమ ఫలితాలు నమోదు చేసింది. 80.29శాతం ఉత్తీర్ణత నమోదు చేసింది. ఈ ఫలితాల్లో ఇతర సబెక్టులతో పోలిస్తే.. మాథ్స్, సైన్స్ సబెక్టుల్లో అనుత్తీర్ణత ప్రభావం కనిపిస్తోంది. దీనిని మెరుగుపర్చుకుంటే.. వచ్చే టెన్త్ పరీక్షల్లో జిల్లా టాప్ 5లో ఉండే అవకాశముందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులకు చెప్పారు. ఆ దిశగా విద్యాశాఖ అధికారులు ప్రతి పాఠశాలలో నూటికి నూరుశాతం ఫలితాలను సాధించడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యచరణతో ముందుకు సాగుతున్నారు. అదే సమయంలో వివిధ సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్న విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు ఇవ్వనున్నారు. దీనికోసం ప్రతి సబ్జెక్టుకు నమూనా ప్రశ్నపత్రాలను తయారు చేసి పరీక్షలు పెట్టనున్నారు.

మంచి ఉత్తీర్ణతే లక్ష్యంగా ముందుకు..

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి మంచి ఉత్తీర్ణతే సాధించడమే లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ప్రతి విద్యార్థి చదువు విషయంలో ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ముఖ్యంగా గణితం, సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి ఉపాధ్యాయులతో ప్రత్యేక బోధన ఇప్పించనున్నారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు అన్ని సబ్జెక్టుల పాఠ్యాంశాలను దాదాపు పూర్తిచేయడమే కాకుండా ఈనెల 29 నుంచి ప్రత్యేక పరీక్షలు జరగనున్నాయి. ఇప్పటికే టెన్త్ విద్యార్థుల వరకు పాఠశాలల పనివేళలలు మార్పుచేశారు. దీంతో ఉదయం పాఠశాలలు ప్రారంభానికి ఒక గంట, పాఠశాలలు ముగిసిన అనంతరం మరో గంటపాటు అదనపు తరగతులను నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా సాధారణ సెలవు దినాలు తప్పిస్తే మిగిలిన రోజుల్లో వివిధ సబ్జెక్టులకు సంబంధించి నమూనా ప్రశ్నా పత్రాలను సిద్ధం చేసిన అధికారులు వాటితో ప్రత్యేక తరగతుల్లోనే పరీక్షలు పెట్టి.. అక్కడిక్కడే పత్రాలను దిద్ది .. లోపాలను చెబుతారు. ఇదే సమయంలో స్లో లర్నర్స్‌పై కూడా దృష్టిపెడుతారు. వీరికి స్కూల్ లెవల్స్ పరీక్షలు పెట్టి కనీస మార్కులతో పాసయ్యేలా చూస్తారు. ప్రతి సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులకు అర్థం కాని అంశాలను నివృత్తి చేయనున్నారు. ఇందులో ప్రధానంగా గణితం, సైన్స్ సంబంధించి ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తూ.. విద్యార్థులకు మోడల్ పరీక్షలు పెట్టనున్నారు. వీటి అనంతరం ప్రీ-ఫైనల్ ఎగ్జామ్స్ పెట్టి.. సబ్జెక్టుల వారిగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తారు. ఈ ఫలితాల అనంతరం ఈసారి ఒక్కొక్క సబ్జెక్టు చొప్పున మరోసారి ఫైనల్ టెస్టులు నిర్వహించి మార్చి 18న జరిగే వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తారు.

వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న వేళ వెనకబడిన విద్యార్థులపై విద్యాశాఖ దృష్టిపెట్టింది. స్లోలర్నర్‌ల అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ఇప్పటికే విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించిన విషయం తెలిసిందే. కొద్దిరోజులుగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి డీఈవో, డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఐవోఎస్‌లతో పరీక్ష ఫలితాల పురోగతిపై తీసుకోవాల్సిన చర్యలు, వెనుకబడిన విద్యార్థుల పెర్‌ఫార్మెన్స్‌పై సమీక్ష చేశారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు స్లోలర్నర్ విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ పెట్టనున్నారు. అలాగే జిల్లాలో మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో అధికశాతం విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారని.. ఆయా సబ్జెక్టులు భోధించే ఉపాధ్యాయులకు శిక్షణ, ఓరియెంటేషన్ వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. తద్వారా విద్యార్థులలో మనో ధైర్యాన్ని కల్పిస్తూ వారి ఉన్నత లక్ష్యాలను సాధించడానికి ఉపాధ్యాయులు సహకరించనున్నారు.

జ్ఞానమార్గం సమాజాభివృద్ధికి మూలం

● అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఏర్పుల శివలింగం

నవతెలంగాణ-మాడ్గుల

విద్య,వైద్యం,ఆర్థిక రంగాలల్లో ఉన్నతమైన లక్ష్యాలను సాధించాలంటే జ్ఞానమే ప్రధానమైనదని అందరు జ్ఞాన ప్రచార కార్యక్రమాల్లో భాగస్వా మ్యం కావాలని ఆర్కపల్లి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఏర్పు ల శివలింగం కోరారు. మండలంలోని ఆర్కపల్లి గ్రామ పంచాయతీ ప్రాంగ ణంలో జ్ఞాన ప్రచారసభ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. సమాజంలో జ్ఞానం ద్వారా అనేకమైన మార్పులు జరిగాయని మహనీయులు ఎందరో జ్ఞానం ద్వారానే సమాజాభివృద్ధిలో సమూల మార్పులు తీసుకువచ్చారన్నారు. అంటరాని తనం వెంటాడిన విద్య అనే ఆయుధంతో అత్యున్నతమైన యూనివర్సిటీల లో చదువుకుని ప్రపంచమే గర్వించేలా నేడు దేశానికి భారత రాజ్యాంగాన్ని రూపొందించి మార్గ నిర్దేశం చేసిన అంబెద్కర్, పూలే ,కాన్షిరాం ఇంకా ఎం దరో మహానుభావులు జ్ఞానం అనే ఆయుధంతో సమాజంలో చైతన్యాన్ని రగిలించి నేటికి జనం గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE (MACT) AT KARIMNAGAR
I.A.No. 492 of 2023
In
M.V.O.P.No. 610 of 2018

Between:-
The United India Insurance Company Ltd
...Petitioner/Res No.3
AND
Perumandla Abhilash & others
..Respondents/Petitioner/R1 and R2

To,
Posa Venkata Rahul, S/o. Raghuram, Age: 26 years, Occp. Medico Student R/o H.No.16-11-237/1, Flat No.202, Parimala Sriya, Apartments, Saleemnagar, Malakpet, Saidabad, Hyderabad. 500036.

Whereas the above named petitioner/Res. No.3 has filed a **Petition U/O. 1 RULE 10 OF C.P.C. against you.**

Take notice that the said petition is posted to **30.01.2024** for your appearance, counter and enquiry. In case of making default by you the petition will be heard and determined in your absence.

//BY ORDER OF THE COURT//
Sd/-
T. Gunavanth Singh
Advocate for petitioner /Res. No.3
Karimnagar

SUMMONS
IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT NARAYANPET
O.S.NO. 189 OF 2021

Between :
Sri. Ambadas Miskin and another
...Plaintiffs
AND
Sri Venkatramulu and others
...Defendants

To
3. Sri Mohammed abdul Rahaman S/o Mohammed Hussain age : 41 yrs, Occ: Business, R/o H.No. 8-1-398/PM/352, Paramount Colony, Tolichowki, Golkonda, Hyderabad.

పైన తెలిపిన అభ్యర్తన ఏమనగా వాదులు అయిన Sri. Ambadas Miskin and another గారులు declaration of title and perpetual injunciton case పైన తెలిపిన కోర్టులో కేసు వేసినారు. కోర్టు నుంచి summons పంపించిన మీరు తీసుకొవటము లేదు కావున తేది 1-2-2024 నాడు పై పేర్కొన్న కోర్టు యందు ఈ కేసులో మీరు హాజరు కాగలరు. ఏలాంటి ఆక్షేపణలు & అభ్యంతరాలు లేనిచో మీ పరోక్షముగా తీర్మానము చేయబడును.

"కోర్టు వారి ఉత్తర్వులు మేరకు"
K. SITHA RAMA RAO
Advocate & Notary
H.No. 1-7-48/2/B, Teachers Colony
Narayanpet, Narayanpet Dist
Cell : 9441059310

NOTICE
IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT NARAYANPET
I.A.NO. 842 OF 2021
IN
O.S.NO. 189 OF 2021

Between :
Sri. Ambadas Miskin and another
...Petitioners/Plaintiffs
AND
Sri Venkatramulu and others
...Respondents/Defendants

To
3. Sri Mohammed abdul Rahaman S/o Mohammed Hussain age : 41 yrs, Occ: Business, R/o H.No. 8-1-398/PM/352, Paramount Colony, Tolichowki, Golkonda, Hyderabad.

పైన తెలిపిన అభ్యర్తన ఏమనగా Petitioners అయిన Sri. Ambadas Miskin and another గారులు declaration of title and perpetual injunciton case పైన తెలిపిన కోర్టులో కేసు వేసినారు. వారు కాస్తులో యున్న వ్యవసాయ భూములకు అమ్మకుండా మధ్యంతర ఉత్తర్వుల పిటీషన్ వేయడము జరిగింది. కోర్టు నుంచి నోటీసులు పంపించిన మీరు తీసుకొవటము లేదు కావున తేది 1-2-2024 నాడు పై పేర్కొన్న కోర్టు యందు ఈ కేసులో మీరు హాజరు కాగలరు. ఏలాంటి ఆక్షేపణలు & అభ్యంతరాలు లేనిచో మీ పరోక్షముగా తీర్మానము చేయబడును.

"కోర్టు వారి ఉత్తర్వులు మేరకు"
K. SITHA RAMA RAO
Advocate & Notary
H.No. 1-7-48/2/B, Teachers Colony
Narayanpet, Narayanpet Dist
Cell : 9441059310

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT ALAIR
O.S.No. 380 OF 2022

BETWEEN:
Vudugula Sabitha
... Plaintiff
AND
Gangasani Manohar Reddy & Others
...Defendants

TO
Gangasani Manohar Reddy, S/o Gopal Reddy, Aged about 74 Years, Occ: Farmer, . R/o H.No.2-9-180/23/B, New Bharath Nagar Colony, Uppal Bhagayath, Medchal-Malkajgiri District. 500039.

Whereas the plaintiff has filed the above suit for declaration of title and to declare the Sale Deed vide Doc.No.766/2022 dated 05-03-2022 as null and void and consequential injunction over the suit schedule property against you and other defendants and the same is coming for your appearance on 13-02-2024 at 10-30 AM either in person or through an Advocate, failing which the matter will be decided by the Hon'ble court in your absence by setting you ex-parte.

"BY ORDER OF THE HON'BLE COURT "
M/s J.Ravinder,
G.Sai Krishna
Advocates, Alair,
Yadadri- Bhuvanagiri District
Cell: 9848511755.
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT ALAIR
I.A.No. 1066 OF 2022
in
O.S.No. 380 OF 2022

BETWEEN:
Vudugula Sabitha
...Petitioner/ Plaintiff
AND
Gangasani Manohar Reddy & Others
...Respondents/ Defendants

TO
Gangasani Manohar Reddy, S/o Gopal Reddy, Aged about 74 Years, Occ: Farmer, R/o H.No.2-9-180/23/B, New Bharath Nagar Colony, Uppal Bhagayath, Medchal-Malkajgiri District.500039.

Whereas the petitioner/plaintiff has filed the above I.A. in the main suit against you and other respondents/defendants not to alienate the suit schedule property to third parties and the same is coming for your appearance on 13-02-2024 at 10-30 AM either in person or through an Advocate, failing which the matter will be decided by the Hon'ble court in your absence by setting you ex-parte.

"BY ORDER OF THE HON'BLE COURT"
M/s J.Ravinder,
G.Sai Krishna
Advocates, Alair,
Yadadri- Bhuvanagiri District
Cell: 9848511755.
COUNSEL FOR THE PLAINTIFF.

IN THE COURT OF THE HON'BLE II ADDL.CHIEFJUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD
A.R.B.O.P. No. 149 of 2023

Between:
Smt.Buddharaju Sridevi, W/o. Venkata Suryanarayana Raju Buddharaju,Aged about 38 years, Occ:House wife,R/o.F.No.1012, F-2, Pragathi Nagar,Nizampet, Bachupally Mandal,Medchal-Malkajgiri District -500090
... PETITIONER
A N D
1. M/s.Jayathri Reliabilities India Pvt Ltd,
2. Sri. Srinivas Kakarla, S/o.V.G.Rao Kakarla,Aged about 43 years, Occ:Business, R/o.H.No. 1-58/A, 1-58/B, Flat No.101, Earthcon Future Plaza, Madinaguda,Opp: Oriental Bank, MIYAPUR-500049.
3. Srinivas Rao Bola, S/o. Not known,Aged about 43 years, Occ:Business
4.Jayatri Agro India Pvt Ltd,
The address of the respondents No. 1, 3 and 4 H.No.140 &141, Eminenet Plaza, 6 th Phase, KPHB Colony, Kukatpally, Hyderabad-500085,Represented by its Director Mr. Srinivas Kakarla.
....RESPONDENTS

Take notice that the Petitioner has filed a case for attachment of the schedule property until initiation & disposal of arbitration, under sec 9 of arbitration and conciliation act. The notices sent to you were returned un-served. The Hon'ble Court ordered the present paper publication under substitute of service of notice. Take notice that the above case is posted on 08-02-2024 at 10.30 a.m. for your appearance in person or through Advocate, failing which the case will be determined in your absence.

SCHEDULE OF PROPERTY

All that agriculture land admeasuring Ac.4.13 Gts in Survey No.450/a/2, situated at Tadlapalle (V),Shabad (M), Rangareddy district having TD-Cum-Pass book vide no.T05220041493 as bounded by:North : Survey No. 451, South : Survey No. 450, East : Survey No. 450 ,West: Survey No. 469

Notice issued as per the orders of the Hon'ble Court, dated 08.01.2024

Sd/-
M.VENKAT DIVAKAR,
ADVOCATE
Flat No.106, Achyutha Reddy Complex,Vidyanagar, Hyd-44.
Cell : 9849203661

IN THE COURT OF THE HON'BLE II ADDL.CHIEFJUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD
A.R.B.O.P. No. 150 of 2023

Between:
1. Smt. Sudha Madhavi Deenadayal, W/o. Chowhan Jagadish Singh,Aged about 43 years, Occ:House wife,
2. Sri. Chowhan Jagadish Singh, S/o. Chowhan Chandrabhan Singh, Aged about 44 years, Occ:Private Employee Both are R/o.H.No.1-4/PR/408, Widia Colony, Near Talkie Town Theatre, Miyapur, Hyderabad-500049.
... PETITIONERS
A N D
1. M/s.Jayathri Reliabilities India Pvt Ltd,
2. Sri. Srinivas Kakarla, S/o. V.G.Rao Kakarla,Aged about 43 years, Occ:Business,R/o. H.No.1-58/A, 1-58/B, Flat No.101,Earthcon Future Plaza, Madinaguda,Opp: Oriental Bank, MIYAPUR-500049.
3. Srinivas Rao Bola, S/o. Not known,Aged about 43 years, Occ:Business
4.Jayatri Agro India Pvt Ltd,
The address of the respondents No. 1, 3 and 4 H.No.140 &141, Eminenet Plaza,6 th Phase, KPHB Colony, Kukatpally, Hyderabad-500085,Represented by its Director Mr. Srinivas Kakarla.
....RESPONDENTS

Take notice that the Petitioners have filed a case for attachment of the schedule property until initiation & disposal of arbitration, under sec 9 of arbitration and conciliation act. The notices sent to you were returned un-served. The Hon'ble Court ordered the present paper publication under substitute of service of notice. Take notice that the above case is posted on 08-02-2024 at 10.30 a.m for your appearance in person or through Advocate, failing which the case will be determined in your absence.

SCHEDULE OF PROPERTY

All that agriculture land admeasuring Ac.4.13 Gts in Survey No.450/a/2, situated at Tadlapalle (V), Shabad (M), Rangareddy district having TD-Cum-Pass book vide no.T05220041493 as bounded by:North : Survey No. 451, South : Survey No. 450, East : Survey No. 450 ,West: Survey No. 469

Notice issued as per the orders of the Hon'ble Court, dated 08.01.2024

Sd/-
M.VENKAT DIVAKAR,
ADVOCATE
Flat No.106, Achyutha Reddy Complex,Vidyanagar, Hyd-44.
Cell : 9849203661

IN THE COURT OF THE HON-BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM XVI ADDL METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT AT IBRAMHIMPATNAM
O.S No 306 of 2023

Between:
Mekonda Suhasini and others
...Plaintiffs
AND
The SRO Ibrahimpatnam
Ranga Reddy District
All Concerned ...Defendants

Take notice that Plaintiffs herein filed the above suit for declaring the plaintiffs as legal heirs of deceased Mekonda Srinivas S/o.M.Eshwar who had died intestate on 27-07-2022 and the above suit is posted on 07-02-2024 and if any person or persons having any claim shall appear before Hon'ble court at 10:30 AM in person or through their counsel, failing which the matter will be decided on merits.

During the lifetime of the deceased M.Srinivas had purchased Plot bearing number 420 &435, in the survey number 76/AA/1, 74/AA/1, 75/AA/1, 76/UU,73/E, 76/EE/A, 74/E, 75/E, 75/A, 73/EE, 74/EE, 75/EE, 77/A & 76/U admeasuring 200 Sq.yrds or 167.23 Sq.mts each situated at Adibatla Village, Ibrahimpatnam Mandal, Ranga Reddy District of the plot no 420 through a registered sale deeds bearing document number 3685/2009 dated 25/7/2009 from the previous owner Smt.A.B.Girija Devi and plot no 435 bearing Document no.8825/2007, dated 18/08/2007 admeasuring 200 Sq.yrds or 167.23 Sq.mts from the previous owner Sri Madan Mohan through his registered GPA holder Sri. A.Parameshwar Reddy S/o. A. Narsimha Reddy vide bearing doc.No.8099/2007 dated 31-05-2007 at SRO Ibrahimpatnam.

// By the order of the court //
KRISHNA SHANMUGAM
Advocate
Plot No.23D, Eshwarpuri colony, Hi-Tension Road, Sainikpuri, Secunderabad 094
Mobile: 9849976108

IN THE COURT OF IX ADDITIONAL DISTRICT JUDGE, R.R. DISTRICTAT: L.B.NAGAR
O.S.No. 841 of 2022
(Old OS No.49 of 2021)

Between:
Smt. Anees Fatima & Others
--- PLAINTIFFS
Vs.
Smt. Raziya Begum & others
--- DEFENDANTS

To,
22) Smt. Siddiqa Begum, W/o Jaleel Ahmed & D/o Smt. Gujarati Begum, aged about 66 years, Occ: Household, R/o Malkapur Village, Chevella Mandal, R.R. District-501503.
25) Syed Ahmed Mohiuddin S/o late Syed Mumtazuddin, aged about 35 years, Occ: Business, R/o H.No.17-1-375/26/A/8, Santosh Nagar, DMRL X Road, Hyd – 500 053.
31) Ch. Satynarayana Reddy, S/o Sri Anthi Reddy, aged about 67 years, Occ: Agriculture R/o H.No.12-2-422/75/76, Flat No.102, Sai Ram Residency, Gudimalkapur, Hyderabad – 500028.
..DEFENDANTS NOS. 22, 25& 31

Please take notices that the above named Plaintiffs instituted the above suit against the Defendants for Declaration, Partition and Rectification of entries. The said Suit is posted to 23.01.2024 for your appearance. Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned Court at 10.30 A.M. on 23.01.2024. Otherwise the matter will be decided in ex-parte.

(BY ORDER OF THE COURT)
P. RAM REDDY
Advocate
Plot No.5, M.L.A. & M.P.s
Colony,Road No.10-C, Jubilee Hills,Hyderabad.
Phone No.040-23554244.
(COUNSEL FOR THE PLAITIFFS

IN THE COURT OF THE HON`BLE IX ADDL. DISTRICT AND SESSIONS JUDGE RANGA REDDY DISTRICT, At: L.B.NAGAR
I.A.No. 332 of 2023
IN
A.S No 220 OF 2022

Between:
Smt. Pakkiru latha
....Petitioner/Proposed Respondent No.2
AND
Dr. kammella Sreedhar
...Respondent No.1/Appellant
M. Durga Prasad
...Respondents No.2/Respondent

To,
M. Durga Prasad, S/o. M. Ramalinga Chary,R/o. H.No.3-4-135, Majeed Line, L.B.Nagar, Hyderabad.

Please take notice that in the above Appeal Suit the Petitioner/ Proposed Respondent No.2 herein filed I.A. No. 332 of 2023 under Order 1 Rule 10(2) R/w Section 151 of C.P.C for Impleading her as Proposed Respondent No.2 to the above Appeal Suit. The said Petition is stand posted on 25-01-2024 for your appearance and counter if any. Hence, you are hereby directed to appear before the above Hon`ble Court on 25-01-2024 at 10:30 a.m. either in person or through an Advocate, otherwise the matter will be decided on the merits

//By order of the Court//
B.HARI KRISHNA
Advocate,
H. No.2-4-69/1/B,Gandhinagar, Uppal, Hyderabad-500039.
Phone-9160803007.

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM XXIV ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
MVOP. NO.2382 OF 2021

Between:
Arrabairu Nikitha @Nikitha Reddy.
...Petitioner
And
Pasupuleti Girish Kumar. and Others.
....Respondents

To,
1. Pasupuleti Girish kumar, S/o. Venkataram,Occ:Business/Owner of DCM Bearing No,TS 07 UG 1132, R/o.Plot No.349, Judges Colony, Mansoorabad L.B.Nagar, Hyderabad.
....Respondent 1

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 24 -1-2024 .at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M/s. P. CHANDRA MOULI
SMT. ARUNDATHI
ADVOCATES,
H.NO. 8-1-58/5, BANGARU ENCLAVE,JYOTHINAGAR, KARMANGHAT, HYDERABAD

IN THE COURT OF SENIOR CIVIL JUDGE CHEVELLA, R.R. DISTRICT, AT: CHEVELLA
I.A.NO. 1307 OF 2023
IN
O.S. No. 173 OF 2009

Between:
Smt. Swapna Devi
--- PETITIONER/PLAINTIFF
Vs.
Konda Ramesh (Died) and others
---RESPONDENTS/DEFENDANTS.

To,
1. K. Srikanth, S/o late K. Gowri Shankar, aged about 41 years, Occ:Business,
2. K. Lavanya, W/o K. Baswa Kumar & D/o late K. Gowri Shankar,aged about 47 years, Occ:House wife,
3. K. Soujanya, W/o Vinayak & D/o late K. Gowri Shankar, aged about 39 years, Occ:House wife,
All R/o H.No.16-2-752/104-2, F.No.223, Laxmi Apartments, SBH Colony, Saidabad, Hyderabad.

Sir,
Please take Notices that the above-named Petitioner/Plaintiff has filed applications in OS No.173 of 2009 on the file of Senior Civil Judge Chevella, to bring you being the legal heirs of deceased Defendant No.4 late Konda Ramesh on record as Defendants No.16 to 18 vide IA No.1307/2023. In the above suit, you are arrayed as Defendant No.16 to 18 and the above case is posted on 1-2-2024 for your appearance.

Therefore make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned Court at 10.30 A.M. on 1-2-2024. Otherwise the matter will be decided in exparte.

(BY ORDER OF THE COURT)
K. Sanjeeva Reddy
Advocate.
COUNSEL FOR PLAINTIFF
Ph: 98495 23948
H.No.7-2-320/P, Padma Sri Hills, Bandlaguda Jagir village, Bandlaguda Jagir Muncipal Corporation, R.R.Dist.

IN THE COURT OF SENIOR CIVIL JUDGE CHEVELLA, R.R. DISTRICT, AT: CHEVELLA
I.A.NO. 1305 OF 2023
IN
O.S. No. 173 OF 2009

Between:
Smt. Swapna Devi
--- PETITIONER/PLAINTIFF
Vs.
Konda Ramesh (Died) and others
---RESPONDENTS/DEFENDANTS.

To,
1. K. Srikanth, S/o late K. Gowri Shankar, aged about 41 years, Occ:Business,
2. K. Lavanya, W/o K. Baswa Kumar & D/o late K. Gowri Shankar,aged about 47 years, Occ:House wife,
3. K. Soujanya, W/o Vinayak & D/o late K. Gowri Shankar, aged about 39 years, Occ:House wife,
All R/o H.No.16-2-752/104-2, F.No.223, Laxmi Apartments, SBH Colony, Saidabad, Hyderabad.

Sir,
Please take Notices that the above-named Petitioner/Plaintiff has filed applications in OS No.173 of 2009 on the file of Senior Civil Judge Chevella, to bring you being the legal heirs of deceased Defendant No.4 late Konda Ramesh on record as Defendants No.16 to 18 by condoning the delay of (2516) days vide IA No.1305/2023. In the above suit, you are arrayed as Defendant No.16 to 18 and the above case is posted on 1-2-2024 for your appearance.

Therefore make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned Court at 10.30 A.M. on 1-2-2024. Otherwise the matter will be decided in exparte.

(BY ORDER OF THE COURT)
K. Sanjeeva Reddy
Advocate.
COUNSEL FOR PLAINTIFF
Ph: 98495 23948
H.No.7-2-320/P, Padma Sri Hills, Bandlaguda Jagir village, Bandlaguda Jagir Muncipal Corporation, R.R.Dist.

IN THE COURT OF SENIOR CIVIL JUDGE CHEVELLA, R.R. DISTRICT, AT: CHEVELLA
I.A.NO. 1306 OF 2023
IN
O.S. No. 173 OF 2009

Between:
Smt. Swapna Devi
--- PETITIONER/PLAINTIFF
Vs.
Konda Ramesh (Died) and others
---RESPONDENTS/DEFENDANTS.

To,
1. K. Srikanth, S/o late K. Gowri Shankar, aged about 41 years, Occ:Business,
2. K. Lavanya, W/o K. Baswa Kumar & D/o late K. Gowri Shankar,aged about 47 years, Occ:House wife,
3. K. Soujanya, W/o Vinayak & D/o late K. Gowri Shankar, aged about 39 years, Occ:House wife,
All R/o H.No.16-2-752/104-2, F.No.223, Laxmi Apartments, SBH Colony, Saidabad, Hyderabad.

Sir,
Please take Notices that the above-named Petitioner/Plaintiff has filed applications in OS No.173 of 2009 on the file of Senior Civil Judge Chevella, to bring you being the legal heirs of deceased Defendant No.4 late Konda Ramesh on record as Defendants No.16 to 18 by setting aside the abatement of the suit proceedings against Defendant No.4 vide IA No.1306/2023. In the above suit, you are arrayed as Defendant No.16 to 18 and the above case is posted on 1-2-2024 for your appearance.

Therefore make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned Court at 10.30 A.M. on 1-2-2024. Otherwise the matter will be decided in exparte.

(BY ORDER OF THE COURT)
K. Sanjeeva Reddy
Advocate.
COUNSEL FOR PLAINTIFF
Ph: 98495 23948
H.No.7-2-320/P, Padma Sri Hills, Bandlaguda Jagir village, Bandlaguda Jagir Muncipal Corporation, R.R.Dist.

IN THE COURT OF THE HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE CUM II ADDL. METROPOLITAN MAGISTRATE MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: KUSHAIGUDA
O.S. NO. 28 OF 2024

Between:
Pramod Reddy Bommidi and another
...Plaintiffs
AND
The Tahsildhar Keesara Medchal-Malkajgiri District. And others
...Defendants
To,
All Concerned .... Defendants

NOTICE

That the above named plaintiffs have filed the above said suit for Declaration of Legal Heirs of deceased 1) Bommidi Kamalakar Reddy who died on 19-08-2016 and 2) Bommidi Manjubhargavi who died on 08-03-2021 and the said matter is posted on 08-02-2024. If any person/s are having any claim or objection, then they may appear before the above said Hon'ble Court on the said date at 10.30 a.m. either in person or through the counsel, failing which the matter will be decided in your absence as per law.

SCHEDULE OF PROPERTY-A

All that the Piece and parcel of the Plot No. 23, admeasuring 193 Sq. Yards, or 161.34 sq meeters , forming part of approval layout of venkateshwaranagar colony, in survey No.193, situated at Rampally Village, under Keesara mandal and G.P. Rampally, R.R Dist now Medchal-Malkajgiri District, Telangana State. is bounded by North: 20' Wide Road.
South: Sy.No. 196,198,199
East: Plot No.24
West: Plot No.22

SCHEDULE OF PROPERTY-B

All that the Piece and parcel of the Plot No.38, admeasuring 250 Sq. Yards., or 209.0 sq meeters in survey No.196,198/1, and 199, situated at Rampally Village, Keesara Mandal, Ranga Reddy District now Medchal-Malkajgiri District, Telangana State.,
North : 30' Wide Road.
South : Plot No.07
East : 25' Wide Road
West : Plot No.37

// BY ORDER OF THE HON'BLE COURT //
MANTRI VENKATESH
Advocate

ప్రభుత్వం సలహాదారులను నియామకం పట్ల హర్షం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్
నాంపల్లి ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతిని ధిగా మాజీ ఎంపీ మల్లు రవి, సీఎం సలహా దారుగా మాజీ ఎమ్మెల్యే వేం నరేం దర్ రెడ్డి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వ్యవహారాల సలహా దారుగా మాజీ మంత్రి షబ్బీర్ అలీ, ప్రొటో కాల్, ప్రజా సంబంధాల సలహా దారుగా వేణుగోపాల్‌ను నియమించడం పట్ల తెలం గాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శాగంటి సోమయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం నాంపల్లిలో ఆయన మాట్లా డుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రజా పాలనకు పెద్ద పీట వేస్తుందనడానికి ఇదొక చక్కటి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలతో, ఉద్యోగులతో సత్సంబంధాలు కలిగిన వారిని గుర్తించి సముచితమైన స్థానం కల్పించడంతో పాటుగా కేబినెట్ హోదా ఇవ్వడం సంతో షించదగ్గ విషయమన్నారు. వీరికి పదవులు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కొత్త ఓటర్ల పేరు నమోదు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్
ఎన్నికల సంఘం కొత్త ఓటర్లు పేరు నమోదు చేసుకో వాలని ఎన్నికల సంఘం పిలుపు నిచ్చింది. ఆదివారం గోషా మహల్ నియోజకవర్గం ఓటరు నమోదు ప్రక్రియ నిర్వహించారు. జనవరి ఒకటి నాటికి 18 ఏండ్లు నిండిన వారు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని ఆర్‌పి స్వాతి సూచి ంచారు. ఈకార్యక్రమంలో ఆశా వర్క ర్ లురమా, సుధారాణి, బాలలక్ష్మి, దుర్గేశ్వరి, అర్‌పిలు మమత, నాగశ్రీ పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు
బీసీలకు 8 స్థానాలు కేటాయించాలి



- బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ

నవతెలంగాణ-ముషీరాబాద్
రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీసీలకు అన్ని రాజ కీయ పార్టీలు 8 స్థానాలను కేటా యించాలని బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ డిమాండ్ చేశారు. బీసీ భవన్ బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం విద్యానగర్ బీసీ భవన్ లో బీసీ సేన నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశా నికి జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ హాజరై మాట్లాడుతూ. ఎన్నికలకు ముందు బీసీలకు 34 అసెంబ్లీ స్థానాలు కేటాయిస్తామని 22 స్థానాలకే పరిమితం చేసి బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని తెలిపారు. రాబోవు పార్ల మెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో సహా అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 8 స్థానాలు కేటా యించాలని డిమాండ్ చేశారు.అధికారంలో లేనప్పుడు బీసీ నాయకులతో ఊడిగం చేయిం చు కునే రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల సమయంలో పార్టీలోకి వలస వచ్చిన తమ సొంత సామాజికవర్గ నాయకులకు టికెట్లు కేటాయించి బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014,19 పార్లమెంటు ఎన్నికలకు ముందు మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గంలో పార్టీ కోసం పనిచేసిన బీసీ సామాజిక వర్గానికి చెందిన బండారి శాంతి కుమార్‌కు బిజెపి పార్టీ తీరని అన్యాయం చేసిందని పార్లమెంటు సీట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలోమరోసారి బీసీలనుఓట్లు వేసే యంత్రాలుగానే వాడు కోవాలని చూస్తే బీసీ శ్రేణు లు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. బీసీలకు ఎనిమిది పార్ల మెంట్ స్థానాలు కేటాయించిన వారికి మా మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్, రాష్ట్ర వర్కి ంగ్ ప్రెసిడెంట్ శ్రీశైలం యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరాటే ఎత్తినే చెన్నయ్య, వెంకటేష్ యాదవ్, సెలేటి వెంకటేష్ ముదిరాజ్, బాలస్వామి, గొడుగు నర్సిములు, రమేష్, చందు, సందీప్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సోషలిజంతోనే సమస్యలకు పరిష్కారం

- లెనిన్ స్ఫూర్తిని కొనసాగిద్దాం.. భావితరాలకు బాటలు వేద్దాం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్
సోషలిజంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్.బోస్ అన్నారు.రష్యా విప్లవో ద్యమ నిర్మాత కార్మిక వర్గాన్ని అధికారంలోకి తీసుకువచ్చిన కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతిని సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆదివారం హిమాయత్ నగర్ లోని ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కార్య కర్తలను ఉద్దేశించి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్. బోస్ మాట్లాడుతూ లెనిన్ సమకాలీన పరిస్థితులను అధ్యయనం చేసి పరిస్థితులకు అనుగుణంగా మార్క్సిజాన్ని అన్వయించి అక్టో బర్ విప్లవాన్ని విజయవంతంలో కీలక పాత్ర పోషించడం జరిగి ందని, ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరా టాలు నిర్వహిస్తున్న వివిధ ప్రజాస్వామ్య, ఉదారవాద, కార్మిక వర్గ సంఘాలను, పార్టీలను ఏకం చేసి రెండవ ఇంటర్నేషనల్ నిర్వ హించి కార్మిక, కమ్యూనిస్టు ఉద్యమానికి ఒక దిక్సూచి ఇవ్వడం జరి గిందని గుర్తు చేశారు.ఎత్తుగడలు, వ్యూహాలను రచించడంలో అత్యంత అరితేరిన మేధావి కామ్రేడ్ లెనిన్ అని కొనియాడా రు. కార్మికవర్గేతర రాజకీయ పార్టీలు సృష్టిస్తున్న సిద్ధాంత గందరగోళ పరిస్థితుల నుంచి కమ్యూనిస్టు పార్టీని సరైన పంథలో నడిపిం చడానికి అనేక రచనలు చేసి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి ఊ పిరి పోయడం జరిగిందన్నారు.నిరంకుశ జార్ చక్రవర్తికి వ్యతిరే కంగా జరుగుతున్న పోరాటంలో తన అన్నను ఉరిశిక్ష వేయడాన్ని జీర్ణించుకోలేని లెనిన్ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో చేరి రైతులు, కార్మికులు, దోపిడికి గురవుతున్న ప్రజలను సమీకరణ చేసి నిరం కుశ జార్ చక్రవర్తి ప్రభుత్వాన్ని కూలదోయడంలో అత్యంత క్రియా శీలక పాత్ర పోషించడం జరిగిందని వివరించారు. అనం తరం వచ్చిన ప్రభుత్వం జార్ చక్రవర్తి లాగా పరిపాలన కొనసా గిస్తున్న క్రమంలో ఫిబ్రవరి నుంచి అక్టోబర్ మహా విప్లవం విజయ వంతం అయ్యే వరకు నిరంతరం ప్రభుత్వంపై రాజీలేని సైద్ధాంతిక పోరా టం కొనసాగించి కార్మిక వర్గ రాజ్యాన్ని నిర్మాణం చేయడం జరిగిం దని, మార్క్స్, ఎంగెల్స్ కలలను లెనిన్ నిజం చేస్తూ భవి ష్యత్తు తరాలకు సోషలిస్టు దేశాలు ఎట్లా ఆదర్శంగా ఉండాలో రష్యాను తీర్చిదిద్దిన మహా నాయకుడు లెనిన్, ఒక విప్లవ లెనిన్ ప్రసంగి స్తున్న క్రమంలో జరిపిన కాల్పుల మూలంగా తర్వాత తను అనారో గ్యం పాలై మరణించడం అత్యంత విషాదమని, ప్రపంచ కమ్యూ నిస్టు ఉద్యమానికి తీరని నష్టం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లెనిన్ ఆశయాలను కొనసాగించడం అంటే దోపిడికి గుర వుతున్న పీడిత ప్రజలు ఏకం చేస్తూ కొత్త తరహాలో పరిస్థి తులకు అనుగుణంగా సిద్ధాంతాన్ని అన్వయించుకునే ఉద్యమాన్ని నిర్మిం చడమేనని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి, జిల్లా సహాయ కార్యదర్శులు కమతం యాద గిరి, స్టాలిన్, శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు పి.ప్రేమ్ పావని, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఎస్.శ్రీకాంత్, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసిం హ, రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మినారా యణ, కౌన్సిల్ సభ్యులు చెట్టు కింద శ్రీనివాస్, రాజమౌళి పాల్గొన్నారు.

రాజకీయాలను మతానికి దూరంగా ఉంచాలి



- ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్
రాజకీయాలను మతంతో కలపడాన్ని వ్యతిరేకిస్తూ అ యోధ్యలో రామమందిరం, రాముడు అందరికీ చెందిన వాడు కాబట్టి రాజకీయాలను మతానికి దూరంగా ఉంచా లని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ సూచించారు.ఆదివారం హిమాయత్ నగర్, లి బర్టీలోని ఆప్‌రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ జనవరి 22న అయోధ్యలో రామమందిరం శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ, పవిత్రో త్సవం పురస్కరించుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రా లు, మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో రామ్ ధున్, సుందర కండ, సత్యనారాయణస్వామి వ్రతం, మహా హారతి, మహా ప్రసాద్ వంటి కార్యక్రమాలు జరుగు తాయని తెలిపారు. రాముడి పేరుతో ఓట్లు దండుకోవడం చేయకుండా దేశ శాంతి, ఆనందం, పురోగతి కోసం, ఆమ్ ఆద్మీ పార్టీ 'రామ రాజ్యం' ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు సేవ చేస్తుందన్నారు.అనంతరం ఆప్ తెలంగాణ రాష్ట్రకోర్ కమి టీ సభ్యులు బుర్ర రాము గౌడ్ మాట్లా డుతూ అయోధ్యలో రామమందిరాన్ని అడ్డంపెట్టుకొని రామరాజ్యం కాకుండా కార్పొరేట్ల రాజ్యం తీసుకురావ డానికి బీజేపీ ప్రయత్ని స్తు ందని ఆరోపించారు.
ఆప్ రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వై.పురుషోత్తంరెడ్డి, స్వర్ణ సుబ్బారావు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతుల దేశవ్యాప్త ఆందోళన సందర్భంగా ప్రధాని మోడీ రైతులకు కనీస మద్దతు ధరతో పాటు అన్ని సమస్యలు పరిష్కరి స్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆరోపిం చారు. రైతు బీమా ను 58 ఏళ్ల నుండి 65కు పెంచాలని, రైతు రుణమాఫీ చేసి, కొత్త రుణాలను పెంచాలని, ధరణ 'ని పూర్తిగా ఎత్తివేసి, ప్రక్షాళన చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో ఆప్ నేతలు జి.సతీష్ కుమార్, కొడంగల్ శ్రీనివాస్, నాగరాజు, శివాజీ, టి.రాకేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కోల్పోతున్న చేతి వృత్తిదారులను ప్రభుత్వమే ఆదుకోవాలి

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ-హిమాయత్ నగర్
ప్రపంచీకరణ ఫలితంగా వేగంగా ఉపాధి కోల్పోతున్న చేతి వృత్తిదారులను ప్రభుత్వమే ఆదుకోవాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. అనేక మంది చేతి వృత్తిదారులు ఉపాధి దొరకక వీధిన పడి ఆకలి చావులు, ఆత్మహత్యలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం హిమాయత్ నగర్, అమృత ఎస్టేట్స్ లోని రాష్ట్ర చేతి వృత్తిదారుల సంఘం కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రజక వృత్తిదారుల సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డితో కలిసి కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ వృత్తికులాలు, ఫెడరేషన్లు, పేద బీసీ కులా లకు అందజేయవలసిన రుణాలు, సబ్సిడీలు, పథకాలు అంద జేయకుండా గత ప్రభుత్వం శూన్య హస్తం చూపించిందన్నారు. రాష్ట్రంలోని చేతి వృత్తులను కాపాడుకోవడానికి నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సాహాలను, సబ్సిడీలను అందించాలని కోరా రు.సమస్యల పరిష్కరానికి చేతి వృత్తిదారులంతా ఏకమై ఉద్యమం చేపట్టాలని సాంబశివరావు సూచించారు.అనంతరం చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ శారీరక శ్రమకు మాత్రమే పరిమితమై వృత్తిని కొనసాగిస్తున్న రజకులు అభివృద్ధికి ఆమడ దూరంలో జీవిసు న్నారని, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో బట్టలు ఉతికి సేవలం దించేందుకు అవసరమైన నీరు, దోబీఘాట్‌లు, విద్యుత్తు సౌకర్యం లేక అరకొర సౌకర్యాలతో వృత్తిని కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వాషెర్ మాన్ సొసైటీలను బలోపేతం చేసి దోబీఘా ట్‌లను ఆధునీకరించాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర చేతి వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ మాట్లా డుతూ దేశంలో బీసీ కులగణన చేపట్టకపోవడం వల్ల బీసీలు విద్య ఉపాధి, ఉద్యోగ రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెంటనే ఓబీసీ కులగణన చేపట్టి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ, ఉపాధ్యక్షులు గోరుగంటి కృష్ణ, నాయకులు జి.నరేందర్, ఎ.విజయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్ కుమార్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



- కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మెన్ నారాయణ
- మాజీ మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డి చేతుల మీదగా క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ముషీరాబాద్
రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలు వెంటనే పరి ష్కరించాలి అని కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మెన్ నారాయణ అన్నారు. బీఆర్‌టీయూ అనుబంధ హెచ్‌ఎం డబ్ల్యుఎస్ఎస్‌బి కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లా యిస్ యూనియన్ రూపొందించిన క్యాలెండర్ ను బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి కనీస వేతనాల సలహా మం డలి మాజీ చైర్మెన్ నారాయణ ఆధ్వర్యంలో జరిగింది. బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రూప్ సింగ్, బీఆర్‌టీ యూ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ యూనియన్ జన రల్ సెక్రెటరీ కిరణ్‌కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారత్నం సంతోష్ ఆంజనేయులు బాలకృష్ణ బాలరాజు యాదగిరి నరేందర్ వీరస్వామి బాలాజీ విజయ్ రమేష్ హాజ రయ్యారు. నారాయణ మాట్లా డుతూ. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో హెచ్‌ఎం డబ్ల్యుఎస్, ఎస్‌బి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికు లందరికీ నేరుగా బోర్డు ద్వారానే వేతనాలు చెల్లించేందుకు జీవో నెంబర్ 14/16, 60/21 అమలు ప్రక్రియ సందర్భంగా కేటీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు మిగిలిన కార్మికులకు కేటగిరి అప్డేట్ కొరకు కృషి చేయాలని కోరారు.
బీఆర్‌ఎస్ ప్రభు త్వం పీఆర్సీలో కార్మికులకు భాగ స్వాగతం చేసి ప్రత్యేక శ్రద్ధ చూపించారని కారి ్మకులకు రైస్ కోట్లు స్టీల్ కేటగిరి చేసి సమస్యలు పరిష్క రించి ఇన్సెంటివ్ ఇప్పించారు అని గుర్తు చేశారు. హైద రాబాద్ మహానగరంలో ప్రస్తుత వేతనాలతో బతకడం చాలా కష్టంగా ఉందని ఉద్యోగ భద్రత లేక తీవ్ర ఆందో ళన చెందుతున్నామని, ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి నేరుగా ఎలక్ట్రిసిటీ బోర్డ్ మాదిరిగా బోర్డు ద్వారానే వేతనాలు ప్రభుత్వం చెల్లించే విధంగా సహక రించాలని ఈ సందర్భంగా కోరారు.

బీఆర్‌ఎస్ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షునిగా కొండా శ్రీధర్‌రెడ్డి





నవతెలంగాణ-ముషీరాబాద్
బీఆర్‌ఎస్ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షునిగా సీనియర్ నాయకులు కొండా శ్రీధర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ కొండా శ్రీధర్‌రెడ్డిని నియమించి శుభాకా ంక్షలు తెలియజేసే సన్మానించారు.

నూతన ఓటర్ నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోండి



కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్
నూతన ఓటరు నమోదు,చిరునామా, పేర్లను సవరించుకొని అవకాశం కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఓటర్ ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క రూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్. ఆదివారం డివిజన్ లోని జవహర్ నగర్ కమిటీ హాల్లో ఏర్పాటు చేసిన ఓటర్ ఎన్రోల్మెంట్ కేంద్రాన్ని సందర్శించారు. బీజేపీ నాయకులు ఆకుల సురేందర్, ప్రకాష్ యాదవ్,సాయి కుమార్, ఆన ంద్‌రావు, ఆకుల అభిషేక్,అంగన్వాడీ టీచర్ నర్సమ్మ,మరియు స్థానిక ఎస్‌ఆర్‌టీ వాసులు సాయిలు,మర్రిషెట్టి నర్సింగ్ రావు,శివ,పాల్గొన్నారు.


'రామోజీరావు అధీనంలో పేదల భూములు

- రామోజీఫిల్మ్ సిటీలో బలహీన వర్గాలకు చెందిన 14 ఎకరాల 30 గుంటల భూమి ఆక్రమణ
- మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు



నవతెలంగాణ-హిమాయత్ నగర్
రామోజీ ఫిల్మ్ సిటీలో బలహీన వర్గాలకు చెందాల్సిన 14 ఎకరాల 30 గుంటల భూమి గత 15 ఏళ్లుగా రామో జీరావు అధీనంలో ఉందని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు ఆరోపించారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గోనే ప్రకాష్ రావు మాట్లాడుతూ నాగన్ పల్లి రెవెన్యూ విలేజ్ సర్వే నెం.189, 203 క్రింద 14 ఎకరాల 30 గుంటల భూమి ని వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు 606 మం ది బలహీన వర్గాలకు 200 గజాల చొప్పున ఇండ్ల స్థలాలు కేటాయించారని, ఈ పట్టాలు నాగన్ పల్లి-150, ముక్కు నూర్-33, రాయపోలు-274, పోల్కంపల్లి-149 ప్రజలకు మొత్తం 606 మందికి ఇచ్చారని, రాజకీ య, అధికార పలుకుబడితో గత 15 ఏళ్లుగా పేదలకు చెం దాల్సిన ఈ భూమిని వారికి చెందకుండా రామోజీరావు అడ్డుకుంటున్నారని,ఈ విషయంపై అనేకసార్లు లబ్ధిదా రులు, వివిధ రాజకీయ పార్టీలు అనేక ఆందోళన కార్యక్ర మాలు చేపట్టినా ఇప్పటి వరకు వారికి న్యాయం జరగ లేదన్నారు.లోకంలో జరిగే ప్రతీ సమస్యను, ప్రభుత్వాలే చేసే తప్పదాలను ఎత్తిచూపి నీతులు వల్లించే రామో జీరా వు పేదలకు చెందాల్సిన ఈ భూమిని వారికి చెందకుండా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నిం చారు.ఈ విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి రామోజీరావుపై చర్యలు చేపట్టి పేదల భూ ములను పేదలకు తిరిగి ఇప్పించాలని ఆయన కోరారు.

ఘనంగా సీతారాముల కల్యాణం





నవతెలంగాణ -సుల్తాన్ బజార్
అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ఠను పురస్క రించుకొని లతామా ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో గోషామ హల్ అసెంబ్లీ పరిధిలోని సీతారాంభాగ్‌లో జగన్నాథ్‌మఠం ఆవరణలో సీతా రామ కల్యాణం రంగరంగ వైభవంగా నిర్వహించారు. లతమ ఫౌండేషన్ చైర్మన్ మాధవిలత ఆధ్వ ర్యంలో వేణుగోపాల స్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించి సీతా రాముల విగ్రహాలను పల్లకిలో ఉంచి కళ్యాణ వేదిక వద్దకు ఊరేగింపుగా తరలి వెళ్లారు. ఈకార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ త్రి దండి రామానుజ వ్రతధర్ జీయర్ స్వామి విశిష్ట అతిథిగా పాల్గొని నిర్వాహకులను ఆశీర్వదిం చారు. స్థానిక మహిళలు భారీ సంఖ్యలో హాజ రైన ఈ వివాహ మహోత్సవ అనంతరం ప్రసాద వితర ణతో కార్యక్రమం సంపన్నమైంది.ఈ సందర్భంగా మాధవిలత మాట్లాడుతూ.. ఎన్నో పోరా టాల అనంతరం ఆయోధ్యలో 22 తేదీన భక్తుల కల కల సాకారమవుతున్న విషయాన్ని గుర్తు చేశారు. వివిధ ప్రాంతాలలో లతామా ఫౌండేషన్ ద్వారా హైదరాబాదు పార్లమెంటు పరిధిలోని ఆరు ప్రాంతాలలో నిర్వహించబడుతున్న ఈ కళ్యాణాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని భగవాన్‌రామ్ వారి ఆశ్వీ రచనాలు పొందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాలలో శ్రీ శ్రీ శ్రీ త్రిద ండి రామానుజ వ్రతధర్ జీయర్ స్వామి , చైర్మన్ మాధవిలత ,స్థానిక దేవాలయ కమిటీ సభ్యులు అజ య్ స్వామి, టిల్లు కృష్ణ, శ్రీనివాస్ యాదవ్, అనిల్ బజాజ్, దినేష్ సింగ్, ఆంజనేయులు, శంకరరావు, రాధాకృష్ణ, చిన్న, యమున్ సింగ్, పవన్ పలువురు స్థానికులు పాల్గొన్నారు.

దేశ ధర్మ రక్షణ కోసం యాగాలు చేయాలి





- శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీయ మహా స్వామి
- ఎన్టీఆర్ స్టేడియంలో భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా ప్రారంభమైన కోటి ప్రత్యాంగీర మహాయాగం

నవ తెలంగాణ - ముషీరాబాద్
సమస్త మానవాళి శ్రేయస్సు, దేశ ధర్మ రక్షణ కోసం యాగం చేయల్సిన అవసరం ఉందని శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వ రానంద సరతి మహాస్వామి పేర్కొన్నారు. శ్రీ సిద్ధేశ్వరనంద భారతి మహాస్వామి 88వ అవతరణ ఉత్సవాన్ని పురస్క రించుకొని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వర పీఠం ఆధ్వర్యంలో ఆది వా రం నగరంలోని ఎన్టిఆర్ స్టేడియంలో ఈనెల 21వ తేది నుంచి 28వ తేది వరకు నిర్వహించ తలపెట్టిన కోటి ప్రత్యాంగీర మహాయాగాన్ని స్వామికి అగ్ని మండలంతో 'దీపారాదన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ. దేశంలోని అరిష్టాన్ని, అవినీతి అక్ర మాల నివారణకు యాగాలు చేయడానికి ప్రజలు సంకల్పి ంచాల న్నారు. ఎనిమిదిరోజులపాటు జరిగే ఈ యాగంలో 25వేల కేజీల ఎండు మిరుపకాయలతో భారీఎత్తున ఈ యాగాన్నినిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కుర్తాళం దేశ్వర పీఠం ఆస్తాన పండితులు మహాచావుల రమేష్ శర్మ మాట్లాడుతూ, యావత్ ప్రపంచం ఎదురుచూస్తున్న భవ్యమైన రామమందిరంలో రాముని విగ్రహ ప్రాణ ప్రతి సందర్భంగా 22 వ తేదిన 108 నది జలాలు ఐదు సముద్రజలాల నుంచి ప్రత్యేకంగాతీసుకువచ్చిన జలాలతో శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేకం బారీ ఎత్తున ఎత్తున నిర్వహించడం జరుగుతుందనితెలిపారు. 23వ తేదిన జగద్గురువులు మహాదర్బార్ సేవ, 24న సిద్ధి బుద్ధి, సమేత వరసిద్ధి వినాయక కల్యాణం, 25న సరస్వతి బ్రహ్మదేవ కల్యాణం, 26న ధనలక్ష్మి నారాయణకల్యాణం, 27న కాళీ కాళభైరవ కళ్యాణం, 28న మహేశ్వర కళ్యాణం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమ్యానంద భారతి స్వా మినీ, పీఠం కో ఆర్డినేటర్ మునిపల్లె శ్రీనివాస్, చీఫ్ ఆప రేటింగ్ ఆఫీసర్ మోచర్ల శశిభూషణ్ తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదవితరణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సారస్వత పరిషత్‌కు సహకారం

మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ



నవతెలంగాణ-సుల్తాన్ బజార్
తెలంగాణ సార స్వత పరిషత్తు అధ్య క్షులు ఆచార్య ఎల్లూ రి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య ఆదివారం సాంస్కృతిక, పర్యా టక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావును మర్యా దపూర్వకంగా కలిశారు. 1943 వ సంవత్సరంలో లోకనంది శంకర నారాయణరావు, సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు వంటి పెద్దలు తెలుగు భాషా పరిరక్షణ కోసం నెలకొల్పారని, నాటి నుంచి పరిషత్తు తన కృషిని కొనసాగిస్తూనే ఉన్నదని తెలిపారు. మంత్రి కృష్ణారావు పరిషత్తు 8 దశాబ్దాల కృషిని గురించి తెలుసుకుని ఆసక్తి కనబరిచారు. ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

స్టార్టప్ ప్రపంచంలో మహిళా వ్యవస్థాపకులు తామేంటో నిరూపించుకుంటున్నారు. నెట్‌వర్కింగ్ నుండి మొదలుపెడితే నిధుల సేకరణ వరకు ఎన్నో అడ్డంకులు ఎదుర్కొంటూ అభివృద్ధి పథంలో దూసుకెళుతున్నారు. ఎంత ధైర్యంగా ఉన్నా ఈ సమాజంలో మహిళలకు అంత అనుకూలమైన పరిస్థితులు లేవు. మిగిలిన రంగాలలో మాదిరిగా మహిళా పారిశ్రామికవేత్తలు కూడా ఏదో ఒక రూపంలో సమస్యలు అనుభవిస్తూనే ఉన్నారు. వాటన్నింటినీ ఎదుర్కొంటూ వివిధ రంగాలలో వారి కంటూ ఓ ప్రత్యేక ముద్ర వేసుకుంటున్నారు. అలాంటి వినూత్నమైన ఉత్పత్తులు చేస్తూ, సమాజానికి వివిధ రూపాల్లో సేవలు అందిస్తున్న కొందరు మహిళా స్టార్టప్‌ల గురించి ఈ రోజు తెలుసుకుందాం...



మానసిక ఆరోగ్యం గురించి

ఐఐటీ పూర్వ విద్యార్థులైన **పునీతా మిట్టల్, మహక్ మహేశ్వరి** మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టారు. దాని కోసం ఓ పీర్ ప్లాట్‌ఫారమ్‌ను నిర్మించారు. వివిధ అంశాలపై శిక్షణ పొందిన వారు ఒకరితో ఒకరు సంభాషించుకుంటూ మానసిక ఆరోగ్యం, మానవ సంబంధాలు, జీవిత ఎంపికలు, ఉద్యోగం, సంతాన సాఫల్యంతో పాటు మరెన్నో వారి మనసుకు నచ్చిన విషయాల గురించి చర్చించుకుంటారు. ఎలాంటి సమస్య ఎదుర్కొంటున్నా వాటికి పరిష్కారం కోసం అవసరమైన వీడియోలను కూడా వీరు అందుబాటులో పెట్టారు. ఈ పీర్ గ్రూప్‌లు తమకెంతో ఉపయోగంగా ఉన్నాయని చాలా మంది అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కనుక తాము విజయం సాధించినట్టే అని ఆ స్నేహితులు భావిస్తున్నారు.



వ్యాపారంలో ఆమె ముద్ర

ఇటీవల జరిగిన జాతీయ స్టార్టప్ డే సందర్భంగా WISER వారు విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశంలో మహిళల నేతృత్వంలోని స్టార్టప్‌ల సంఖ్య కేవలం ఐదేండ్లలో 10 నుండి 18శాతానికి పెరిగింది. 2017లో భారతీయ పర్యావరణ వ్యవస్థలో 6,000 స్టార్టప్‌లు ఉన్నాయి. ఇందులో 10శాతం వాటికి మహిళలు నాయకత్వం వహిస్తున్నారు. 2022కి ఈ సంఖ్య 80,000కి పెరిగింది. ఇప్పుడు మహిళా వ్యవస్థాపకులు 18శాతం వాటాను కలిగి ఉన్నారు.

తల్లి పాల నగలు



2019లో **ప్రీతీ మాగో**.. తల్లి పాలు, పిల్లల వెంట్రుకలు, బొడ్డు తాడు భాగాలు, రక్తం... ఇలా మరిన్నింటితోనో స్మారక ఆభరణాలను తయారు చేస్తూ 'మ్యాజిక్ ఆఫ్ మెమొరీస్'ను ప్రారంభించారు. ప్రీతీ మొదట్లో జుట్టు, తల్లి పాలతో తన ఉత్పత్తులను ప్రారంభించారు. ఆపై బొడ్డు తాడు భాగాలు లేదా ప్రియమైన వారి బట్టల ముక్కలను ఉపయోగించి కొత్త ఉత్పత్తులను సృష్టించడం కొనసాగించారు. ఆమె చేస్తున్న ఈ ఉత్పత్తులు అలంకరణకు మాత్రమే కాదు భవిష్యత్తులో ఆ పిల్లల వైద్యానికి కూడా ఉపయోగపడతాయి. ఇలా రెండు విధాలుగా ఉపయోగించుకునే విధంగా ఆమె ఆభరణాలను సృష్టిస్తున్నారు. ప్రస్తుతం ఉంగరాలు, లాకెట్టులు, కంకణాలను తయారు చేస్తున్నారు.

ఏఐ ద్వారా సాధికారత

షీనా గిల్... తన వ్యక్తిగత ప్రయాణంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. రెండవ సారి గర్భం ధరించినపుడు అనుభవించిన బాధ ఆమెను ఓ వ్యాపారవేత్తగా మార్చింది. అదే 2020లో కాగ్నిటివ్‌కేర్‌లో చీఫ్ గ్రోత్ ఆఫీసర్‌గా చేరేలా చేసింది. తాను సమస్య ఎదుర్కొంటునపుడు తల్లీ పిల్లల ఆరోగ్య ప్రమాదాలను అంచనా వేయగల సాంకేతికత లేకపోవడం ఆమెకు బాధ కలిగించింది. అందుకే హెల్త్‌కేర్ వ్యవస్థాపక సభ్యురాలిగా మారారు. ఏఐ(ఆర్టిఫిషల్ ఇంటిలిజన్సీ) ప్లాట్‌ఫారమ్‌ను రూపొందించారు. గర్భధారణ సమయంలో మధుమేహం, రక్తహీనతతో పాటు మరెన్నో సమస్యలను ఇది చాలా త్వరగా కనిపెడుతుంది.



స్క్రీన్ సమయాన్ని తగ్గించి...

మహమ్మారి సమయంలో **నేహా శర్మ, సౌమ్య జగన్నాథ్** తమ పిల్లల స్క్రీన్ సమయం పెరగడం గురించి ఆందోళన చెందారు. పరిష్కారాల కోసం వెతకడం ప్రారంభించారు. కానీ ఫలించలేదు. ఈ శోధన వారిని ఓ సంస్థను స్థాపించేలా చేసింది. సెప్టెంబర్ 2022లో Vobble ప్రారంభించేందుకు వారు తమ ఉద్యోగాలను విడిచిపెట్టారు. Vobble అనేది ఆడియో కథనాలు, గేమ్ షోలు, సంగీతం వంటి కార్యకలాపాలతో నిండి వుంటుంది. 4-10 ఏండ్ల పిల్లల కోసం ఆడియో ప్లాట్‌ఫారమ్ ఇది. 1,000 నిమిషాల కంటే ఎక్కువ కంటెంట్ కలిగిన బెంగళూరుకు చెందిన ఈ కంపెనీ ఆగస్టు 2023 నుండి 200 మంది సబ్‌స్క్రైబర్‌లను సంపాదించి రూ. 6 లక్షల ఆదాయాన్ని పొందింది. 'పిల్లల దృష్టిని స్క్రీన్ నుండి ధ్వనికి మార్చడం మా సంస్థ ప్రధాన లక్ష్యం. అందులో మేము విజయం సాధించాం' అని శర్మ చెప్పారు.



చర్మ సంరక్షణ...

రిన్జింగ్ చోడెన్ భూటియా ఆర్గానిక్ స్కిన్‌కేర్ ఉత్పత్తుల కోసం 'అగాపి సిక్కిం'అనే సంస్థను స్థాపించారు. ఆమె గిరిజన మహిళలతో సబ్బులను తయారు చేయిస్తూ వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా సహకరిస్తున్నారు. అమెరికాలో ఉద్యోగం చేసే ఆమె తన మేనత్తను స్ఫూర్తిగా తీసుకుని ఈ రంగంలోకి ప్రవేశించారు. భూటియా ఇప్పుడు తన వంటగదితో పాటు చుట్టూ ఉండే మొక్కలను ఉపయోగించి చేతితో సబ్బులు తయారు చేయిస్తున్నారు. పసుపు, కలబంద వంటివి కూడా ఇందులో ఉంటాయి. కరోనా తర్వాత భూటియాకు సిక్కింలోని స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ కెపాసిటీ బిల్డింగ్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి గ్రామంలోని 21 మంది మహిళలకు చేతితో సబ్బులు, చర్మ సంరక్షణ ఉత్పత్తులను ఎలా తయారు చేయాలో శిక్షణ ఇప్పించే అవకాశం వచ్చింది. గిరిజన మహిళలకు ఉపాధి కల్పిస్తున్న అగాపి సిక్కిం ఇప్పుడు కేవలం వ్యాపారం మాత్రమే కాదు సామాజిక అభివృద్ధిలో కూడా భాగం అయ్యింది.





మహిళల ఆరోగ్యం కోసం



యుక్తవయసు నుండి మెనోపాజ్ వరకు మహిళలు హార్మోన్ల అసమతుల్యతతో అనేక పోరాటాలు చేస్తుంటారు. ఈ ప్రభావం వారి మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్రంగా ఉంటుంది. ముంబై నివాసి, కార్పొరేట్ ఉద్యోగి అయిన **రిచా పెండకే** ఈ సమస్యలను పరిష్కరించేందుకు సరైన ఉత్పత్తుల కోసం శోధించడం మొదలుపెట్టింది. మందులతో కాకుండా పోషక ఆహారంతో హార్మోన్లను బ్యాలెన్స్ చేసుకోవడం గురించి తెలుసుకుంది. భర్తతో కలిసి 2019లో న్యూట్రిజోన్ స్థాపించింది. ముంబైలో ప్రధాన కార్యాలయం ఉన్న ఈ స్టార్టప్ ఇప్పుడు విపరీతమైన జనాదరణ పొందింది. మొదట్లో నెలకు 1,600 ఆర్డర్‌లతో ప్రారంభించిన న్యూట్రీజోన్ ఇప్పుడు 7,500 ఆర్డర్‌లను అందిస్తోంది.

రైతులకు సహకరిస్తూ...



నిధి పంత్... వ్యవసాయం పట్ల ఉన్న ఆసక్తి ఆమెను మహిళా రైతుగా మార్చేసింది. వ్యవసాయంలో స్వయంగా శిక్షణ కూడా తీసుకున్నారు. అంతేకాదు మైక్రో ఎంట్రప్రెన్యూర్స్‌గా మారి రైతులకు సహాయం చేస్తున్నారు. ఫలితంగా వారి కుటుంబ ఆదాయాన్ని ఏటా 100-200శాతానికి పెంచుకుంటున్నారు. ఆహార వృధాను తగ్గించడంలో రైతులకు సాంకేతిక పరిష్కారాలను అందిస్తున్నారు. రైతులకు ఆన్‌లైన్ ద్వారా మార్కెటింగ్ సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నారు. ప్రస్తుతం 45 రకాల విభిన్న ఆహార పదార్థాలను (పండ్లు, కూరగాయలు, పప్పులు, ధాన్యాలు, గింజలు, సుగంధ ద్రవ్యాలు, టీ, కాఫీ, పాలు, ప్రత్యామ్నాయ ప్రొటీన్లు) ప్రాసెస్ చేయగల సౌర శక్తితో నడిచే డీహైడ్రేషన్ సిస్టమ్‌ను ఆమె ఏర్పాటు చేశారు. దీని కోసం కరెంట్‌తో పని లేదు. అలాగే కోల్డ్ స్టోరేజీ అవసరం లేకుండా రైతులు తమ ఉత్పత్తులను ఎక్కువ కాలం నిల్వ చేయవచ్చు. ప్రస్తుతం ఆమె మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాలలో 1,200 మంది సూక్ష్మ పారిశ్రామికవేత్తలు, 60,000 మంది చిన్న రైతులతో కలిసి పని చేస్తూ ఏడాదికి 60,000 టన్నుల ఉత్పత్తులను ప్రాసెస్ చేస్తుంది.

ఇట్ల చేద్దాం

పిల్లల్లో పెద్దల్లో ఆకలి మందగించడం ఏదొక సందర్భంలో ఎదురవుతూనే ఉంటుంది. దీని నుంచి బయట పడాలంటే జీలకర్ర, బెల్లం చెంచా చొప్పున కలిపి రోజుకు మూడు సార్లు తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.



కారు వెళ్లింది సర్వీసింగ్‌కే...షెడ్డుకు కాదు

(మొదటిపేజీ తరువాయి)

సీఎం రేవంత్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలోనే సూచించారని తెలిపారు. వారి మాటలనే తాను గుర్తు చేశానని వివరించారు. దానిపై డిప్యూటీ సీఎం భట్టి స్పందిస్తూ, విధ్వంసకర మనస్తత్వమంటూ వ్యాఖ్యానించటం శోచనీయమన్నారు. నిజాలు మాట్లాడితే విధ్వంసకర మనస్తత్వమా అంటూ ప్రశ్నించారు. ఇప్పుడు కూడా తాను అదే మాటకు కట్టుబడి ఉన్నాననీ, జనవరి కరెంటు బిల్లులన్ని కాంగ్రెస్ అధినేత సోనియాకే పంపాలని ప్రజలకు సూచించారు. ఈ విషయంలో పార్టీ ఎమ్మెల్యేలు ప్రజలను సమాయాత్తం చేయాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నదనీ, దాన్ని ప్రజాకోర్టులోనే ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ రెండు కలిసి తెలంగాణ గొంతుకైన బీఆర్ఎస్‌ను ఖతం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యలు చూసినా, ఆంధ్రజ్యోతి ఎమ్‌డీ రాధాకృష్ణ కొత్తపలుకు చూసినా ఇదే విషయం అర్థమవుతోందని అన్నారు. బీఆర్ఎస్ ను ఫినిష్ చేసేందుకు రేవంత్‌కు సహకరిస్తానంటూ ప్రధాని మోడీ చెప్పినట్టు రాధాకృష్ణ వివరించారని తెలిపారు. దీన్ని బట్టి బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేననే విషయం స్పష్టమవుతోందన్నారు. లోపాలను సరిదిద్దుకుని ముందుకెళదామని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలకు సూచించారు. పటిష్ట నిర్మాణం ద్వారా బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాలని కోరారు.

ఇది పరీక్షా సమయం

- పార్లమెంటు ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు గెలవాలి: మాజీ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్‌కు ప్రస్తుతం కొంత కష్టకాలం కొనసాగుతోందనీ, ఒక రకంగా ఇది పార్టీకి పరీక్షా సమయమని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు వ్యాఖ్యానించారు. అందువల్ల తమకు భవిష్యత్ లేదనే ఆందోళనతో కార్యకర్తలు బాధ పడొద్దని సూచించారు. భవిష్యత్తులో వచ్చేది మళ్లీ బీఆర్ఎస్సేనని ధీమా వ్యక్తం చేశారు. పరీక్షా సమయాన్ని తట్టుకుని ఎక్కువ ఎంపీ సీట్లలో గెలిచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మల్కాజిగిరి నియోజకవర్గ సన్నాహక సమావేశం సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ మార్చి 17తో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి 100 రోజులు పూర్తవుతుందని చెప్పారు. అప్పటికి పార్లమెంటు ఎన్నికల కోడ్ వస్తుందని తెలిపారు. ఆ పేరుతో కాంగ్రెస్ తన హామీల అమలును వాయిదా వేసే అవకాశముందని హెచ్చరించారు. కోడ్ వచ్చే లోపే ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందుకనుగుణంగా బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు.

రేవంత్ చెప్పేదొకటి... చేసేదొకటి

- అవన్నీ వృధా నియామకాలు : బీఆర్ఎస్ సీనియర్ నేత రావుల శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ సలహాదారులు ఎందుకు అంటూ నేటి సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారనీ, కాని తాను ముఖ్యమంత్రి అయ్యాక నలుగురు సలహాదారులను ఆయన నియమించుకున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత రావుల శ్రీధర్ రెడ్డి విమర్శించారు. రేవంత్ చెప్పేదొకటి...చేసేదొకటంటూ ఆయన విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో రావుల విలేకరుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సలహాదారుల వ్యవస్థ అసలే ఉండదంటూ గతంలో చెప్పిన రేవంత్ ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

లెనిన్ ఓ కాంతి శిఖరం

(మొదటిపేజీ తరువాయి)

చెప్పొచ్చున్నారు. భౌతిక వాదాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత విప్లవ కారులపైనే ఉందన్నారు. ఆ వాదాన్ని రక్షించుకోకపోతే..భావవాదం విస్తారంగా ప్రజల్లో వ్యాపిస్తుందనీ, అది విప్లవానికి ఆటంకంగా తయారవుతుందని చెప్పారు. భౌతికవాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లకపోవడం వల్ల నేడు మన దేశంలో భావవాదం విస్తృతంగా చలామణి అవుతున్నదన్నారు. అధికారాన్ని కాపాడుకునేందుకు భావవాదం పాలకులకు ఒక ఆయుధంగా మారిందని చెప్పారు. దోపిడీని రక్షించటమే భావవాదం లక్షణమని లెనిన్ విశదీకరించారని గుర్తుచేశారు. రాజకీయ, సామాజిక, విద్యా తదితర అన్ని వ్యవస్థల్లో భావవాదం ఇమిడి ఉంటుందనీ, దాన్ని నిలువరించే బాధ్యత విప్లవకారులదేనని నొక్కి చెప్పారు. కాలం మారుతున్న కొద్దీ కొత్తకొత్త సవాళ్లు ముందుకు వస్తుంటాయనీ, వాటికనుగుణంగా మన ఆలోచనలు కూడా మార్చుకోవాలని సూచించారు. 1906లో విప్లవం ఓడిపోయిన తర్వాత అంతటా నిరాశ..నిస్పృహలు ఏర్పడ్డప్పుడు లెనిన్ నిబ్బరంగా ఉన్నారన్నారు. ఎన్నో సవాళ్లను ఎదురొడ్డి 1917లో విప్లవాన్ని సాధించారని తెలిపారు. భారతదేశంలో హిందూత్వ భావాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో భావవాదాన్ని రోజువారీ యుద్ధంలో ఎలా ఎదుర్కోవాలో లెనిన్ రచనలు ఉపయోగపడతాయన్నారు. అదే విధంగా ఆర్థిక శాస్త్రంలో కృషి ఎంతో చేశారన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వస్తున్న మార్పులు అర్థం చేసుకునేందుకు ప్రత్యేక రచనలు చేశారన్నారు. 1991లో పరిస్థితి మారిందన్నారు.



భావజాల రంగాన్నంతా పెట్టుబడి తనగుప్పెట్లో పెట్టుకుందన్నారు. ప్రపంచాన్నంతా ఇప్పటికే గుత్తాపెట్టుబడి దారి వర్గం కంట్రోల్ చేస్తుందన్నారు. రండో ప్రపంచ యుద్ధంలో చనిపోయిన వారికంటే..ప్రాంతీయ యుద్ధాల్లో చనిపోయిన వారు 20 రెట్లు ఎక్కువగా ఉంటారని చెప్పారు. ఇంధన వనరులపైన ఆధిపత్యం కోసం తెగల మధ్య ఘర్షణలను సృష్టింటమే సామ్రాజ్యవాద లక్షణమని వివరించారు. సామ్రాజ్య వాదంపై పోరాటంలో శ్రామిక వర్గానికి లెనిన్ గొప్ప ఉత్తేజిమిస్తారని చెప్పారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొన్నారు.

మోడీ ఫొటో పెట్టలేదని...

(మొదటిపేజీ తరువాయి)

ఓ అధికారి చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లోని ఆరు కోట్ల మంది లబ్దిదారుల కోసం ముఖ్యమైన ఆహార వస్తువులను కొనుగోలు చేసేందుకు ఈ మొత్తాన్ని ఉద్దేశించారు. కేంద్రం నిధులు నిలిపివేసిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యాన్ని సేకరించడం ప్రారంభించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 70 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటి వరకూ అందులో 30శాతం మాత్రమే సేకరించగలిగింది.

ఆహారం, పని హక్కులపై ప్రచారం నిర్వహిస్తున్న బెంగాల్ సంస్థ కేంద్ర నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం నియంతృత్వ ధోరణులు ప్రదర్శిస్తూ భయపెట్టాలని చూస్తోందని విమర్శించింది. రాష్ట్రంలో రాజకీయ కక్షతోనే గ్రామీణ ఉపాధి హామీ చట్టం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పథకాలను అడ్డుకుంటున్నారని ఆరోపించింది. కాగా ప్రజా పంపిణీ వ్యవస్థ బహుమతి కాదని, అది పౌరుల హక్కు అని పౌర సమాజ బృందం వ్యాఖ్యానించింది. ఈ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో భాగస్వామ్యాన్ని కొనసాగించాల్సిన కేంద్రం దానికి బదులుగా తన విజయాలపై గొప్పలు చెప్పుకునే విషయం పైనే దృష్టి కేంద్రీకరిస్తోందని విమర్శించింది.

అవిశ్వాసం

(మొదటిపేజీ తరువాయి)

గ్రూపులు అవిశ్వాస తీర్మానాలకు తెరలేపుతున్నాయి. అధికార పార్టీ అండతో పలువురు అసంతృప్త కార్పొరేటర్లు, కౌన్సిలర్లు బీఆర్ఎస్ మేయర్లు, చైర్మెన్లను గద్దెదించేందుకు పావులు కదుపుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో 'అవిశ్వాస' రాజకీయాలు జోరందుకున్నాయి. రాష్ట్రంలో కొత్త సర్కారు కొలువుదీరడంతో గులాబీ పార్టీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు కాంగ్రెస్ వైపు చూస్తుండటంతో ఈ పరిస్థితి నెలకొంది.

ఏడాది, రెండేండ్ల నుంచే అసమ్మతి

నాలుగేండ్ల క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లను బీఆర్ఎస్ గెలుచుకుంది. కానీ, చాలా చోట్ల ఏడాది, రెండేండ్ల నుంచే సొంత పార్టీలోనే అసమ్మతి రాజుకుంది. మేయర్లు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మెన్లు, కౌన్సిలర్ల మధ్య విబేధాలు తలెత్తాయి. నిధుల కేటాయింపుల్లో పక్షపాతం, ప్రాధాన్యత కల్పించకపోవడం వల్ల పలువురు కార్పొరేటర్లు, కౌన్సిలర్లు అసంతృప్తితో రగిలిపోయారు. గతేడాది జవహర్‌నగర్ మేయర్‌తోపాటు మేడ్చల్, దమ్మాయిగూడ, మున్సిపల్ చైర్ పర్సన్లపై అవిశ్వాస నోటీసులిచ్చి తమ ఆగ్రహాన్ని బయటపెట్టారు. కానీ అప్పట్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నందున బీఆర్ఎస్ హైకమాండ్‌తో పాటు అప్పటి మంత్రి మల్లారెడ్డి జోక్యంతో అవిశ్వాసాలకు తాత్కాలికంగా బ్రేకులు పడ్డాయి. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు ముగియడం, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో మరోసారి అవిశ్వాసం అంశం తెరపైకి వస్తున్నది. అధికార పార్టీలో ఉంటే అన్ని రకాలుగా మేలు జరుగుతుందన్న ఉద్దేశంతో మరోసారి నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం. ఇక దమ్మాయిగూడ, మేడ్చల్, ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్లను సైతం గద్దె దించేందుకు రెడీ అవుతున్నట్టు సమాచారం. అంతేకాదు, బోడుప్పల్‌లో 25మంది కార్పొరేటర్లు, ఫిర్జాదిగూడలో 20 మంది కార్పొరేటర్లు ఆయా మున్సిపాల్టీల అవిశ్వాస తీర్మానాలపై సంతకాలు చేసినట్టు సమాచారం. దీనిపై బీఆర్ఎస్ నాయకత్వం త్వరలో సమావేశం నిర్వహించనట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్ మేయర్, చైర్ పర్సన్లను గద్దె దించేందుకు సొంత పార్టీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లే పావులు కదువుతున్నారు.

క్యాంపు రాజకీయాలు

మరో రెండు రోజుల్లో జవహర్‌నగర్ మేయర్‌పై అవిశ్వాసంపై సమావేశం జరుగనున్న నేపథ్యంలో ఆదివారం ఉదయం క్యాంపు రాజకీయాలకు తెరలేపారు. అవిశ్వాసం ఇచ్చిన 19 మంది కార్పొరేటర్లతోపాటు మరొకరు విహార యాత్రకు తరలి వెళ్లారు. నిధుల కేటాయింపులో తమతో ఎలాంటి సంప్రదింపులు లేకుండా మేయర్ కావ్య సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారంటూ వీరంతా అసంతృప్తిగా ఉన్నారు. పరిస్థితి చక్కదిద్దేందుకు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే ఇటీవల కొందరిని విహారయాత్రకు తీసుకెళ్లి వచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కార్పొరేటర్లను కలిసేందుకు మేయర్ కావ్య తీవ్రంగా ప్రయత్నం చేశారు. అవిశ్వాసం ఇచ్చిన వీరు కొత్త మేయర్ ఎన్నిక తర్వాత అధికార కాంగ్రెస్‌లో చేరనున్నట్టు సమాచారం.

వేడెక్కుతున్న రాజకీయం

రాష్ట్రంలో అధికార మార్పిడితో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. రాష్ట్రం అంతటా కాంగ్రెస్ గాలి వీచినా.. జిల్లాలో మాత్రం ఐదు నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ విజయకేతనం ఎగరేసింది. కానీ పార్టీ అధికారంలో లేకపోవడంతో రాజకీయ సమీరణాల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. అధికార పార్టీలో ఉంటే నిధులతోపాటు రానున్న ఎన్నికల్లో పదవులు పొందవచ్చని భావించిన జిల్లాలోని పలువురు కార్పొరేటర్లు, కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కొందరు చేరిపోగా.. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల నాటికి మరికొందరు చేసే అవకాశమూ లేకపోలేదు. ఇక మేయర్, చైర్మెన్ పీఠాలపై గురిపెట్టిన పలువురు అవిశ్వాసం ప్రవేశపెట్టి.. నెగ్గిన తర్వాత అధికార కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నిస్తున్నట్టు జిల్లాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇలా చేస్తే పదవితోపాటు అధికార పార్టీ సపోర్టు కూడా ఉంటందని కొందరు భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ అవిశ్వాస రాజకీయాలు ఎక్కడి వరకు దారి తీస్తాయో తెలియాలంటే మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే..!

దళితులకు అవమానం

జైపూర్ : అయోధ్యలో రామ మందిరం పేరిట వేల కోట్ల విరాళాలు వసూలయ్యాయి. ఈ నేపథ్యంలో రామ మందిర ప్రారంభోత్స వంలో భాగంగా అనేక కార్యక్రమాలు జరు గుతున్నాయి. సెక్యులర్ భావనను సైతం లెక్క చేయకుండా కేంద్రంలోని మోడీ సర్కారు, బీజేపీ ఆ కార్యక్రమాల్లో పాలు పంచుకుంటున్నాయి. కాగా, రాజస్థాన్‌లోనూ 'అయోధ్య'కు విరాళాలు వసూలయ్యాయి. అయితే ఈ విషయంలో అక్కడి దళితులకు తీవ్ర అవమానం ఎదురైంది. రామ మందిర ఆచారాల కోసం తాము ఇచ్చిన విరాళాలను అశుద్ధం పేరిట తిరిగి తమకే ఇచ్చారని ఝలవార్ జిల్లాలోని దళితులు ఆరోపించారు. పెత్తందారీ కులాలకు చెందిన వ్యక్తులు ఇలా చేశారని తెలిపారు. ఈ నెల 9న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రామ మందిర ఆచారాల నిర్వహణ కోసం నిధులకు పెత్తందారీ కులాలకు చెందిన వ్యక్తులే తమను సంప్రదించి చివరకు ఇలా చేశారని దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పక్షపాతం, వివక్షకు గురి చేశారని దళితులు జిల్లా యంత్రాంగానికి సైతం ఈనెల 11న ఫిర్యాదు చేశారు. అయితే, ఈ ఘటన 9న జరిగినట్టు దళితులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. పెత్తందారీ కులాలకు చెందిన వ్యక్తుల తీరుపై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. బాధితులపై కఠిన చర్యలకు డిమాండ్ చేశాయి.

మూసీ పునరుద్ధరణతో హైదరాబాద్‌కు మహర్దశ

(మొదటిపేజీ తరువాయి)

సందర్శించారు. ఆదివారం మధ్యాహ్నం స్కై స్కాపర్ (ఆకాశ హర్మ్యం) పైకి వెళ్లి ఏరియల్ వ్యూలా కనిపించే వాటర్ ఫ్రంట్‌ను తిలకించారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్న ఈ ప్రాజెక్టు నిర్వహణ, నిర్మాణానికి పట్టిన సమయం, వ్యయం, తదితర విషయాలపై అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

క్రైస్తవ స్వచ్ఛంద సంస్థ డబ్ల్యూవీఐపై కేంద్రం కొరడా

(మొదటిపేజీ తరువాయి)

శాఖ (ఎంహెచ్ఎ) నిలిపివేసింది. అమెరికాకు చెందిన ఈ సంస్థ ప్రపంచంలోని వంద దేశాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. అతిపెద్ద క్రైస్తవ స్వచ్ఛంద సంస్థల్లో ఒకటైన ఈ సంస్థకు విదేశీ సహకార నియంత్రణ చట్టం (ఎఫ్‌సీఆర్ఎ) రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది. ఎఫ్‌సీఆర్ఏ నిబంధనలను ఉల్లంఘించినందున డబ్ల్యూవీఐకి మాతసంస్థ సహా ఇతర విదేశీ విరాళాలను స్వీకరించేందుకు అర్హత లేదని ఎంహెచ్ఏ ఓ ప్రకటన విడుదల చేసింది.

ఎఫ్‌సీఆర్ఏ 1986 కింద నమోదైన ఈ సంస్థ.. విదేశీ నిధులతో భారత్‌లో 'సామాజిక, విద్య' కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థ గతంలో పలు ప్రభుత్వ శాఖలతో ఒప్పందం కూడా చేసుకుంది. అయితే సోషల్ మీడియాలో వివాదాలు వెల్లువెత్తడంతో 2016లో ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ (ఐసీడీఎస్)పై డబ్ల్యూవీఐ సంతకం చేసిన అవగాహనా ఒప్పందాన్ని రాజస్థాన్ ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేసుకున్న ఏడాది తర్వాత ఈ సంస్థ రిజిస్ట్రేషన్‌ను 2022 నవంబర్‌లో కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. ఎఫ్‌సీఆర్ఏ నిబంధనలు పాటించడంలేదని ఆరోపిస్తూ మంత్రిత్వ శాఖ మొదట 180 రోజుల పాటు నిలిపివేసింది. అనంతరం గతేడాది మేలో సస్పెన్షన్‌ను పొడిగించింది. దీంతో ఉద్యోగులు, ఇతరులకు నవంబర్ 22 నుండి మార్చి 23 మధ్య కాలానికి సంబంధించి రూ.39.72 కోట్లను చెల్లించాల్సి వచ్చింది. వీటికోసం 25 శాతం నిధులకు అనుమతించాలంటూ దరఖాస్తు చేసుకుంది.

ప్రభుత్వ సలహాదారులుగా ముగ్గురు..

(మొదటిపేజీ తరువాయి)

నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా మాజీ ఎమ్మెల్యే మల్లు రవిని నియమించింది. ఆ నలుగురికీ క్యాబినెట్ హోదా కల్పిస్తున్నట్టు పేర్కొంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వ్యవహారాల సలహాదారుగా షబ్బీర్‌అలీ, ప్రొటోకాల్, పబ్లిక్ రిలేషన్స్ సలహాదారుగా వేణుగోపాల్‌కు బాధ్యతలు అప్పగించింది.

రన్నరప్ సాత్విక్ జోడి

ఇండియా ఓపెన్ సూపర్ 750



న్యూఢిల్లీ : భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్స్, వరల్డ్ నం.2 సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలకు వరుసగా రెండో టోర్నీలో నిరాశే ఎదురైంది!. సీజన్ ఆరంభంలో మలేషియా ఓపెన్ సూపర్ సిరీస్ 1000 టోర్నీలో రన్నరప్‌తో సరిపెట్టుకున్న సాత్విక్, చిరాగ్‌లు సొంతగడ్డపైనా టైటిల్‌కు అడుగు దూరంలోనే నిలిచిపోయారు. ఆదివారం జరిగిన మెన్స్ డబుల్స్ ఫైనల్లో ప్రపంచ చాంపియన్లు, మూడో సీడ్ కాంగ్ మిన్, సియో జోడీ 15-21, 21-11, 21-18తో సాత్విక్, చిరాగ్‌లపై గెలుపొందారు. తొలి గేమ్ నెగ్గిన సాత్విక్, చిరాగ్‌లు వరుసగా రెండు గేముల్లో నిరాశపరిచారు. 65 నిమిషాల టైటిల్ పోరులో సాత్విక్, చిరాగ్‌లు రన్నరప్‌తో సరిపెట్టుకున్నారు. మహిళల సింగిల్స్‌లో తైజుయింగ్, మెన్స్ సింగిల్స్‌లో షి యుకి విజేతలుగా నిలిచారు. మహిళల డబుల్స్‌లో మయు, వకాన (జపాన్) జోడి..మిక్స్‌డ్ డబుల్స్‌లో థాయ్‌లాండ్ జంట టైటిళ్లు సాధించారు.

హ్యారీ బ్రూక్ అవుట్

ఇంగ్లాండ్ బ్యాటర్ టెస్టు సిరీస్‌కు దూరం



హైదరాబాద్ : భారత్‌తో ఐదు టెస్టుల సిరీస్ ముంగిట ఇంగ్లాండ్ టెస్టు జట్టు నుంచి యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్ తప్పుకున్నాడు. గత పది రోజులుగా ఇంగ్లాండ్ టెస్టు జట్టు యుఏఈలోని అబుదాబిలో సాధన చేస్తోంది. ఆదివారం ఇంగ్లాండ్ హైదరాబాద్‌కు చేరుకోగా.. హ్యారీ బ్రూక్ మాత్రం స్వదేశానికి పయనం అయ్యాడు. పరిస్థితులు చక్కబడితే సిరీస్ మధ్యలో హ్యారీ బ్రూక్ జట్టుతో చేరేందుకు అవకాశం ఉంది. బ్రూక్ స్థానంలో డాన్ లారెన్స్‌ను జట్టులోకి తీసుకున్నట్టు ఇంగ్లాండ్ క్రికెట్ ఓ ప్రకటనలో తెలిపింది. 'వ్యక్తిగత కారణాలతో హ్యారీ బ్రూక్ భారత్‌తో టెస్టు సిరీస్ నుంచి తప్పుకున్నాడు. బ్రూక్ స్వదేశం తిరిగి వస్తున్నాడు. ఈ సమయంలో వ్యక్తిగత, కుటుంబ గోప్యతకు గౌరవం ఇవ్వాలని బ్రూక్ ఫ్యామిలీ కోరింది. ఈ అంశంలో మీడియా జోక్యం తగదని ఆశిస్తోంది' అని ఈసీబీ తెలిపింది.



వరల్డ్ నం.1, టాప్ సీడ్ నొవాక్ జకోవిచ్ మెల్‌బోర్న్‌లో రికార్డు 11వ టైటిల్ దిశగా దూసుకెళ్తున్నాడు. వరుసగా నాల్గో రౌండ్లో జకోవిచ్‌కు ప్రత్యర్థులు సవాల్ విసరటంలో విఫలమయ్యారు. వరుస సెట్లలో అలవోక విజయం సాధించిన సెర్బియా స్టార్ మెన్స్ సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించాడు. ఏడో సీడ్, గ్రీసు కెరటం స్టెఫానోస్ సిట్సిపాస్‌కు భంగపాటు ఎదురైంది. 12వ సీడ్ టేలర్ ఫ్రిట్జ్ చేతిలో నాలుగు సెట్ల సమరంలో సిట్సిపాస్ ఓటమి పాలై టోర్నీ నుంచి నిష్క్రమించాడు. మహిళల సింగిల్స్‌లో అమెరికా స్టార్ కొకొ గాఫ్ సులువైన విజయంతో క్వార్టర్‌ఫైనల్లో కాలుమోపింది.

జకోవిచ్ జోరు

- క్వార్టర్స్‌లో వరల్డ్ నం.1
- రూబ్లెవ్, సిన్నర్, గాఫ్ సైతం
- ఓటమిపాలైన సిట్సిపాస్
- ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా)

ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో అగ్రతారలకు వరుస షాక్‌లు. మహిళల సింగిల్స్‌లో నిన్న వరల్డ్ నం.1 ఇగా స్వైటెక్ ఓటమిపాలవగా.. పురుషుల సింగిల్స్‌లో టైటిల్ ఫేవరేట్లలో ఒకరైన స్టెఫానోస్ సిట్సిపాస్ (గ్రీసు) రేసు నుంచి నిష్క్రమించాడు. ఆదివారం జరిగిన మెన్స్ సింగిల్స్ ప్రీ క్వార్టర్స్‌లో స్టెఫానోస్ సిట్సిపాస్ 6-7(3-7), 7-5, 3-6, 3-6తో టేలర్ ఫ్రిట్జ్ చేతిలో పరాజయం పాలయ్యాడు. టాప్ సీడ్, ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పది టైటిళ్లు సాధించిన మొనగాడు నొవాక్ జకోవిచ్‌కు ఎదురే లేదు. వరుసగా నాల్గో మ్యాచ్‌లో ప్రత్యర్థులను చిత్తు చేశాడు. 6-0, 6-0, 6-3తో ప్రీ క్వార్టర్స్‌లో అడ్రియన్ మన్నారినోపై అలవోక విజయం సాధించాడు. మెన్స్ సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి చేరుకున్నాడు. క్వార్టర్‌ఫైనల్లో నొవాక్ జకోవిచ్‌తో టేలర్ ఫ్రిట్జ్ తలపడనుండగా.. జానిక్ సిన్నర్‌తో ఆండ్రీ రూబ్లెవ్ అమీతుమీ తేల్చుకోనున్నాడు.

జకోవిచ్ అలవోకగా..

పురుషుల సింగిల్స్ టాప్ సీడ్, టైటిల్ ఫేవరేట్ నొవాక్ జకోవిచ్ జోరు కొనసాగించాడు. నాల్గో రౌండ్లో 3-0తో అలవోక విజయం నమోదు చేశాడు. ఫ్రాన్స్ ఆటగాడు అడ్రియన్ మన్నారినోను వరుస సెట్లలో చిత్తు చేశాడు. 6-0, 6-0, 6-3తో జకోవిచ్ ఆధిపత్యం చూపించాడు. 17 ఏస్‌లు కొట్టిన జకోవిచ్ ఏకంగా ఏడు బ్రేక్ పాయింట్లు సాధించాడు. జకోవిచ్ 85 పాయింట్లు నెగ్గగా.. అడ్రియన్ 42 పాయింట్ల వద్దే ఆగిపోయాడు. తొలి రెండు సెట్లలో ఒక్క గేమ్ పాయింట్ సాధించలేని అడ్రియన్.. ఎట్టకేలకు మూడో సెట్‌లో మూడు పాయింట్లు గెల్చుకున్నాడు. జకోవిచ్ చేతిలో గౌరవప్రద ఓటమిని పొందాడు. 104 నిమిషాల్లోనే లాంఛనం ముగించిన జకోవిచ్..31 విన్నర్లు కొట్టాడు. మన్నారినో 31 అనవసర తప్పిదాలకు పాల్పడ్డాడు. జకోవిచ్‌పై ఒక్క బ్రేక్ పాయింట్ సాధించలేకపోయాడు. మరో ప్రీ క్వార్టర్స్‌లో ఏడో సీడ్ స్టెఫానోస్ సిట్సిపాస్ పరాజయం చెందాడు. 181 నిమిషాల ఉత్కంఠ మ్యాచ్‌లో 12వ సీడ్ అమెరికా ఆటగాడు టేలర్ ఫ్రిట్జ్ 3-1తో గెలుపొందాడు. తొలి సెట్‌ను టైబ్రేకర్‌లో కోల్పోయిన సిట్సిపాస్ రెండో సెట్‌ను గెల్చుకుని లెక్క సమం చేశాడు. కానీ ఆ తర్వాత వరుస సెట్లలో టేలర్ ఫ్రిట్జ్ జోరందుకున్నాడు. సిట్సిపాస్ అంచనాలను అందుకోలేకపోయాడు. 3-6, 3-6తో సెట్లను, క్వార్టర్స్ బెర్త్‌ను సమర్పించుకున్నాడు. టేలర్ 13 ఏస్‌లు కొట్టగా, సిట్సిపాస్ 12 ఏస్‌లు సంధించాడు. టేలర్ 50 విన్నర్లతో మెరువగా, సిట్సిపాస్ 41 విన్నర్లు కొట్టాడు. టేలర్ 19 అనవసర తప్పిదాలతోనే సరిపెట్టుకోగా, సిట్సిపాస్ 33 అనవసర తప్పిదాలు చేశాడు. పాయింట్ల పరంగా టేలర్ 135-114తో పైచేయి సాధించాడు. టేలర్ నాలుగు బ్రేక్ పాయింట్లతో మెరువగా, సిట్సిపాస్ రెండు సార్లు మాత్రమే టేలర్ సర్వ్‌ను బ్రేక్ చేశాడు. లోకల్ స్టార్ అలెక్స్‌పై ఆండ్రీ రూబ్లెవ్ ఐదు సెట్ల మ్యాచ్‌లో గెలుపొందాడు. 6-4, 6-7(5-7), 6-7(4-7), 6-3, 6-0తో ఆండ్రీ రూబ్లెవ్ సత్తా చాటాడు. నాలుగున్నర గంటల పాటు సాగిన ప్రీక్వార్టర్స్‌లో రూబ్లెవ్ ఆరు ఏస్‌లు, ఎనిమిది బ్రేక్ పాయింట్లతో సత్తా చాటాడు. రెండు సెట్లు టైబ్రేకర్‌కు దారితీయగా.. చెరొకటి సొంతం చేసుకున్నారు. పాయింట్ల పరంగా 181-160తో రూబ్లెవ్ ఆధిపత్యం నిలుపుకున్నాడు. ఓవరాల్‌గా అలెక్స్ 21 గేములు నెగ్గగా.. రూబ్లెవ్ 30 గేములు గెల్చుకున్నాడు. నిర్ణయాత్మక ఐదో సెట్‌ను 6-0తో సొంతం చేసుకున్న రూబ్లెవ్ దర్జాగా క్వార్టర్స్‌కు చేరుకున్నాడు. నాల్గో సీడ్ జానిక్ సిన్నర్ సైతం క్వార్టర్స్‌కు చేరుకున్నాడు. కారెన్ కచనోవ్‌పై 6-4, 7-5, 6-3తో జానిక్ సిన్నర్ వరుస సెట్లలో విజయం సాధించాడు. క్వార్టర్‌ఫైనల్లో రూబ్లెవ్, సిన్నర్ తలపడతారు.



సూపర్ గాఫ్

మహిళల సింగిల్స్ నాల్గో సీడ్, అమెరికా స్టార్ కొకొ గాఫ్ వరుస విజయాలతో మెప్పిస్తోంది. సహచర టైటిల్ ఫేవరేట్లు నిష్క్రమిస్తుండగా కొకొ గాఫ్ మాత్రం టైటిల్ దిశగా అడుగులు వేస్తోంది. నాల్గో రౌండ్ మ్యాచ్‌లో గాఫ్ 6-1, 6-2తో వరుస సెట్లలో విజయం సాధించింది. పొలాండ్ భామ మడలినా ఫ్రెచ్‌ను 63 నిమిషాల్లోనే ఇంటికి పంపించింది. ఐదు బ్రేక్ పాయింట్లతో మడలినాను మట్టికరిపించిన గాఫ్.. ప్రీ క్వార్టర్స్‌లో ఏకపక్ష విజయం సాధించింది. గాఫ్ 54 పాయింట్లు నెగ్గగా, మడలినా 32 పాయింట్లతో సరిపెట్టుకుంది. రెండు సెట్లలో కలిపి పొలాండ్ అమ్మాయి మూడు గేమ్ పాయింట్లు మాత్రమే సాధించింది. రెండో సీడ్ అరినా సబలెంక వరుస సెట్లలో గెలుపొందింది. అమంద అనిసిమోవపై 6-3, 6-2తో వరుస సెట్లలో విజయం సాధించింది. సబలెంక ఆరు ఏస్‌లు, మూడు బ్రేక్ పాయింట్లతో దూకుడు చూపించింది. 59-39తో పాయింట్ల పరంగా అమందపై ఆధిపత్యం ప్రదర్శించింది. 9వ సీడ్ చెక్ రిపబ్లిక్ అమ్మాయి బార్బరా క్రజికోవ 4-6, 6-3, 6-2తో మిర్రా ఆండ్రీవను ఓడించింది. తొలి సెట్‌లో నిరాశ ఎదురైనా.. వరుస సెట్లలో అలవోక విజయం సాధించింది. మిర్రా నాలుగు బ్రేక్ పాయింట్లతో మెప్పించినా.. నిలకడ చూపించలేదు. ఆరు బ్రేక్ పాయింట్లతో బార్బరా క్వార్టర్స్ బెర్త్ దక్కించుకుంది. మరో మ్యాచ్‌లో మార్టా 6-2, 6-1తో మరియపై విజయం సాధించింది. క్వార్టర్‌ఫైనల్లో గాఫ్‌తో మార్టా... క్రజికోవతో సబలెంక తలపడనున్నారు.



గవర్నర్ తమిళిసైకి ఆహ్వానం

టెస్టు మ్యాచ్‌కు ఆహ్వానించిన హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్

నవతెలంగాణ-హైదరాబాద్ : ప్రతిష్టాత్మక భారత్, ఇంగ్లాండ్ తొలి టెస్టు మ్యాచ్‌ను వీక్షించేందుకు స్టేడియంకు రావాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు ఆహ్వానించారు. ఈ నెల 25 నుంచి ఉప్పల్ స్టేడియం వేదికగా భారత్, ఇంగ్లాండ్ టెస్టు మ్యాచ్ జరుగనుంది. ఈ సందర్భంగా ఆదివారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి ఆహ్వానం అందించారు. టెస్టు మ్యాచ్‌కు 25 వేల స్కూల్ స్టూడెంట్స్ సహా సాయుధ దళాల కుటుంబ సభ్యులకు ఉచిత ప్రవేశం, భోజనం అందించటం సహా ఇతర ఏర్పాట్ల గురించి గవర్నర్‌కు జగన్ వివరించారు. టెస్టు మ్యాచ్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు కష్టపడి పనిచేయాలని, స్టేడియంలో అభిమానులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా గవర్నర్ సూచించారు. హెచ్‌సీఏ ఆఫీస్ బేరర్లు దల్జీత్ సింగ్, శ్రీనివాస్, బసవరాజు, సునీల్‌లు గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.



టీపీఎల్ మొదలైంది : తైక్వాండో ప్రీమియర్ లీగ్ ఆదివారం ఆరంభమైంది. సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన తొలి రోజు మ్యాచ్‌లో మహారాష్ట్ర అవెంజర్స్‌పై హర్యానా హంటర్స్ 36-21, 52-6, 34-10తో గెలుపొందింది.

నవచిత్రం

అనాథ పిల్లల కోసం స్పెషల్ స్క్రీనింగ్



పలు సందర్భాల్లో తన పెద్ద మనసుని చాటుకున్న మహేష్‌బాబు తనయ సితార మరోసారి ఓ మంచి పనికి శ్రీకారం చుట్టింది.
చీర్స్ ఫౌండేషన్‌లోని అనాథ పిల్లల కోసం సంక్రాంతి కానుకగా విడుదలైన తన తండ్రి నటించిన 'గుంటూరు కారం' ప్రత్యేక ప్రదర్శనను నిర్వహించింది.
మహేష్ బాబు ఫౌండేషన్ సహకారంతో ఏఎంబీ సినిమాస్‌లో ఈ కార్యక్రమం జరిగింది.
చీర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని పసి హృదయాలకు సినిమాటిక్ ట్రీట్‌ను అందిస్తూ ఏఎంబీ సినిమాస్‌లో అద్భుత సాయంత్రం ఆవిష్కృతమైంది. పిల్లలతో పాటు, వారి సంరక్షకులు కూడా మహేష్ బాబు నటించిన 'గుంటూరు కారం' సినిమా ప్రత్యేక ప్రదర్శనకు హాజరయ్యారు. సితార ఘట్టమనేని తన సహజసిద్ధమైన ఆకర్షణతో, పిల్లలందరూ ప్రత్యేకంగా భావించేలా, సినిమా వేడుకలో భాగమయ్యేలా అద్భుతంగా హోస్ట్ చేయటం విశేషం. పిల్లల ఆనందం, ఉత్సాహం ఈ వేడుకకు అదనపు ఆకర్షణగా నిలిచాయి.
మహేష్‌బాబు ఫౌండేషన్ సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం వెండితెర వెలుపల ఆనందాన్ని పంచాలనే ఘట్టమనేని కుటుంబం నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు నింపే అవకాశం రావడం పట్ల మహేష్ బాబు హర్షం వ్యక్తం చేశారు.
మహేష్ బాబు ఫౌండేషన్ వివిధ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటుంది. ఇప్పుడు ఈ ప్రత్యేక ప్రదర్శన సమాజంపై సానుకూల ప్రభావం చూపుతుంది. అనాథ పిల్లల సంక్షేమం కోసం అంకితభావంతో పని చేస్తున్న చీర్స్ ఫౌండేషన్, మహేష్ బాబు ఫౌండేషన్ సహకారంతో పిల్లలకు చిరస్మరణీయ అనుభవాన్ని అందించింది. ప్రత్యేక స్క్రీనింగ్ ప్రారంభమయ్యాక.. ఆనందోత్సాహాలు ఈ హృదయపూర్వక సినిమా వేడుక విజయాన్ని ప్రతిధ్వనించాయి.

ఎవ్వరూ ఊహించలేరు

'ఇది రియల్ టైమ్‌లో మీరు లైవ్‌లో కూర్చుని చూస్తే ఎదురుగా జరుగుతుందా అలా అనిపించేలా ఒక్క ఫ్రేమ్ కూడా ఎక్కువ రాకుండా కరెక్ట్‌గా '105 మినిట్స్' టైటిల్‌కి తగ్గట్టుగా కంప్లీట్ చేశాం' అని దర్శకుడు రాజు దుస్సా అన్నారు. హన్సిక ప్రధాన పాత్రలో నటించిన చిత్రం '105 మినిట్స్'. సింగిల్ క్యారెక్టర్‌తో సింగిల్ షాట్‌తో తీసిన చిత్రమిది. రాజు దుస్సా దర్శకత్వంలో రుద్రాన్ష్ సెల్యులాయిడ్స్, మాంక్ ఫిలిమ్స్ పతాకాలపై బొమ్మక్ శివ నిర్మించిన ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా ఈనెల 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు రాజు దుస్సా మీడియాతో ముచ్చటించారు. 'మాది వరంగల్. సినిమాలపై ఆసక్తితో పరిశ్రమకి వచ్చా. మొదట బాలీవుడ్ ఇండస్ట్రీలో రైటర్‌గా పనిచేశాను. దర్శకత్వ ప్రయత్నాల్లో భాగంగా వచ్చిన సినిమా ఇది. ఒకటే క్యారెక్టర్‌ని ఒక పర్టికులర్ టైమ్‌లో ఒక లెన్తీ షాట్ తీస్తే ఎలా ఉంటుంది అనే ఆలోచన వచ్చింది. ఈ ఐడియా నిర్మాత బొమ్మక్ శివకి నచ్చడంతో ట్రాక్ ఎక్కింది. హన్సిక మా ప్రాజెక్టు ఒప్పుకోవడం చాలా హ్యాపీ. ఒక గ్లామర్ గర్ల్‌ని చాలా భిన్నంగా చూపించాం. హీరోయిన్ అంటే సాంగ్స్, రొమాన్స్ అని కాకుండా ప్రతి ఫ్రేమ్‌లో పెర్ఫార్మన్స్ ఉంటుంది. ఈ సినిమాలో సాంగ్స్ లేవు, ఎంటర్టైన్మెంట్ లేదు, డైలాగ్స్ కూడా లేవు. కానీ స్క్రీన్ ప్లే చాలా బాగుంటుంది. సహజంగా ప్రతి ఒక్కరూ తర్వాత ఏం జరుగుతుందా అని ఊహిస్తారు. ఛాలెంజ్ చేసి చెప్తున్నా మా సినిమాలో నెక్స్ట్ ఏం జరుగుతుందనేది తెలుసుకోవడం చాలా కష్టం. నెక్స్ట్ మినిట్ కాదు నెక్స్ట్ సెకండ్ కూడా ఏం జరుగుతుందనేది ఎక్స్పెక్ట్ చేయలేరు'.



రాజు దుస్సా

మాట నిలబెట్టుకున్న హను-మాన్

ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జా టైటిల్ రోల్‌లో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిరంజన్ రెడ్డి నిర్మించిన చిత్రం 'హను మాన్'. ఈ సినిమా స్ట్రాంగ్ ట్రెండ్‌ను కొనసాగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా రూ.150 కోట్ల మార్కును క్రాస్ చేసిన ఈ సినిమా వీక్ డేస్‌లో కూడా భారీ వసూళ్లను రాబట్టింది. రెండవ వారాంతంలో దేశీయ, విదేశాలలో మ్యాగ్జిమమ్ ఆక్యుపెన్సీని చూసింది. ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్‌తో పాటు, ప్రజల ఆదరాభిమానాలను అందుకుంది. అయోధ్యలోని రామ మందిరానికి ప్రతి టిక్కెట్ నుండి రూ. 5 ఇవ్వడం ద్వారా అయోధ్యలోని భగవాన్ శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ఠ వేడుకల్లో చేరింది.
మేకర్స్ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో మాట ఇచ్చినట్లుగా, అయోధ్య రామమందిరానికి ఒక్కో టికెట్ నుండి రూ.5 ఇస్తున్నారు. వారు సినిమా ప్రీమియర్ షోల నుండి విక్రయించిన 2,97,162 టిక్కెట్లలో రూ.14,85,810 చెక్కును ఇప్పటికే అందించారు. అయోధ్య రామమందిరం కోసం ఇప్పటి వరకు విక్రయించిన 53,28,211 టిక్కెట్ల నుంచి రూ.2,66,41,055 అందిస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు.



తేజేశ్వర్, ప్రజ్ఞ నయన్

ఆ పాట శ్రీరాముడికి అంకితం

అయోధ్య రామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరుగుతున్న నేపథ్యంలో శ్రీరామచంద్ర భగవానుడికి అంకితం ఇస్తూ ఎస్ వి క్రియేషన్ పతాకంపై నిర్మించిన 'మిషన్ సి 1000' సినిమాలోని శ్రీరాముడి పాటను చిత్ర బృందం విడుదల చేసింది.
బిజెపి గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. ఉమామహేంద్ర ఈ పాటను ఆవిష్కరించారు. శ్రీధర్ ఆత్రేయ సంగీతం అందించిన ఈ రాముడి పాటను విజయ్ ప్రకాష్ ఆలపించారు. తేజేశ్వర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. అన్ని పనులు పూర్తి చేసి మార్చిలో సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని దర్శకుడు తేజేశ్వర్ చెప్పారు.
'బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని మా సినిమాలోని రాముడి పాటను ఆ శ్రీరాముడికి అంకితం ఇవ్వడం ఆనందంగా ఉంది. ఇలాంటి సందర్భం చాలా అరుదుగా వస్తుంది. మా పాట అన్ని వర్గాల వారిని కచ్చితంగా అలరిస్తుందనే నమ్మకం ఉంది' అని చిత్ర యూనిట్ తెలిపింది. తేజేశ్వర్, ప్రజ్ఞ నయన్ హీరో, హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రంలో జయప్రకాష్, సుధ, కబీర్ సింగ్, సంజయ్ పాండే, అనీష్ కురువిల్లా ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. స్పెషల్ క్యారెక్టర్‌లో కాళీచరణ్ మహారాజ్ నటించారు. ఈ సినిమాకు సినిమాటోగ్రఫీ మహేందర్ యస్, సంగీతం శ్రీధర్ ఆత్రేయ, సాహిత్యం జేవిపి, కొరియోగ్రఫీ గణేష్ స్వామి, స్టంట్స్ జాషువా, ఎడిటర్ మార్తాండ కే వెంకటేష్ , నిర్మాతలు కిరణ్మయి, విరాట్ , శౌర్య, కథ, కథనం, దర్శకం తేజేశ్వర్.

సినిమా పై మరింత ప్రేమతో ఇంటికెళ్తా..

'ఎప్పటికీ మరిచిపోలేని క్షణమిది. ఈ పురస్కారం అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. సినిమాలే నా ప్రపంచమని ఇప్పటికే చాలా సందర్భాల్లో చెప్పా. లైట్స్, కెమెరా, యాక్షన్‌ల మధ్యనే నేను పుట్టానని భావిస్తున్నా' అని బాలీవుడ్ కథానాయిక అలియాభట్ అన్నారు.
సౌదీ అరేబియా రియాద్‌లో జరిగిన జాయ్ అవార్డుల ప్రదానోత్సవంలో ఆనరరీ ఎంటర్‌టైన్‌మెంట్ మేకర్స్ పేరిట అలియాభట్ అవార్డు అందుకున్నారు. రెడ్, బ్లూ కలర్ కాంబినేషన్ చీరకట్టులోనే కాకుండా పురస్కారం అందుకున్న తర్వాత మాట్లాడే తీరులోనూ అలియా అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ, 'తారతమ్యాలు లేకుండా ప్రతిభావంతులందరినీ సత్కరిస్తున్న జాయ్ నిర్వాహకులకు కృతజ్ఞతలు. ఈ అవార్డుతోపాటు వేదిక అందించిన జ్ఞాపకాలు, సినిమాపై మరింత ప్రేమతో ఇంటికి తిరిగి వెళ్తా. సినిమాలే మనందరినీ ఒకే తాటిపై నడిపిస్తున్నాయి' అని అన్నారు.
అలియా ప్రస్తుతం 'జిగ్రా' చిత్రంలో నటిస్తున్నారు.



అలియా భట్

కలలు.. కష్టాల్ని చూపించే సినిమా



ఇనయ సుల్తానా, సుదర్శన్ రెడ్డి, రంగస్థలం మహేష్, తాగుబోతు రమేశ్ ముఖ్య పాత్రల్లో నటించిన చిత్రం 'నటరత్నాలు'. ఎన్నో హిట్లు ఇచ్చిన డైరెక్టర్లు కూడా ఈ సినిమాలో యాక్టర్లుగా యాక్ట్ చేయడం విశేషం. చందనా ప్రొడక్షన్ సమర్పణలో ఎవరెస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై క్రైం కామెడీ థ్రిల్లింగ్ నేపథ్యంలో దర్శకుడు శివనాగు తెరకెక్కించిన చిత్రమిది.
ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ చాలా ఘనంగా జరిగింది.
ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర్ ప్రసాద్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ టి. ప్రసన్నకుమార్, దర్శకుడు కెఎస్ రవికుమార్ చౌదరి, దర్శకుడు సముద్ర, నిర్మాతలు డి.ఎస్.రావు, రామ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.
దర్శకుడు శివనాగు మాట్లాడుతూ, 'సినిమా ఇండస్ట్రీకి వచ్చి సినిమా తీయాలి అనే వాళ్ళు ఎలా విఫలమవుతున్నారు? ఎలా సఫలమవుతున్నారు? ఏం చేస్తున్నారు అనే విషయాలతో ఈ సినిమాని మీ ముందుకు తీసుకొస్తున్నాను. ప్రతి సినిమా సక్సెస్‌కి ప్రమోషన్సే కారణం. నాకు ఇంత సపోర్ట్ చేసిన మా ప్రొడ్యూసర్, టెక్నీషియన్స్, యాక్టర్స్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ సినిమా అతి త్వరలోనే మీ ముందుకు రాబోతుంది. ఈ సినిమాను మంచి సక్సెస్ చేస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు. 'మంచి హిట్లు ఇచ్చిన డైరెక్టర్లను యాక్టర్లుగా మార్చిన సినిమా ఇది. సూర్యకిరణ్‌లోనూ ఒక నటుడిని చూస్తారు. ఈ కథ సినిమాలో సినిమా లాంటిది. ఇండస్ట్రీకి వచ్చి ఏదో సాధించాలని హీరో, డైరెక్టర్, ప్రొడ్యూసర్ అవ్వాలని కలగనే యువత చాలామంది ఉన్నారు. వాళ్ళందరూ ఈ సినిమాని తప్పకుండా చూడాలని ఆశిస్తున్నాను' అని నిర్మాత చంటి యలమాటి చెప్పారు.
అర్జున్ తేజ్, అర్చన, సుమన్ శెట్టి, సూర్యకిరణ్, ఏ. ఎస్ రవికుమార్ చౌదరి, టైగర్ శేషాద్రి తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి నిర్మాతలు : చంటి యలమాటి, డాక్టర్ దివ్య, సహ నిర్మాతలు : ఆనందాసు శ్రీ మణికంఠ, కోయి సుబ్బారావు, మ్యూజిక్ : శంకర్ మహదేవ్, కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం : నర్రా శివనాగు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

'న్యాయం' అధికార దుర్వినియోగం కారాదు!



సంగిరెడ్డి హనుమంత రెడ్డి
949020 4545

పెద్దనోట్ల ప్రవేశం, మధ్యలింగుల పెళ్ళి, కశ్మీర్ 370 అధికరణ రద్దు, అదానీ అవినీతి కేసులో సెబి విచారణ పొడిగింపు, హిండెన్‌బర్గ్‌పై చర్య వంటి తీర్పులతో సుప్రీంకోర్టుకు గ్రహణం పట్టిందనిపించింది. బిల్కిస్‌బానో కేసులో న్యాయమూర్తులు నాగరత్న, ఉజ్జల్ భూయాన్‌ల ధర్మాసనం తీర్పుతో మహిళా న్యాయమూర్తుల విలక్షణత, సుప్రీంకోర్టు నమ్మకం మరోమారు వెలిశాయి.

బాబ్రి మసీదు కూల్చివేత దశాబ్ది వేడుకలకు వెళ్ళిన 2200 మంది కరసేవకులు అయోధ్య నుండి తిరిగొస్తూ 27 ఫిబ్రవరి 2002న గోధ్రాస్టేషన్లో ముస్లిం అంగళ్ళను ధ్వంసం చేశారు. ఒక వ్యక్తి కిరోసిన్ క్యానుతో ఎస్ 6 పెట్టె చివరి (72) సీట్లో కూర్చున్నాడు. స్టేషన్ శివార్లలో కిరోసిన్ కుమ్మరించి నిప్పుపెట్టి దూకేశాడు. 58 ప్రయాణికుల శవాలను ముఖ్యమంత్రి మోడీ గోధ్రా నుంచి అహ్మదాబాద్ దాకా ఊరేగించారు. దారి పొడుగునా ఉద్రేక ఉపన్యాసాలతో రెచ్చగొట్టారు. నరమేధాన్ని ప్రోత్సహించారు. మంత్రులు, పోలీసులు, అధికారులు అల్లర్లను నిర్దేశించారు. గుజరాత్ ముస్లింలపై మూడు నెలలు కాష్టం కాలింది. 2,500 మంది చనిపోయారు. 223 మంది కనిపించ లేదు. రూ.వందల కోట్ల ఆస్తి నష్టం జరిగింది. చారిత్రక సమాధులు, మసీదులు, లక్ష ఇండ్లు, 1100 హోటళ్ళు, 15వేల వాణిజ్య సంస్థలు, 3వేల తోపుడు బండ్లు, 5వేల వాహనాలు, 274 దర్గాలు, 241 మసీదులు, 19 గుళ్ళు, 3 చర్చీలు ధ్వంసమయ్యాయి. ఈ విధ్వంసంలో సంఘ్ సంస్థలన్నీ పాల్గొన్నాయి. హిందు స్త్రీలు ముస్లిం అంగళ్లను దోచుకున్నారు. 1.5 లక్ష మంది ఊర్లొదిలారు. 250 మంది బాలికలపై సామూహిక అత్యాచారం చేసి, కాల్చారు. గర్భవతుల కడుపులు కోసి పిండాలను, తల్లులను చంపేశారు. విద్యుద్ఘాతంతో ఇళ్ళలో వారిని కాల్చారు. స్త్రీలపై యాసిడ్ పోశారు. మర్మాంగాల్లో వస్తువులు దూర్చారు. వక్షోజాలు కోశారు. కేంద్రంలో బీజేపీ అధికారానికి రాగానే నిఘా విభాగాలు, దర్యాప్తు సంస్థలపై ఒత్తిడితో తారుమారు నిర్ణయాలు చేయించారు. 2014 డిసెంబర్లో సిబిఐ స్పెషల్ కోర్టు అమిత్ షా, మోడీలను వదిలేసింది.

దాడుల నుంచి తప్పించుకోడానికి 3 మార్చి 2002 న అహ్మదాబాద్ దగ్గరిరంధిక్ పూర్ గ్రామం నుండి పారిపోతున్న వారిలో ఐదునెలల గర్భవతి, 19ఏండ్ల బిల్కిస్‌బానో ఉన్నారు. గర్భవతినని చెప్పినా 20మంది హిందుమత ఉగ్రవాదులు ఆమెను సామూహిక అత్యాచారం చేశారు. ఆమె మూడేళ్ళ బిడ్డను నేలకు బాది చంపారు. 14 మంది బానో కుటుంబసభ్యులను చంపేశారు. నలుగురు బానో బంధువులను, తల్లి, చెల్లిని సామూహిక అత్యాచారం చేసి చంపారు. బతికిన ఆమె భర్త, బానో సంఘీయులకు భయపడి బాలింత పిల్లిలా 20 ఊర్లు మారారు. మానవ హక్కుల సంఘం కార్యకర్తలు బానోకు బాసటగా నిలిచారు. మోడీ అధీన గుజరాత్, కేంద్ర ప్రభుత్వాలు ఈ మద్దతుదార్లపై కక్ష, ప్రతీకార చర్యలకు పాల్పడ్డాయి. గుజరాత్‌లో న్యాయం జరగదని విచారణను ముంబయికి మార్పించుకున్నారు బానో. ముంబాయి ట్రయల్ కోర్టు 2008 లో 8 మంది నిందితులను నిర్దోషులుగా వదిలేసింది. ఒక ముద్దాయి విచారణ సమయంలోనే చనిపోయాడు. 11 మందికి జీవితఖైదు విధించింది. 2017లో బాంబే హైకోర్టు ఈ శిక్షను ధవీకరించింది. న్యాయమూర్తి ఆర్. భానుమతి రాసిన బానో కేసు 23 ఏప్రిల్2019 సుప్రీంకోర్టు తీర్పులో మాతృ హృదయం ద్రవించింది. బానోకు రూ.50 లక్షల పరిహారం, ఇల్లు, ఉద్యోగం ఇమ్మని కోర్టు గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అనేక అర్జీల తర్వాత గుజరాత్ ప్రభుత్వం బానోకు డబ్బు ఇచ్చింది. ఇతర పరిహారాలు ఇవ్వలేదు. మైనారిటీల మారణహోమం హిట్లర్ నీతి. ఇదే గుజరాత్ నమూనా. మెజారిటీ మతస్తుల సమీకరణ, ఓటు బ్యాంకుగా మార్చు సంఘ్ పాలకుల లక్ష్యాలు.

బిల్కిస్ బానో కేసులో ముద్దాయి రాధేశ్యామ్ భగవాన్ దాస్ షా తనను ముందుగా వదిలిపెట్టమని అడిగారు. ఈ అభ్యర్థనను విచారించమని మహారాష్ట్ర గృహ మంత్రిత్వ శాఖ సిబిఐని, సిబిఐ ప్రత్యేక కోర్టును ఆదేశించింది. జనవరి 2020 లో అవి ఈషా అభ్యర్థనను తోసిపుచ్చాయి. అయితే (నేటి విశ్రాంత) న్యాయమూర్తి అజయ్ రస్తోగి సుప్రీంకోర్టు ధర్మాసనం, సుప్రీంకోర్టు 2014 తీర్పుకు వ్యతిరేకంగా, షా అభ్యర్థనను పరిశీలించమని గుజరాత్ ప్రభుత్వాన్ని కోరింది. రద్దయిన 1992 గుజరాత్ ప్రభుత్వ ఉపశమన నియమాల ప్రకారం 11 మంది ముద్దాయిలను సత్ప్రవర్తన కారణంతో విడిచిపెట్టమని 10 ఆగష్టు 2022న గుజరాత్ ప్రభుత్వం సిఫారసు చేసింది. శిక్షాకాలంలో ఈ ముద్దాయిలు పెరోల్ కింద బయటే తిరిగారు. గుజరాత్ ప్రభుత్వ సిఫారసుతో 75 ఏళ్ల భారత స్వాతంత్ర్య అమృతకాల కానుకగా 15ఆగష్టు 2022 న వారిని వదిలేశారు. ముద్దాయిలను బీజేపీ నా యకులు సత్కరించారు. విజయోత్సవాలు జరిపారు. సుసంస్కార బ్రాహ్మణులయిన ఈ 11 మంది నేరం చేసేవారుకాదని కితాబిచ్చారు. 2014 సు ప్రీంకోర్టు ఉపశమన విధానం ఇద్దరి కంటే ఎక్కువ మందిని చంపిన, సామూహిక అత్యాచార హత్యల ముద్దాయిలకు ఉపశమనాన్ని నిషేధించింది. ఉపశమనానికి కనీస శిక్షా కాలాన్ని 14 ఏళ్ల నుండి 28 ఏళ్ళకు పెంచింది. జీవితఖైదీల విడుదలను విడిగా పరిగణించాలి. గంపగుత్తగా తీసుకోరాదు. ఇక్కడ షా అభ్యర్ధన ఫలితంతో మొత్తం 11 మందిని వదిలారు. ముద్దాయిల మానవత్వ దృక్పథం, రాజ్యాంగం, చట్టాలకు లోబడిన ప్రవర్తన, సామాజిక కట్టుబాట్ల పాటింపు, సంస్కరణ ఉపశమన విధానానికి హేతుబద్ధ కొలమానాలు. హత్యలు, మానభంగాలు అమానవీయాలు. ఉపశమనానికి అనర్హాలు. ఈ 11 మంది ముద్దాయిలలో ఈ లక్షణాలేవీ లేవు. విడుదల తర్వాత పాత అలవాట్లను, పద్ధతులను పాటిస్తూ బీజేపీ ఎన్నికల ప్రచారం చేశారు.

ప్రజలను అవమానించిన, పౌరులు నిరసించిన ముద్దాయిల విడుదలను ప్రశ్నిస్తూ బిల్కిస్ బానో తిరిగి సుప్రీంకోర్టుకు ఫిర్యాదు చేశారు. ఆజాద్ హింద్ ఫౌజ్ కెప్టెన్ కే.శే. లక్ష్మి సెహగల్ కుమార్తె సుభాషిణి అలీ, లఖ్నో విశ్వవిద్యాలయ పూర్వ కులపతి ఆచార్య రూపరేఖా వర్మ, పాత్రికేయురాలు రేవతిలాల్, పార్లమెంటు సభ్యురాలు మహువా మొయిత్ర ఈ కేసులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు వేశారు. 8 జనవరి 2024 న న్యాయమూర్తులు నాగరత్న, ఉజ్జల భూయాన్‌ల సుప్రీంకోర్టు ధర్మాసనం అత్యాచార హంతక ముద్దాయిలను విడిపించిన గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టింది. రెండు వారాల్లో 11మంది ముద్దాయిలు జైలు అధికారులకు లొంగిపోవాలని ఆదేశించింది. శిక్షపడింది ముంబై హైకోర్టులో. మహారాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే ఈ కేసులో సిఫారసు చేసే అవకాశం ఉంటుంది కాని గుజరాత్ ప్రభుత్వానికి లేదంది. ఈ తీర్పును రాసిన న్యాయమూర్తి నాగరత్న న్యాయ విచక్షణ, మహిళా సమానత దక్పథం మరోమారు ప్రపంచానికి తెలిశాయి.

ముద్దాయిలు మరలా మహారాష్ట్ర ప్రభుత్వ తలుపు తట్టవచ్చు. బీజేపీ అధీన మహారాష్ట్ర ప్రభుత్వం తమ పాత నిర్ణయానికి కట్టుబడుతుందా? 2014 ఉపశమన నియమాలతో మానవత్వాన్ని ప్రదర్శిస్తుందా, న్యాయవ్యవస్థ నమ్మకాన్ని పెంచుతుందా?అన్నీ అనుమానాలే. బానోతో సహా మానవహక్కుల కార్యకర్తల ఆనందం ఆవిరికావచ్చు. అధికారం దుర్వినియోగం కారాదు. దోపిడీ, ఆక్రమణ, అన్యాయం, ఆశ్రిత పక్షపాతాలకు పాల్పడరాదు. కొందరు మతస్తులను ఇతరులుగా చూడరాదు. ప్రభుత్వాల లక్ష్యం ప్రజా శ్రేయస్సు, రాజ్యాంగ ఆచరణ. కోర్టులపరిధి రాజ్యాంగం. ఇవి రెండు పౌరులలో క్రమశిక్షణ, మానవత్వం నింపాలి.



ముద్దాయిలు మరలా మహారాష్ట్ర ప్రభుత్వ తలుపు తట్టవచ్చు. బీజేపీ అధీన మహారాష్ట్ర ప్రభుత్వం తమ పాత నిర్ణయానికి కట్టుబడుతుందా? 2014 ఉపశమన నియమాలతో మానవత్వాన్ని ప్రదర్శిస్తుందా, న్యాయవ్యవస్థ నమ్మకాన్ని పెంచుతుందా?అన్నీ అనుమానాలే. బానోతో సహా మానవహక్కుల కార్యకర్తల ఆనందం ఆవిరి కావచ్చు.అధికారం దుర్వినియోగం కారాదు. దోపిడీ, ఆక్రమణ, అన్యాయం, ఆశ్రిత పక్షపాతాలకు పాల్పడరాదు. కొందరు మతస్తులను ఇతరులుగా చూడరాదు. ప్రభుత్వాల లక్ష్యం ప్రజా శ్రేయస్సు, రాజ్యాంగ ఆచరణ. కోర్టులపరిధి రాజ్యాంగం. ఇవి రెండు పౌరులలో క్రమశిక్షణ, మానవత్వం నింపాలి.

రైతు ఆత్మహత్యలకు సజీవసాక్ష్యం 'ధరణి'

కె.పి.సత్యనారాయణరావు
9885411833

2020 సెప్టెంబరు నెలలో ధరణి చట్టం తెచ్చిన గత ప్రభుత్వం ఇప్పుడు అధికారంలో లేదు. కొత్త ప్రభుత్వం వచ్చింది. ఎన్నికల సమయంలో ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో వేయాలని ఒకరు, ఆ మాట అన్నవాళ్ళనే బంగాళా ఖాతంలో వేయాలని మరొకరు ఇలా హోరాహోరీగా ప్రచారం సాగింది. ధరణి చట్టం తెచ్చిన బాధలు, రైతులు పడ్డ అవస్థలు అంటే వ్యవసాయ భూమి కలిగిన వారి ఇక్కట్లు లెక్కలేనన్ని సార్లు పత్రికల్లో ప్రచురించడం యావత్ తెలంగాణ ప్రజానీకం గమనించిన విషయమే. ధరణి చట్టం ప్రకారం రైతు తన భూమి రెవిన్యూ రికార్డులలో నమోదు కాని యెడల తీవ్ర నిరాశకు గురై దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా అనేకం, అయితే గత డము జరిగింది. సాధారణంగా రెవెన్యూ రికార్డులలో ఒక రైతుపేరు సరిగానే నమోదు చేయ బడిందా లేదా అనేది న్యాయ సమీక్షకు లోబడి వున్న టువంటి విషయం. అంటే ఒక ఇద్దరి మధ్య తగాదా వస్తే, అది రెవెన్యూ అధికారులు తీర్చేదికాదు. అది కోర్టు తీర్పు ద్వారానే తేల్చవలసిన విషయం. రెవిన్యూ రికార్డులు సివిల్ కోర్టులలో వాదోపవాదాల మధ్య సాక్ష్యాలుగా మాత్రమే పనికివస్తాయి. రెవిన్యూ రికార్డులలో ఒక రైతు పేరు చట్ట ప్రకారమే చేర్చబడిందా లేదా అనే విషయం కూడా కోర్టులు మాత్రమే తేల్చాలి అని భారత రాజ్యాంగం చెబుతుంది. అయితే వింతైన విషయం ఏమిటంటే ఈ ధరణి చట్టంలో తాము తయారుచేసిన రెవిన్యూ రికార్టులలో చేరికలు, సవర కోర్టులు తప్పుపట్టిన దాఖలాలు బహు స్వల్పం. కాబట్టి 1989లో ఎన్టీఆర్ చేసిన సవరణచట్టం రైతులను ఏ విధంగా ఇబ్బంది పెట్టలేదు. ఎందుకంటే ఎవరైనా రైతుకు అన్యాయం జరిగిందని అనిపిస్తే ఆచట్టంలో సెక్షను-8 కింద కోర్టుకు వెళ్ళే సంపూర్ణ స్వేచ్ఛను కల్పించారు. ఇదంతా ఒక ఎత్తయితే, అసలు స్థిరాస్థి మీద హక్కులు ఏ విధంగా ఏర్పడతాయో హిందూ సెక్షన్ యాక్ట్ (హిందువులైతే) ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ప్రాపర్టీ యాక్ట్, రిజిష్ట్రేషన్ యాక్ట్ తదితర సెంట్రల్ చట్టాలు మనకు చెబుతున్నాయి. రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ప్రాపర్టీ యాక్ట్‌కు లోబడి ఒకరినుండి ఒకరికి భూ బదలాయింపు జరిగితేనే రెవిన్యూ చట్టం కింద పాసుబుక్కులు ఇవ్వవచ్చు. అటువంటిది ధరణి వలననే భూ

ప్రభుత్వానికి ఇదేమీ పట్టినట్లు కనపడలేదు. పైగా ధరణి చట్టం తీసేస్తే రైతుబంధు ఎలా వస్తుందని ఎదురుదాడికి దిగారు. రైతుల మనసుల్లో ఇంత విధ్వంసం సృష్టించిన ధరణి చట్టం మరేదోకాదు. 1971 (రికార్డ్స్ రైట్స్) ఆర్.ఓ. ఆర్. చట్టాన్ని సమూలంగా రద్దుచేసి, దానిస్థానంలో తెచ్చినటువంటి 2020 రికార్డ్స్ ఆఫ్ రైట్స్ చట్టమే ఈ ధరణి.



ఈ కొత్త చట్టంలో రెవిన్యూ రికార్డులలో రైతుల పేర్లు కంప్యూటర్ ద్వారా ఎక్కించే ప్రక్రియకే ధరణి అని నామకరణం చేశారు. గత ప్రభుత్వానికి ధరణి అనే పేరు అత్యంత ఆకర్షణీయంగా వున్న పదంగా కన్పించినట్లుంది. సాధారణంగా ఒక చట్టానికి ఒక ప్రత్యేకమైన పేరుతో ప్రచారం చేయడము అవసరం అనిపించుకోదు. ఏ చట్టానికైనా వాడుకలో అర్థమయ్యే విధంగా ఆ చట్టం తీసుకొచ్చిన సంవత్సరం ఆ చట్టానికో నెంబరు వుంటుంది. అసలు ప్రశ్న ఈ ధరణి అనబడే చట్టాన్ని 1971లో వచ్చిన ఆర్.ఓ.ఆర్. చట్టాన్ని సమూలంగా రద్దుచేసి, ధరణి అనే చట్టాన్ని ఎవరు తెమ్మన్నారు. రైతులు కోరారా, ప్రజలు అడిగారా, లేదా గత పాలకుల బుర్రలో మాత్రమే పుట్టిందా? ప్రజా జీవితంలో ఒక చట్టం స్థానంలో మరొక చట్టం తేవాలంటే పాతచట్టం చేసిన తప్పులేమిటో కొత్త చట్టం తేచ్చే మంచే మిటో పాలకులకు, వారికి సలహాలిచ్చే ఉన్నతాధికారులకు కనీస అవగాహన వుండాలి.

ధరణి చట్టం తెచ్చినవారు ఈ రెండు అంశాలను కనీసం పరిశీలించినట్లు కనిపించడము లేదు. ఎందుకంటే రైతుల పేర్లు రెవిన్యూ రికార్డులలో నమోదు చేసే నిరంతర ప్రక్రియ నిజాం కాలం నుండి ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు ఒక పరంపరగా లభించిన వారసత్వం రైతుల పేర్లను రెవిన్యూ రికార్డులలో నమోదు చేసే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభు త్వం 1971 లో తెచ్చిన ఆర్.ఓ.ఆర్. చట్టం 1971 నుండి 2020 వరకు 49ఏండ్ల పాటు సజావుగా నడిపింది. 1971 లో వచ్చిన చట్టం రైతులను ఏ విధంగానూ ఇబ్బంది పెట్టలేదు. 1978-79 కాలంలోనే ఈ చట్టం కింద రైతు పాసుపుస్తకాలు కూడా ఇవ్వబడినవి.

ఈ రోజుకు కూడా ఏదైనా రైతుకు ఒక భూమి మీద హక్కుల విషయమై పరిశీలించి అంతిమ నిర్ణయం చేయాలంటే 1954, 1955లలో తయారు చేసిన ఆర్.ఓ.ఆర్. (రెవెన్యూ రికార్డు)ను ప్రామాణికంగా తీసుకోవాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రతిష్టాత్మకమైన కేసులలో ఈపాటికే స్పష్టం చేయణలు లేక తొలగింపులు ఏదిచేసినా సెక్షన్-9 ధరణిచట్టం ప్రకారం కోర్టులలో ప్రశ్నించే హక్కు లేకుండా చేశారు. ఇది ఎట్లా రాజ్యాంగ సమ్మ తమో ఆ చట్టం తెచ్చినవారే చెప్పాలి. అలానే ధరణి చట్టంతో రికార్డులను నమోదు చేసినరీతిలో వుంటే మాత్రమే కోర్టు తీర్పులను అమలు చేస్తాం లేదంటే కోర్టు తీర్పు అమలుకు నోచుకోదు.అనే విచిత్రం సెక్షన్-7, క్లాజు-4 ధరణి చట్టంలో రాసుకున్నారు. ఈ రాజ్యాంగ విరుద్ధమైన పైన తెలిపిన రెండు సెక్షన్లను హైకోర్టు వారు సుమోటోగా కొట్టివేయదగ్గ చట్టవ్యతిరేక సెక్షన్లు.

ధరణి చట్టం పోకడ ఏమిటంటే ఉదాహరణకు ఒక రైతు ఎకరం భూమి కలిగివుంటే, అది ధరణిలో ఎక్కితేనే అతనికి చెందినది, అదే ధరణిలో పేరు నమోదు కాకపోతే ఇక అతనికి ఆత్మహత్యే శరణ్యం. ఎందుకంటే ధరణి ప్రకారం అతని అవసరాలకు అతను అమ్ముజాలడు. రైతు భూమి హక్కు కలిగి వుండటమంటే అనుభవించే హక్కు, అమ్ముకునే హక్కు ధరణిలో పేరు నమోదు కాకపోతే అతను అమ్ముకోవటానికి వీలులేదు అనేది ధరణి చట్టం చేసిన విధ్వంసం. రైతు ఆధీనంలో వున్నభూమి రెవిన్యూ రికార్డులలో నమోదు కాబడని ఉదాహరణలు మనరాష్ట్రంలో వేలాదిగా వున్నాయి.

అటువంటి వాటికి పరిష్కారం చూపే ప్రయత్నం జరగలేదన్నది యదార్థం. అయినప్పటికీ ఈ ధరణి చట్టం రాకముందు ఏ తెలంగాణ రైతును 1971, ఆర్.ఓ.ఆర్. చట్టం ఏ విధంగానూ బాధించ లేదు. 1971 చట్టానికి 1989లో ఎన్టీఆర్ పాలనలో ఒక చక్కటి సవరణ తెచ్చారు. దాని ప్రకారమే క్షేత్రస్థాయి విచారణచేసి, సుదీర్ఘకాలం వాస్తవంగా స్వాధీనంలో వున్న రైతులకు పట్టాదారు, టైటిల్‌డీడు పుస్తకాలు అందజేశారు. ఆ ప్రక్రియను ఇప్పటివరకు పెద్దగా బదలాయింపులు జరుగబడుతున్నాయి అని చట్ట విరుద్ధమైన ప్రచారాలు కూడా చేయడము జరిగినది. అందుకే ధరణిలో పేరు ఎక్కకపోతే రైతుకు చావే శరణ్యం అనే పరిస్థితి తెచ్చారు.

తన సుదీర్ఘకాలం అనుభవ స్వాధీనంలో వున్న స్థిరాస్తిని ఏ ఇతరుల నుండి కూడా అభ్యంతరాలు లేని ఆస్తిని క్రయపరిచే హక్కు రైతుకు చట్టం అనుమతిస్తుంది అని చెప్పవచ్చును. అటువంటి భూమిని ధరణిలో ఎక్కించలేదు కనుక, నువ్వు అమ్మటానికి వీల్లేదు అనే ధరణి శాసనం కూడా రాజ్యాంగ పరంగా ప్రశ్నించతగినదే. రెవెన్యూ రికార్డుల నిర్వహణలో ప్రతిరైతు ఆధీనంలో వున్న భూమి అది పట్టాదారు హోదాలో వున్నదా, లేదా కేవలం స్వాదీనపు హోదాలో వున్నదా తెలియ పరచేటట్లుగా వుండాలి. రెవిన్యూ రికార్డుల నిర్వహణ అంటే అదే.అటువంటిది స్వాధీనం సూచించే పట్టిక పూర్తిగా ధరణిలో తొలగించారు. పహణి పత్రికలను కంప్యూటర్ ద్వారా ఇవ్వడము లోగా కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు ఏనాడో ప్రారంభించినవి. ఆ కంప్యూటరీకరణ ఆధారంగానే 2018లో రెండుసార్లు 2019లో రెండుసార్లు 2020లో ఒకసారి గత ప్రభుత్వం రైతుబంధు జమచేయడం జరిగినది. కాబట్టి ధరణిని తీసేస్తే రైతు బంధు ఆగి పోతుందనే మాట అబద్ధం. పట్టేదారు అంటే భూ యజమాని పట్టా భూమి పౌరులకు సంబంధించిన ప్రయివేటు ఆస్తి పౌరులకు సంబంధించిన భూమి వివరాలు పొందుపరిచే రికార్డు ఆఫ్ రైట్స్‌లో ప్రభుత్వ పెద్దల బొమ్మలు ముద్రించడము కూడా అభ్యంతరకరమే.

రాష్ట్రంలో మొత్తంగా చూసినప్పుడు ఒక రైతు తన ఎకరం పొలం రికార్డుల్లోకి ఎక్కించకుండా అమ్ముకునే హక్కు మీద ఆంక్షలు విధించడము అన్యాయం, అమానుషం. ఇప్పుడు రైతులు పడుతున్న బాధలు తీరాలంటే ధరణి 2020 చట్టాన్ని తక్షణమే రద్దుచేసి, కాంగ్రెస్, టీడీపీ హయాంలో అమలులో వున్న ఆర్.ఓ.ఆర్. చట్టాన్ని తీసుకురావాలి. ఇంతకంటే వేరే మార్గం లేదు. అప్పుడే ధరణి అనే కంప్యూటరు తెచ్చిన అన్ని బాధలకు విముక్తి. భూమి శిస్తు ఏనాడో రద్దయిన దృష్ట్యా ఒకసారి రిజిష్టరు దస్తావేజుల ద్వారా వ్యవసాయ భూమి బదలా యింపు జరిగిన పక్షంలో మళ్ళీ రెవిన్యూ చట్టం కింద టైటిల్ డీడ్ ఇవ్వవలసిన అవసరం ఎంతమాత్రము లేదు. అట్లా ఇచ్చే రెవిన్యూ టైటిల్ డీడ్ మనిషి చేతికి ఆరోవేలు వంటిది.



- కె. నాగార్జున
కరెంట్ ఎఫైర్స్ సీనియర్ ఫ్యాకల్టీ
9490352545

కరెంట్ అఫైర్స్

ఎక్స్ పోశాట్ విజయవంతం



2024 నూతన సంవత్సరం ప్రారంభం రోజునే ఇస్రో తొలి ప్రయోగానికి కౌంట్ డౌన్ మొదలుపెట్టింది. తిరుపతి జిల్లాలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ౹రాూం జ58 రాకేట్‌ను ప్రయోగించింది. ఎక్స్‌రే పొలారీ మీటర్ శాటిలైట్ (ఎక్స్‌పో శాట్)ను ప్రయోగించింది ఇది భారత అంతరిక్ష చరిత్రలో తొలి పొలారి మీటర్ మిషన్ కావడం విశేషం. 2021లో క్ష్మీశ్రాజు పేరిట ఈ తరహ ప్రయోగం అమెరికా నిర్వహించింది. అమెరికా తర్వాత ఇలాంటి ప్రయోగం చేసిన దేశంగా ఘనత దక్కించుకొంది భారత్. కాంతి వంతమైన అంతరిక్ష ఎక్స్-రే కిరణాలు వాటి ప్రభావాన్ని ఎక్స్ పో శాట్ అధ్యయనం చేస్తుంది. ఇది ఐఎస్ఆర్ఓ కు 60వ ప్రయోగం.

వెంకటగిరి వస్త్రాలకు జాతీయ గుర్తింపు



రాష్ట్రంలో కాకుండా దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొన్న వెంకటగిరి వస్త్రాలకు 150 ఏళ్ళ చరిత్ర ఉంది. వెండి, జరీ, ఆఫ్ ఫైన్ జరీలను అమర్చి ప్రత్యేక శైలిలో చీరలు నేయడం ద్వారా ఇక్కడి చేనేత పరిశ్రమ జాతీయ స్థాయిలో ప్రసిద్ధి పొందింది. వెంకటగిరి చీరలును 17వ శతాబ్దంలో నెల్లూరుకు చెందిన వెలుగుగోటి రాజ వంశీయులు ధరించేవారు. కేంద్ర ప్రభుత్వానికి అనుబంధంగా ఇన్వెస్ట్ ఇండియా కమిటి పర్యవేక్షణ చేతి వృత్తుల్లో ప్రత్యేక నైపుణ్యత సాధించడంలో పాట గుర్తింపు పొందిన రంగాలకు ఈ ఏడాది నుంచి జాతీయ స్థాయి అవార్డులను ప్రధానం చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో మన రాష్ట్రం నుంచి 12 రంగాలను ఎంపిక చేశారు. అందులో ముందు వరుసలు వెంకటగిరి చేనేత పరిశ్రమను జాతీయ అవార్డు పోటీలకు ఎంపిక చేశారు.

అమెరికాలో కలకల్లం రేపుతున్న జాంబీ డీర్



అమెరికాలో 'జాంబీ డీర్' వ్యాది కలకలం రేపుతుంది. ఎల్లో స్టోన్ నేషనల్ పార్క్‌లో జంతువుల్లో తొలిసారిగా ఈ వ్యాధిని కనుగొన్నారు. ఈ వ్యాధి ముఖ్యంగా జింకలు, లేళ్లు, దుప్పి వంటి జంతువులలో ప్రభలంగా వున్నట్టు గుర్తించారు. దీని కారణంగా జంతువులు బరువును కొల్లాయి, తూలిపోతూ నడుస్తాడు. నాడీ వ్యవస్థను కూడా దెబ్బతీసే ఈ వ్యాధి మానవులకు సక్రమించే ప్రమాదం లేకపోలేదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

ఆవుపేడతో నడిచే రాకెట్‌ను తయారు చేసిన జపాన్



జపానీస్ స్పేస్ స్టార్టప్ ఇంటర్ స్టెల్లార్ టెక్నాలజీస్ సంస్థ హక్కైడో స్పేస్ పోర్ట్ ద్వారా ఆవు పేడతో నడిచే రాకెట్‌ను ప్రయోగించారు. ఆవుపేడ నుంచి తయారయ్యే బయోమీథేన్ వాయువును ఈ రాకెట్ ఇంధనంగా ఉపయోగించుకొంటుంది. బయోమీథేన్ వాయువును ఉపయోగించడం అంతరిక్ష పరిశోధనా రంగంలో కీలక మలుపు కానుంది. బయోమీథెన్‌తో తక్కువ ఖర్చుతో రాకెట్ ప్రయోగాలు పూర్తి కానున్నాయి.

జపాన్‌లో భారీ భూకంపం

జపాన్‌లో భారీ భూకంపం చోటు చేసుకుంది. ఈ విషయంపై జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. జపాన్‌లో ఈ భారీ భూకంపం సోమవారం నుంచి 155 సార్లు భూమి కంపించింది. పలు భవనాలు కుప్ప కూలి పోయాయి. రోడ్లు పగుళ్ల కన్పించాయి. రిక్టర్ స్కేలుపై 7.6 తీవ్రతతో భూకంపం నమోదైనట్లు జపాన్ వాతావరణ సంస్థ పేర్కొంది. అధికారికంగా 8 మంది మరణించినట్లు ప్రకటించారు.



దీపిక

'హరిత ఆర్థిక వ్యవస్థ' భావనను

ఏ పర్యావరణ సదస్సులో ప్రవేశపెట్టటం జరిగింది?



పర్యావరణ అస్థిరత, వాతావరణ మార్పులు, ధ్వంసమైపోతున్న జీవ వైవిధ్యం వంటి అనేక ముఖ్యమైన పర్యావరణ సమస్యలకు సంబంధించి ప్రపంచం ఎదుర్కుంటున్న సవాళ్లను పరిష్కరించడంలో పర్యావరణ సదస్సులు, సమావేశాలు కీలక పాత్ర పోషిస్తాయి. పర్యావరణ సమస్యల పరిష్కారంలో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడం, పర్యావరణ పరిశోధన సాధించిన ప్రగతిని అన్ని దేశాలకి అందివ్వటం, తద్వారా అన్ని దేశాలని సమిష్టి గా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలలో కార్యోన్ముఖుల్ని చేయటానికి ఈ సదస్సులు దోహదపడతాయి. ఈ సదస్సులు ద్వారా రూపొందించే ఒప్పందాలు, ప్రోటోకాల్‌లు. కార్యాచరణ ప్రణాళికలు నిర్దేశించే లక్ష్యాలను చేరుకోవటంలో అన్ని దేశాలు చిత్తశుద్ధితో కృషి చెయ్యాల్సిన అవసరం ఉంటుంది. అయినప్పటికీ, అగ్రదేశాలు అనుసరిస్తున్న వైఖరి వల్ల పర్యావరణ సదస్సులు, సంస్థలు అనేక సవాళ్లతో కూడిన సమస్యలను ఎదుర్కొంటున్నాయి. విభిన్న ప్రాధాన్యతలు, ఆర్థిక లక్ష్యాలు, అభివృద్ధి వంటి అంశాలలో ఎన్నో తారతమ్యాలు ఉన్న దేశాల మధ్య ఏకాభిప్రాయాన్ని సాధిం చడం పర్యావరణ సదస్సులు, సంస్థలు ఎదుర్కొంటున్న ప్రాథమిక సవాళ్లలో ప్రధానమైనది. ఏది ఏమయినప్పటికీ, పర్యావరణ సద స్సులు ప్రపంచ పర్యావరణ సవాళ్లను పరిష్కరించడంలో మరియు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి అనటంలో అతిశయోక్తి లేదు. మొట్టమొదటిసారిగా 1972లో స్టాకహోమ్‌లో మానవ పర్యావరణంపై జరిగిన ఐక్యరాజ్యసమితి సమా వేశం పర్యావరణం ఎదుర్కొంటున్న, సమస్యలు తద్వారా మానవాళి ఎదుర్కొనే సమస్యల మీద ప్రధానంగా చర్చించిన మొదటి ప్రపంచ పర్యావరణ సదస్సుగా నిలిచింది. అప్పటి నుండి నేటి వరకు పర్యావరణ సదస్సుల ప్రస్థానం కొనసాగుతూనే ఉంది.

1. 'మానవుడు - పర్యావరణం' అనే అంశంపై పర్యావరణ సదస్సు ఎప్పుడు జరిగింది?
   ఎ) 1982 బి) 1972 సి) 1992 డి) 1962
2. ఈ కింది వాటిలో ఏది సముద్ర పరిరక్షణకి సంబంధించిన సమావేశం?
   ఎ) రియో+20 బి) COP21
   సి) సస్టైనబుల్ బ్లూ ఎకానమీ కాన్ఫరెన్స్ డి) WSSD
3. CITES సమావేశం ప్రధానంగా ఈ కింది వాటిలో దేని మీద దృష్టి సారిస్తుంది?
   ఎ) వాతావరణ మార్పు
   బి) అంతరించిపోతున్న జాతుల వ్యాపారం
   సి) ఓజోన్ క్షీణత డి) సముద్ర కాలుష్యం
4. క్యోటో ప్రోటోకాల్ ఏ కాలుష్యాన్ని తగ్గించడాన్ని నిర్దేశిస్తుంది?
   ఎ) అటవీ నిర్మూలన బి) ఓజోన్ క్షీణత
   సి) గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు డి) సముద్ర కాలుష్యం
5. ఆర్కిటిక్ కౌన్సిల్ ఈ కింది వాటిలో దేని సంరక్షణకి కృషి చేస్తుంది?
   ఎ) ఎడారీకరణ బి) సముద్ర సంరక్షణ
   సి) అటవీ నిర్వహణ డి) పునరుత్పాదక శక్తి
6. రామ్‌సర్ కన్వెన్షన్ యొక్క ప్రాథమిక లక్ష్యం ఏమిటి?
   ఎ) అటవీ సంరక్షణ బి) చిత్తడి నేల పరిరక్షణ
   సి) సముద్ర సంరక్షణ డి) ఎడారి పరిరక్షణ
7. "గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ఫెసిలిటీ" ఈ కింది వాటిలో వేటికి సంబంధించిన ప్రాజెక్ట్ లకు నిధుల్ని అందిస్తుంది?
   ఎ) వాతావరణ మార్పు బి) జీవవైవిధ్యం
   సి) పునరుత్పాదక శక్తి డి) పైవన్నీ
8. హరిత ఆర్థిక వ్యవస్థ భావనను ఏ పర్యావరణ సదస్సులో ప్రవేశపెట్టటం జరిగింది?
   ఎ) సస్టైనబుల్ డెవలప్‌మెంట్‌పై వరల్డ్ సమ్మిట్ (WSSD)
   బి) యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్, రియో+20
   సి) COP21 సదస్సు
   డి) ఎర్త్ సమ్మిట్ 1992
9. యునైటెడ్ నేషన్స్ ఫోరమ్ ఆన్ ఫారెస్ట్స్ (UNFF) సంస్థ స్థాపనకు దారితీసిన సమావేశం ఏది?
   ఎ) ఎర్త్ సమ్మిట్ 1992 బి) COP21
   సి) రియో+20 డి) క్యోటో సమ్మిట్
10. గ్రీన్ క్లైమేట్ ఫండ్ అనేది ఏ సదస్సు తీర్మానం ఆధారంగా ఏర్పటు చేయబడింది?
    ఎ) COP 3 బి) COP16
    సి) COP21 డి) రియో ఎర్త్ సమ్మిట్
11. డిజాస్టర్ రిస్క్ మేనేజ్మెంట్ లో సెండాయ్ ఫ్రేమ్‌వర్క్ యొక్క ప్రాథమిక లక్ష్యం ఏమిటి?
    ఎ) వాతావరణ మార్పు అనుసరణ
    బి) స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు
    సి) విపత్తు ప్రమాదం తగ్గింపు మరియు స్థితిస్థాపకత
    డి) మహాసముద్రాలు మరియు సముద్ర సంరక్షణ
12. ఈ కింది వాటిలో బాన్ ఛాలెంజ్ యొక్క ప్రధాన లక్ష్యం ఏమిటి?
    ఎ) మహాసముద్రాలు సంరక్షణ బి) అడవులు సంరక్షణ
    సి) చిత్తడి నేలలు సంరక్షణ డి) గడ్డి భూములు సంరక్షణ
13. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (UNEP) ఏ సమావేశం తర్వాత ప్రారంభించబడింది?
    ఎ) స్టాక్‌హోమ్ కాన్ఫరెన్స్ బి) క్యోటో సమావేశం
    సి) ఎర్త్ సమ్మిట్ 1992 డి) రియో+20
14. 2012లో క్యోటో ప్రోటోకాల్ నుండి వైదొలగిన దేశం ఏది?
    ఎ) అమెరికా బి) చైనా సి) రష్యా డి) కెనడా
15. ఈ కింది వాటిలో మాంట్రియల్ ప్రోటోకాల్ దేనికి సంబంధించింది?
    ఎ) ఓజోన్ పొర బి) మంచినీటి వనరులు
    సి) అడవులు డి) ఎడారులు
16. పారిస్ ఒప్పందం ఏ సంవత్సరంలో ఆమోదించబడింది?
    ఎ) 2010 బి) 2015 సి) 2005 డి) 2000
17. 1992లో జరిగిన రియో ఎర్త్ సమ్మిట్ ఏ దేశంలో జరిగింది?
    ఎ) ఇటలీ బి) స్విట్జర్లాండ్ సి) బ్రెజిల్ డి) జపాన్
18. పారిస్ ఒప్పందం యొక్క ప్రాథమిక లక్ష్యం ఏమిటి?
    ఎ) అటవీ నిర్మూలనను తగ్గించండి
    బి) భూతాపాన్ని పరిమితం చేయండి
    సి) పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచండి
    డి) గాలి నాణ్యతను మెరుగుపరచడం
19. పర్యావరణ సదస్సుల సందర్భంలో COP అనేది దేనిని సూచిస్తుంది?
    ఎ) ఓజోన్ రక్షణపై సమావేశం
    బి) పార్టీల సమావేశం
    సి) కాలుష్యంపై సమావేశం డి) పార్టీల కమిటీ
20. మిలీనియం డెవలప్‌మెంట్ గోల్స్ (MDGలు) దిశగా సాధించిన పురోగతిపై సమీక్షించిన సమావేశం ఏది?
    ఎ) WSSD బి) ఎర్త్ సమ్మిట్ 2002
    సి) రియో+20 డి) నైరోబి సమ్మిట్ 2006
21. 1994లో జరిగిన కన్వెన్షన్ ఆన్ బయలాజికల్ డైవర్సిటీ ఒప్పదంపై ఎన్ని దేశాలు సంతకాలు చేసాయి?
    ఎ) 175 బి) 157 సి) 126 డి) 162
22. 2002లో సుస్థిరాభివృద్ధి - పర్యావరణం అనే అంశంపై ప్రపంచ శిఖరాగ్ర సమావేశం (WSSD) ఏ దేశంలో జరిగింది?
    ఎ) ఢిల్లీ, భారత దేశం బి) లండన్, అమెరిక
    సి) పారిస్, ఫ్రాన్స్ డి) జోహన్నెస్‌బర్గ్, దక్షిణాఫ్రికా
23. రోటర్‌డ్యామ్ కన్వెన్షన్ ఈ కింది వాటిలో దేనికి సంభందించింది?
    ఎ) చిత్తడి నెలలు బి) వన్య మృగాల సంరక్షణ
    సి) ప్రమాదకర రసాయనాల అంతర్జాతీయ వాణిజ్యం
    డి) పైవేవి కాదు
24. ఐక్యరాజ్య సమితి అధ్వర్యంలో 2012లో జరిగిన జీవవైవిధ్య సదస్సు ఎక్కడ జరిగింది?
    ఎ) న్యూయార్క్ బి) హైదరాబాద్
    సి) న్యూ డిల్లి డి) డెన్మార్క్
25. 2023లో జరిగిన కాప్ - 28 సదస్సుకి ఏ దేశం అతిధ్యమిచ్చింది?
    ఎ) ఇండియా బి) అరబ్ రిపబ్లిక్ ఆఫ్ ఈజిప్ట్
    సి) మాడ్రిడ్ డి) యున్కెటెడ్ అరబ్ ఎమిరేట్స్



డాక్టర్ కె. శశిధర్
పర్యావరణ నిపుణులు
94919 91918

సమాధానాలు

1. బి	2. సి	3. బి	4. సి	5. బి
6. బి	7. డి	8. బి	9. ఎ	10. బి
11. సి	12. బి	13. ఎ	14. డి	15. ఎ
16. బి	17. సి	18. బి	19. బి	20. డి
21. ఎ	22. డి	23. సి	24. బి	25. డి